ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



చిత్తూరు
16
శనివారం 6 జనవరి 2018



మృత్యువులోనూ వీడని స్నేహబంధం

- ఐతేపల్లె వద్ద లారీని ఢీకొన్న కారు
- ఇరువారం దళితవాడకు చెందిన ముగ్గురు యువకుల దుర్మరణం

వివరాలు 3లో..

18యేళ్ల అభివృద్ధికి

'రోడ్' మ్యాప్

- తుడా ముసాయిదా ప్లాన్ కు నోటిఫికేషన్ జారీ
- అభ్యంతరాలు, సలహాలు, ఫిర్యాదుల స్వీకరణకు 5 వరకు గడువు
- ఆపై తుది ప్లాన్ .. ఆమోదం.. ఆ వెంటనే అమల్లోకి

15



తుడా డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఛైర్మన్ నరసింహయాదవ్, వీసీ హరికిరణ్, తదితరులు

అడ్డగింతలు నిలదీతలు

- ఎర్రావారిపాళ్యం గ్రామసభలో గజ బాధితుల గగ్గోలు
- తిరుపతిలో ఎమ్మెల్యే కారుకు అడ్డంపడిన సీపీఎం శ్రేణులు
- మదనపల్లె 'దేశం' వర్గ విభేదాలతో నలిగిపోతున్న నిర్వాహకులు
- షరా మామూలుగానే శ్రీకాళహస్తి వార్డు సభలో వివాదం
- అర్హులుంటే ఇంటికి రెండు పెన్షన్లు ఇస్తామన్న మంత్రి అమర్
- గుడిసెలనేవి ఎక్కడా కనిపించకూడదన్న జడ్పీ ఛైర్‌పర్సన్
- బంగారుపాళ్యంలో గ్రామ సభలను అడ్డుకున్న జనం

వివరాలు 2లో..



తుంబకుప్పంలో గ్రామసభను అడ్డుకుంటున్న గ్రామస్తులు

నేటినుంచి ధాన్యం

కొనుగోళ్లు

- 50 వేల టన్నుల సేకరణ లక్ష్యంతో 24 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- సాధారణ రకం క్వింటాల్‌కు రూ.1550, గ్రేడ్ ఏ రకానికి రూ.1590 చెల్లింపు

7

మాతాశిశు మరణాల

అడ్డుకట్టకు త్రిసభ్య కమిటీ

- హైరిస్క్ గర్భిణుల ప్రసవానికి ఏర్పాటు కానున్న ప్రత్యేక సెల్
- వైద్య, ఆరోగ్యశాఖ ప్రణాళిక

వివరాలు 14లో..



అద్భుతం నౌకాచరితం

నాదబ్రహ్మ త్యాగరాజ స్వామి విరచితమైన ప్రఖ్యాత నౌకాచరితం రూపకాన్ని విజయవాడకు చెందిన కాజా వెంకట సుబ్రహ్మణ్యం బృందం కళ్లకు కట్టినట్టు ప్రదర్శించింది.తిరుమల నాదనీరాజనం వేదికపై శుక్రవారం సాయంత్రం ప్రదర్శించిన ఈ కూచిపూడి నృత్యరూపకం యాత్రికులను ఆకట్టుకుంది.

సంక్షిప్తం...

అమిత్‌ షాకు ముక్కంటి ప్రసాదాలు



అమిత్‌ షాకు ముక్కంటి ప్రసాదాలు అందజేస్తున్న కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, జనవరి 5: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌ షాకు శ్రీకాళహస్తి బీజేపీ నాయకుడు కోలా ఆనంద్ ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. శుక్రవారం ఢిల్లీలో అమిత్‌ షాను ఆయన నివాసం వద్ద కలిసి ముక్కంటి ప్రసాదాలు, శాలువతో సన్మానించారు. అనంతరం శ్రీకాళహస్తిలో పార్టీ నూతన క్యాడర్ నిర్మాణంపై అమిత్‌ షాకు వివరించారు.

26 నుంచి దళితవాడల్లో 'ముందడుగు'

ఎస్సీకార్పొరేషన్ ఛైర్మన్

తిరుపతి (తిలక్‌రోడ్), జనవరి5: దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం 26వ తేది నుంచి ఏప్రిల్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దళితవాడల్లో ముందడుగు కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించనున్నామని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రతి దళిత గ్రామంలోని ప్రజల సమస్యలు ముందడుగు ద్వారా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముందడుగు కార్యక్రమం ముగింపు రోజైన ఏప్రిల్ 20వ తేదీన గుంటూరు సమీపంలోని బైబిల్‌మిషన్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ముందడుగు కార్యక్రమంలో రూపొందించిన నివేదికలను చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆచరిస్తున్నారన్నారు. దళితుల ఆర్థికాభివృద్ధి దృష్ట్యా రూ.9,847 కోట్లతో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను, రూ.2,713 కోట్లతో ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసి సద్వినియోగం చేస్తున్నామన్నారు. విలేకర్ల సమావేశంలో ప్రవీణ్, భాస్కర్, మణి పాల్గొన్నారు.

రేపు వాడవాడలా 5కేరన్‌

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లావ్యాప్తంగా జరిగే 5కేరన్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన 5కేరన్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఆదివారం ఉదయం 6.30 గంటలకు చిత్తూరు మెసానికల్ క్రీడా మైదానం నుంచి 5కేరన్ మెగా ఈవెంట్‌గా ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ బంగ్లా, ఓవర్‌బ్రిడ్జి, తపోవనం, డీఈవో కార్యాలయం మీదుగా సాగే పరుగు గాంధీ విగ్రహం వద్ద ముగుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సాగే కార్యక్రమంలో క్రీడాసంఘాలు, క్రీడాకారులు, బార్ అసోసియేషన్, యువత, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జేసీ పీఎస్ గిరీషా, డీఆర్వో చంద్రమౌళి, డీఈవో పాండురంగస్వామి, డీఎస్డీవో సుదర్శనరాజు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంగల్రాయ నాయుడు పాల్గొన్నారు.

గుడిసెలనేవి కనిపించకూడదు

పెరుమాళ్ళపల్లె గ్రామసభలో జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

చిత్తూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా 150 గ్రామపంచాయతీలు, 33 మున్సిపల్ వార్డులు కలిపి మొత్తం 183 చోట్ల జన్మభూమి సభలు జరిగాయి. సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం జడ్పీ హైస్కూలులో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి అమరనాధరెడ్డి మాట్లాడుతూ ఒకే ఇంటిలో ఇద్దరు అర్హులుంటే ఇద్దరికీ పెన్షన్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించారని, త్వరలోనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లె గ్రామసభకు హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి గ్రామంలో పూరి గుడిసెలు కనిపించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళు ఇవ్వడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో పేదలకు పక్కా ఇళ్ళ పథకాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని, పక్కా ఇళ్ళు తాను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గుడిసెల్లో నివాసముంటున్న తమను కూడా మరుగుదొడ్లు కట్టుకోవాలని అధికారులు వేధిస్తున్నారని, తమకెలా సాధ్యమని జనం ప్రశ్నించారు. పక్కా ఇళ్ళు కట్టుకున్నాకే మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆమె స్పష్టత ఇచ్చారు. అనంతరం గ్రామంలో రూ.38 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. రామకుప్పం మండలం సింగసముద్రం గ్రామసభకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ హాజరయ్యారు. ఎర్రావారిపాళ్యం మండలం కోటకాడపల్లె గ్రామసభలో రైతులు తాము ఏనుగులు, అడవిపందుల కారణంగా పంటలన్నీ నష్టపోతున్నామని ఆరోపించారు. అడవి జంతువుల బారి నుంచీ తమ పంట పొలాలను కాపాడాలని మొరపెట్టుకున్నారు. వాటి మూలంగా నష్టపోతున్న రైతులకు పరిహారం చెల్లించే విషయంలో కూడా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. పలుకుబడి వున్నవారికే పరిహారం అందుతోందని, మిగిలిన వారికి అందడంలేదని ఫిర్యాదు చేశారు. తిరుపతి యశోదానగర్‌లో జరిగిన వార్డు సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని ఆగ్రహించిన సీపీఎం వర్గాలు సభను అడ్డుకున్నాయి. సభ నుంచీ అర్థాంతరంగా నిష్క్రమించిన ఎమ్మెల్యే సుగుణ కారులో బయల్దేరగా సీపీఎం కార్యకర్తలు వాహనానికి అడ్డం పడ్డారు. దీంతో ఆమె కారు దిగి నడుచుకుంటూనే అక్కడ నుంచీ వెళ్ళిపోయారు. మదనపల్లె నియోజకవర్గంలో జన్మభూమి నిర్వహణపై టీడీపీ వర్గ విభేదాలు ప్రభావం చూపుతున్నాయి. నేతలు వర్గాలుగా విడిపోయి ఓ వర్గం హాజరైన సభకు మరో వర్గం హాజరు కావడం లేదు. ఫలానా వాళ్ళు సభకు వస్తే తాము వచ్చేది లేదంటూ ముందుగానే అల్టిమేటం జారీ చేస్తున్నారు. దీంతో సభలు నిర్వహిస్తున్న పార్టీకి చెందిన కిందిస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు నలిగిపోతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం 16వ వార్డు సభను వైసీపీ వర్గీయులు, స్థానికులు అడ్డుకున్నారు. కౌన్సిలర్ అందుబాటులో వుండడం లేదని, స్థానిక సమస్యలు పట్టించుకునే దిక్కు లేదని వాపోయారు. ఎన్నిసార్లు అర్జీలిచ్చినా పెన్షన్లు మంజూరు చేయడం లేదని అధికారులపై విరుచుకుపడ్డారు. కాగా జన్మభూమి గ్రామసభల్లో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు, చంద్రన్న భీమా యోజన బాండ్లు వంటివి పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.





వెదురుకుప్పం మండలం పెరుమాళ్లపల్లె గ్రామసభలో సంక్రాంతి కానుక అందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి - తిరుపతి యశోదనగర్‌లో సీపీఎం కార్యకర్త వాగ్వాదం

మనిషిని మనిషిగా చూడటమే లౌకికవాదం

ప్రొఫెసర్ హరగోపాల్

తిరుపతి (యశోదనగర్), జనవరి5: మనిషిని మనిషిగా చూడటమే లౌకిక వాదమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మానవ హక్కుల వేదిక నేత ప్రొఫెసర్ హరగోపాల్ వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక గంధమ నేని శివయ్య భవన్‌లో పిళ్లాెం వాసుదేవరెడ్డి స్మారక గ్రంథాలయ వార్షి కోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 'దేశ లౌకిక వ్యవస్థ పరిరక్షణ - కర్తవ్యం' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం పెం పొందించేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశంలోని మానవ హక్కులు, మహిళా అధ్యయన, వివక్ష నిర్మూలన కేంద్రా ల రద్దుకు సన్నాహాలు చేస్తోందని దుయ్యబట్టారు. లౌకికవాద వ్యవస్థను ధ్వంసం చేయడంతో వ్యక్తిగత భద్రతతో పాటు ముఖ్యంగా మహిళల భద్ర త ప్రమాదంలో పడుతుందని హెచ్చ రించారు. మతానికి, మతోన్మాదానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. మనిషిని మనిషిగా చూస్తే లౌకికవాద పరి రక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. లౌకికవాదాన్ని మత దృష్టితో చూస్తే ఎన్నటికీ లౌకికవాద పరిరక్షణ సాధ్యం కాదన్నారు. సమాజంలో మహిళ లను తక్కువగా చూడటం అనాగరికమన్నారు. దళితులు కూడా మనుషులే అనే చైతన్యం ప్రజల్లో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధమనేని శివయ్య మెమోరియల్ సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పి.హరినాథరెడ్డి, దేవేంద్రరెడ్డి, సీపీఐ జిల్లా, నగర కార్యదర్శులు రామానాయుడు, పెంచలయ్య, ప్రొఫెసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

బంగారుపాళ్యంలో రచ్చరచ్చ

జన్మభూమి గ్రామసభలను అడ్డుకున్న ప్రజలు - టీడీపీ ప్రజాప్రతినిధులు డుమ్మా

బంగారుపాళ్యం, జనవరి 5 :బంగారుపాళ్యం మండలంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం రచ్చరచ్చగా సాగింది. నల్లంగాడు, పెరుమాళ్ళపల్లె, తుంబకుప్పం, ఈచనేరుపల్లెల్లో భూ సమస్యలు, శ్మశాన భూమి, మురుగునీటి కాలువలు వంటి సమస్యలతో పాటు పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, రేషన్‌ కార్డులు అందలేదని ఆరోపి స్తూ టీడీపీకి చెందిన నాయకులు గ్రామసభలను అడ్డుకున్నారు. నల్లంగాడులో ఎంపీటీసీ వెంకటమ్మ భర్త రాజమా ణిక్యం, పెరుమాళ్ళపల్లెలో మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, తుంబ కుప్పంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు రమేష్, ఈచనేరుపల్లెలో టీడీపీ నాయకుడు రామ్మూర్తి ఆధ్వర్యంలో టీడీపీ వర్గీయులు గ్రామ సభలను అడుకున్నారు. ఈ గ్రామ సభలకు టీడీపీ నాయకులు హాజరు కాలేదు. కాగా జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు వైసీపీ నాయకులు ప్రకటించినప్పటికీ పెరుమాళ్ళపలె సర్పంచు శ్రీలత, ఆమె భర్త మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్‌ హేమ చంద్రారెడ్డి, తుంబకుప్పం సర్పంచు అరుణామలరెడ్డి గ్రామ సభలు సజావుగా సాగ డానికి అధికారులకు సహకరిం చడం విశేషం. పెరుమాళ్ళపల్లె గ్రామ సభలో హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎందరో అర్హులు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంతోనే సమస్యలు పరిష్కారం కాలేదని, అందుకే గ్రామ సభలను అడ్డుకున్నామని టీడీపీ నాయకులు తెలిపారు. తహసీల్దార్ మురళి మాట్లాడుతూ జన్మభూమి తరువాత ప్రభుత్వ భూములను సర్వే చేయించి తప్పనిసరిగా ఆక్రమణలు తొలగించి సమస్యలు తీరుస్తామని తెలిపారు. స్పెషలాఫీసర్ నవీన్‌ కుమార్, ఎంపీడీవో దయానందం తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న వైసీపీ నాయకుడు హేమచంద్రారెడ్డి

సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా పేదలకందాలి

మంత్రి అమరనాథరెడ్డి

పుత్తూరు, జనవరి 5: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా పేదలకు అందేలా చూడాలని భారీ పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం పుత్తూరు మున్సిపాలిటీ 4,5 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులు నిర్మించడం విదేశాలకు వెళ్లి పలు కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చి పారిశ్రామికంగా, పర్యాటకంగా విద్యా, వైద్య రంగాల్లో అనేక అభివృద్ధి పనులు చేపడుతూనే చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లికానుక, నిరుద్యోగ యువతకు జీనవభృతి కల్పించడం వంటి వినూత్న సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నగరి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు కృషితో ప్రభుత్వ పథకాల అమల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. నగరి నియోజకవర్గానికి అత్యధికంగా 7200 ఎన్టీఆర్ పక్కా గృహాలు మంజూరు చేయడం, రెండు మున్సిపాలిటీలకు మౌలిక వసతుల కల్పనకు దాదాపు రూ.180 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో 52 స్వయం సహాయక సంఘాలకు రూ.2.67 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను చంద్రన్న సంక్రాంతి కానుకలను మహిళలకు అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని, కలెక్టర్ ప్రద్యుమ్న, జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామి, మెప్మా ఏడీ జ్యోతి, మున్సిపల్ ఛైర్మన్‌ యుగంధర్, వైస్‌ఛైర్మన్‌ రత్నంభాస్కర్, మాజీ వైస్‌ఛైర్మన్‌ ప్రతాప్ రాజు, ఎంపీపీ గంజి మాధవయ్య, కమిషనర్ శ్రీహరిబాబు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డీఎస్పీ భవానీ, టీడీపీ నేతలు మాధవనాయుడు, జయప్రకాష్, ప్రసాద్‌రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు గణేష్, కరుణ, జేబీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న మంత్రి అమరనాథరెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్సీ తదితరులు

ఘోర ప్రమాదం

లారీని కారు ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం



లారీని ఢీకొని దెబ్బతిన్న కారు







గిరి, వినోద్, రవి మృతదేహాలు

చంద్రగిరి, జనవరి5: చంద్రగిరి మండలం, ఐతేపల్లె సమీపంలోని జాతీయ రహదారిలో శుక్రవారం సాయంత్రం లారీని కారు ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు.. ఐరాల మండలం ఇరువారం హరిజనవాడకు చెందిన రవి(30) మిలటరీలో జవాన్‌గా పనిచేస్తున్నాడు. ఇతను సెలవుపై స్వగ్రామం వచ్చాడు. శుక్రవారం అదే గ్రామానికి చెందిన స్నేహితులు గిరి, వినోద్‌తో కలిసి కారులో తిరుపతి వెళ్లారు.ఆస్పత్రి పని చూసుకున్నాక మిలటరీ క్యాంటీన్‌కు వచ్చి నిత్యావసర సరుకులు తీసుకుని తిరుగు ప్రయాణమయ్యారు.మార్గమధ్యంలోని ఐతేపల్లె సమీపంలో ఎదురుగా వస్తున్న పాలలారీని వీరి కారు వేగంగా వెళ్లి ఢీకొంది. ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. కారులోని ముగ్గురూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. దీంతో గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పొక్లెయినర్ సాయంతో కారులోంచి మృతదేహాలను బయటకు తీశారు. వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించారు. తిరుపతి వెస్ట్ డీఎస్పీ కనకరాజు, వెస్ట్ సీఐ శ్రీనివాసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. చిత్తూరుకు చెందిన లారీ డ్రైవర్ రాజాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భోరుమన్న ఇరువారంపల్లె దళితవాడ

ఐరాల, జనవరి5: రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతి చెందడంతో ఐరాల మండలం ఇరువారంపల్లె దళితవాడలో శుక్రవారం రాత్రి విషాద ఛాయలు అలముకున్నాయి.మృతుల్లో ఐరువారంపల్లెకు చెందిన పరదేశి కుమారుడు ఎం.గిరి(30), నారాయణస్వామి కుమారుడు ఐ.వినోద్(30), దొరస్వామి కుమారుడు ఐ.రవి(32) వున్నారు. గిరి తండ్రి పరదేశి అనారోగ్యంతో తిరుపతి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆయన్ను చూసేందుకు శుక్రవారం తన స్నేహితులు వినోద్, రవితో కలసి గిరి తిరుపతికి కారులో బయలుదేరి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా ఐతేపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురూ మృతిచెందారు. చిట్‌ఫండ్ కంపెనీలో పనిచేస్తున్న గిరికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కష్మీర్‌లో ఆర్మీ జవాన్‌గా పనిచేస్తున్న రవి జనవరి 1న గ్రామానికి విచ్చేశాడు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. వినోద్ తల్లి దండ్రుల వద్ద ఉంటూ వంట పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, మరణంలో కూడా స్నేహబంధం వీడలేదంటూ గ్రామస్థులు భోరుమన్నారు.



శోకసంద్రంలో ఇరువారంపల్లె గ్రామస్థులు



పామును పట్టుకుని బయటకు వస్తున్న భాస్కర్‌నాయుడు

ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో పాము

తిరుమలలోని ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం పాము హల్‌చల్ చేసింది. సన్నిధానం అతిథిగృహం వెనుకభాగంలోని ఈ గెస్ట్‌హౌస్‌లోకి పాము చొరబడటాన్ని స్థానిక మహిళ గమనించారు. వెంటనే కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. దీంతో పాములు పట్టే టీటీడీ ఉద్యోగి భాస్కర్ నాయుడికి సమాచారమిచ్చారు. ఆయన అక్కడికి చేరుకుని సుమారు ఎనిమిది అడుగుల జెర్రిపోతు పామును చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన పామును అవ్వాచారికోనలో వదలిపెట్టారు. -తిరుమల

గుర్తు తెలియని యువకుడి హత్య?

వడమాలపేట, జనవరి 5: స్థానిక అంజేరమ్మ కనుమవద్ద ఓ యువకుడి మృతదేహం అనుమానాస్పద స్థితిలో శుక్రవారం లభ్యమైంది. వడమాలపేట ఎస్ఐ నాగేంద్ర బాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. అంజేరమ్మ కనుమ సమీపంలో ఓ మృతదేహం పడిఉన్నట్టుగా అందిన సమాచారంతో వెళ్లగా 40 సంవత్సరాల యువకుడి మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ తెలిపారు..మృతుడి శరీరంపై పలు చోట్ల గాయాలున్నాయి. మృతదేహం బాగా ఉబ్బి, పుర్రె కనిపిస్తుండడంతో కొద్ది రోజుల క్రితమే వేరోచోట చంపినట్టు భావిస్తున్నారు. దుప్పటి, దిండు లభ్యం కావడంతో నిద్రపోతున్న సమయంలో ఎక్కడైనా హత్యచేసి తీసుకువచ్చి పడేసారా, లేక ప్రేమ వ్యవహారమా అనే కోణాల్లో పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టంకు పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి దొడ్డిపల్లెవాసి ఆత్మహత్య

చిత్తూరు లీగల్, జనవరి 5: జీవితంపై విరక్తితో దొడ్డిపల్లెకు చెందిన యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. 75-దొడ్డిపల్లె కు చెందిన సుధాకర్ కుమారుడు తిరుకుమార్(32) ఓ ప్రైవేట్ కళాశాలలో ఉద్యోగం చేస్తున్నాడు. కాగా, శుక్రవారం మురకంబట్టు రైల్వే గేటు సమీపంలోని పట్టాలపై యువకుడి మృతదేహాన్ని రైల్వే సిబ్బంది గుర్తించారు. కాగా, తన చావుకు ఎవరూ కారణం కాదనీ, జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తిరుకుమార్ రాసిన ఉత్తరాన్ని పోలీసులు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

రూ.30లక్షలకు పైగా విలువచేసే 11 వాహనాలు స్వాధీనం





అంతర్రాష్ట్ర వాహన దొంగలను పట్టుకున్న క్రైమ్ ఏఎస్పీ సిద్ధారెడ్డి, డీఎస్పీ రవిశంకర్‌రెడ్డి, పోలీస్ బృందం - నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

తిరుపతి(నేరవిభాగం), జనవరి5: తిరుపతి క్రైమ్ పోలీసులు ముగ్గురు అంతర్రాష్ట్ర వాహనాల దొంగలను అరెస్టు చేశారు. వారినుంచి రూ.30 లక్షలకు పైగా విలువజేసే 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. క్రైమ్ ఏఎస్పీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఏఎస్పీ సిద్ధారెడ్డి వివరాలు వెల్లడించారు. ఏఎస్పీ తెలిపిన వివరాల మేరకు... చెన్నై తాంబరంకు చెందిన సంతోష్(29), చెన్నై పల్లికారనైకి చెందిన ఆంథోనిశేఖర్(37), తమిళనాడు విల్లిపురం జిల్లా చిన్న సేలంకు చెందిన ఆరుళ్‌మణి(22) వాహనాలను దొంగిలించి, వాటిని అమ్మి జల్సా చేసేవారు. తమ దొంగతనాలకు అనువైన స్థలంగా తిరుపతిని ఎంచుకున్నారు. కొంతకాలంగా ఇక్కడే మకాం వేసి తిరుపతి, రేణిగుంట, పుత్తూరు, గాజులమండ్యం, తిరుత్తణి ప్రాంతాల్లో పలు వాహనాలను దొంగలించారు. ముఖ్యంగా రాత్రిపూట తిరుగుతూ ఇంటిబయట నిలిపి ఉంచిన వాహనాలను తీసుకెళ్లేవారు. వీటిపై ఫిర్యాదులందడంతో క్రైమ్ పోలీసులు అటువైపుగా దృష్టిసారించారు. తిరుచానూరు - పూడి రోడ్డులోని స్వర్ణముఖి వంతెనవద్ద గురువారం క్రైమ్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించి వివిధ ప్రదేశాల్లో దాచి ఉంచిన 4 కార్లు, 5 ఎన్‌ఫీల్డ్ బుల్లెట్లు, ఒక బజాజ్ అవెంజెర్, ఒక హోండా యాక్టివాను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. వీరితో పాటు మరికొందరున్నారని, త్వరలో వారిని కూడా పట్టుకుంటామని ఆయన చెప్పారు. తిరుపతి క్రైమ్ డీఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్న సీఐ రసూల్‌సాహెబ్‌ను, సహకరించిన సీఐలు అబ్బన్న, భాస్కర్‌రెడ్డి, శరత్ చంద్ర, మధు, ఎస్ఐలు రమేష్‌బాబు, నరసింహారెడ్డి తదితర సిబ్బందిని అభినందించారు.

అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



పెద్దపంజాణి, జనవరి5 : బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న పెద్దపంజాణి మండల వాసి అనుమానాస్పద స్థితిలో చెన్నైలో మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం వెలుగుచూసింది. మండలంలోని గల్లావారిపల్లెకు చెందిన రామచంద్ర కుమారుడు వరప్రసాద్(25) నాలుగేళ్లుగా బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.వారం రోజులుగా ఆఫీసుకు రాకపోవడంతో యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది.వెంటనే కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులను విచారించారు. మూడు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా శుక్రవారం సాయంత్రం పోలీసులు చెన్నై బీచ్ లో వరప్రసాద్ మృతదేహాన్ని చూసి పక్కనే ఉన్న సెల్‌ఫోన్ , ఐడీ కార్డుల ఆధారంగా పెద్ద పంజాణి పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు వివరాలు అందించారు. పోలీసుల వద్ద ఉన్న ఫొటోల ఆధారంగా మృతుడు తమ కుమారుడేనని రామచంద్ర గుర్తించి బోరున విలపించి హుటాహుటిన చెన్నైకి వెళ్లారు. కాగా మృతుడు వరప్రసాద్‌కు మార్చిలో వివాహం నిశ్చయించారు. పోలీసుల విచారణలో వాస్తవాలు తెలియాల్సి ఉంది.

చిత్తూరు

ఐరాల - పూతలపట్టు - పాకాల - యాదమరి - గుడిపాల - తవణంపల్లె - గంగాధరనెల్లూరు - పాలసముద్రం - పెనుమూరు


పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా మండలాభిషేకం

గంగాధరనెల్లూరు, జనవరి 5: మండలంలోని చెర్లోపల్లె దండు మారెమ్మ ఆలయంలో శుక్రవారం మండలాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి కలశ పూజ, హోమం జరిపారు. పూజలకు పలుప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుణశేఖర్ మొదలి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఏకాంబరం, ప్రభాకరరెడ్డి, కాళేపల్లె గోపాల్‌రెడ్డి, మోసెస్ పాల్గొన్నారు.

తాజా సమాచారం

స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టల కోసం దరఖాస్తుల ఆహ్వానం

గంగాధరనెల్లూరు, జనవరి 5: సబ్సిడీ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టల మంజూరుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన శాఖ ఎంపీఈవో హసీనా కోరారు. శుక్రవారం స్థానిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్ప్రేయర్‌కు రూ.870, టార్పాలిన్‌కు రూ.1250లు చెల్లించాలని సూచించారు. అవసరమైన రైతులు పట్టాదారు, బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌కాపీలను దరఖాస్తులకు జతచేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలి


విద్యార్థులు, ఉపాధ్యాయుల ర్యాలీ

ఐరాల, జనవరి 5: ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవడం సామాజిక బాధ్యతని జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మీనాకుమారి అన్నారు. శుక్రవారం కాణిపాకంలో స్థానిక పాఠశాల విద్యార్థులతో కలసి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుబయట మల మూత్ర విసర్జన చేయడం మంచిది కాదని సూచించారు. ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే మరుగుదొడ్డి ఏర్పాటు తప్పనిసరి అన్నారు.

పూరి గుడిసె దగ్ధం

గంగాధరనెల్లూరు, జనవరి 5: విద్యుత్ తీగలు రాజుకుని నిప్పురవ్వలు పడడంతో మండలంలోని ఈడిగపల్లె ఆదిఆంధ్రవాడలో ఓ పూరిగుడిసె దగ్ధమైన ఘటన శుక్రవారం జరిగింది. ఈడిగపల్లె ఆదిఆంధ్రవాడకు చెందిన మురగయ్య పూరిగుడిసెపై ఉన్న విద్యుత్ తీగలు రాజుకున్నాయి. దీంతో నిప్పురవ్వలు పడి గుడిసె అంటుకుంది. స్థానికులు అప్రమతయ్యే లోపు దుస్తులు తదితర వస్తువులు బూడిదయ్యాయి. ప్రమాదంలో రూ.70 వేలకు పైగా నష్టం జరిగినట్లు మురగయ్య చెప్పారు. నందనూరు సర్పంచ్ శివకుమార్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఊట్లవారిపల్లెలో మాట్లాడుతున్న ఎస్వీయూ రిజిస్ట్రార్ అనురాధ - అరగొండలో ప్రసంగిస్తున్న ఎంపీపీ సరళకుమారి


పులికల్లు సభలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గీర్వాణి


పుత్రమద్దిలో సంక్రాంతి కానుక పంపిణీ

పెనుమూరు, జనవరి 5: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పులికల్లు, సాతంబాకం, గంగుపల్లె పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతమ్మ, ఎంపీపీ హరిబాబు నాయుడు, జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు, ఏఎంసీ చైర్మన్ మోహన్ నాయుడు, టీడీపీ నేత హరికృష్ణ, సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, మల్లీశ్వరి, ఎంపీటీసీలు గోపాల్, నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

తవణంపల్లె: బడుగు, బలహీనవర్గాల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ సరళకుమారి అన్నారు. మండలంలోని ఎ.గొల్లపల్లె తదితర జన్మభూమి సభల్లో జడ్పీటీసీ వెంకటేష్ చౌదరి, వైస్ ఎంపీపీ భాస్కర్ నాయుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ సప్తగిరిప్రసాద్, టీడీపీ నేత వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐరాల: రాష్ట్ర అభివృద్ధికి సీఎం ఎంతో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండలంలో జరిగిన సభల్లో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వీడీబీ హరిబాబు, ఎంపీపీ శాంతమ్మ, వైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు, సర్పంచ్ హేమలత, నాయకులు రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

పాలసముద్రం: మండలంలోని శ్రీకావేరిరాజుపురం, సింహరాజుపురంలో జరిగిన సభలో ఎంపీడీవో రుక్మిణమ్మ, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, ఎంపీపీ మీన, తహసీల్దార్ మోహనవళ్లి, ఏవో సునీల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ వినాయకబాబు, కో-ఆప్షన్ సభ్యుడు సాంబశివన్, సర్పంచ్‌లు వేలు, గణేష్‌రెడ్డి, ఎంపీటీసీ బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: బంగారెడ్డిపల్లె, కాళేపల్లె, ముక్కళత్తూరులో జరిగిన సభల్లో ఎంపీడీవో షైల, తహసీల్దార్ సుశీల, ఐబీ మేనేజర్ ఉదయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ అన్నారు. ఆర్‌ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాకాల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎస్వీయూ రిజిస్ట్రార్ అనురాధ కోరారు. మండలంలోని పెద్దగోర్పాడు, పెద్దరామాపురం, ఊట్లవారిపల్లెలో జరిగిన సభల్లో ఎంపీపీ చాముండేశ్వరి, జడ్పీటీసీ సురేష్ చౌదరి, సర్పంచ్‌లు నారాయణమ్మ, సతీష్, విజయ, నాయకులు కె.బాలాజీ, వనజ, వెంకటేష్, కె.సావిత్రి, రవీంద్రబాబు, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

పూతలపట్టు: పేదరిక నిర్మూలనే చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్సీలు పోతుల సునీత, దొరబాబు అన్నారు. చిటిపిరాళ్ళ, గొడుగుచింత, వేనూతనపల్లె సభల్లో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ వీణ, నాయకులు ఇంద్రసేన నాయుడు, దాము, ఏకాంబరం, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

యాదమరి: మండలంలోని పెరియంబాడి తదితర పంచాయతీల్లో జరిగిన సభల్లో ఎంపీపీ రాధమ్మ, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో పారిజాతం, అమరనాథ పాల్గొన్నారు.

రుణదాతల వేధింపులు భరించలేక.. మహిళ ఆత్మహత్యాయత్నం

చిత్తూరు క్రైం, జనవరి 5: రుణదాతల వేధింపులు భరించలేక నగరానికి చెందిన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల వివరాల మేరకు.. నగరంలోని లాలూగార్డెన్‌కి చెందిన సురేష్ కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వ్యాపార నిమిత్తం ఆయన పలువురి వద్ద అప్పులు చేశారు. తీసుకున్న సొమ్మును సక్రమంగా చెల్లించక పోవడంతో రుణదాతల వేధింపులు అధికమయ్యాయి. పలు సందర్భాలలో సురేష్‌పై దాడులు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో రుణదాతల వేధింపులు భరించలేని సురేష్ భార్య గాయత్రి గురువారం రాత్రి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టూటౌన్ పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

చెస్ పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

పాకాల: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం చెస్ పోటీలను నిర్వహించారు. లయన్స్‌క్లబ్, రావూరి కోదండయ్య లీలావతి నాయుడు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు పలుప్రాంతాల నుంచి 70 మంది విద్యార్థులు తరలి వచ్చారు. అనంతరం 12 మంది విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొండలరాయుడు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు జి.వి.ప్రసాద్, మనోహర్, కృష్ణమూర్తి, దొరస్వామి నాయుడు, రామయ్య, ఎస్.దామోదర నాయుడు, జి.గురుస్వామి నాయుడు, ఆర్వీప్రసాద్, తిరుమల నాయుడు, ఆర్‌కెఎల్ఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం: గుర్నాథం


క్రీడాకారులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న గుర్నాథం

యాదమరి. జనవరి 5: క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఐఓసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ గుర్నాథం అన్నారు. ఇటీవల జరిగిన జోనల్ క్రీడల్లో మండల పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. శుక్రవారం జరిగిన స్థానిక సమావేశంలో ఆయన విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని గుర్నాథం పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రుష్యేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సంకటహర గణపతి వ్రతం


గణపతి వ్రతంలో పాల్గొన్న భక్తులు

ఐరాల(కాణిపాకం), జనవరి 5: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో శుక్రవారం సంకటహర గణపతి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. వరసిద్ధుడి ఆలయ అలంకార మండపంలో జరిగిన వ్రతానికి పలుప్రాంతాల నుంచి వందలాది భక్తులు తరలి వచ్చారు. ప్రతినెలా పౌర్ణమి పూర్తయిన నాలుగవ రోజున వ్రతం నిర్వహించడం ఆలయంలో ఆనవాయితీ. ఇందులో పాల్గొంటే సర్వకష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ఉదయం మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకం జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలంకార మండపంలో సిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి సంకటహర గణపతి వ్రతాన్ని నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తులను పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పూర్ణచంద్రరావు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన బోధనకే ఆనంద లహరి: ఎంపీపీ


ఆనంద లహరి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చాముండేశ్వరి తదితరులు

పాకాల: ఆధునిక టెక్నాలజీ సాయంతో తీర్చిదిద్దిన 'ఆనంద లహరి' కేంద్రం ద్వారా మెరుగైన బోధన అందుతుందని ఎంపీపీ చాముండేశ్వరి, జడ్పీటీసీ సురేష్ చౌదరి తెలిపారు. మండలంలోని కుందేటివారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆనందలహరి అభ్యసన కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా నిచ్చెన విధానంలో బోధన సాగుతుందని చెప్పారు. రివర్ ప్రతినిధులు రూపొందించిన బోధన పద్ధతులతో విద్యార్థుల సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో బాబ్జీ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కె.బాలాజీ, మండల టీడీపీ కన్వీనర్ వెంకటేష్‌బాబు, ఉపాధ్యాయులు అరుళ్‌సెల్వి, శ్రీరంజని, ఎస్.లక్ష్మయ్య, తులసి, బాలసుబ్రమణ్యం, వరలక్ష్మి, సీఆర్పీ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	ఒక్కక్షణం
దేవి	ఇంట్రడ్యూసింగ్-4
గురునాథ	హలో
ఎంఎస్ఆర్	ఎంసీఏ
విజయలక్ష్మి	అడ్వెంచర్-2
చాణక్య	మాతంగి
వెంకటేశ్వర	కలవాడియ పొయుదుగల్(త)
ఆనంద్	వేలైకారన్(త)

చిత్తూరు

సందడిగా ముగ్గుల పోటీలు

చిత్తూరు అర్బన్, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగర పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 50 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రోగ్రామ్ ఆఫీసర్లు సుశీల, అమీరుద్దీన్, దయానందరాజు, అన్నపూర్ణ, శారద, ఉషశ్రీ బహుమతులను అందజేశారు.



ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి

ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ

చిత్తూరు కల్చరల్/చిత్తూరు, జనవరి 5: అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండలంలోని ముత్తుకూరు, దిగువమాసాపల్లె పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ పేదలకు కొత్త రేషన్‌కార్డులు తప్పకుండా అందిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా సీఎం చంద్రబాబు నిరంతరం పని చేస్తున్నారన్నారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పనిచేస్తున్న టీడీపీకి ప్రజలు అండగా నిలవాలన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ , జన్మభూమి కార్యక్రమ జిల్లా ఇన్‌చార్జి సోమశేఖరం మాట్లాడుతూ పశువులకు రూపాయికే కట్ట కసువు అందిస్తున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసన్ , తహసీల్దార్ చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ మేషాక్, సర్పంచ్ ఆలీ, టీడీపీ నాయకులు జయచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరింపేట, ఇరువారంలో...

చిత్తూరు, నగరపాలక సంస్థ పరిధిలోని పేదల విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు మేయర్ కఠారి హేమలత అన్నారు. నగర పరిధిలోని గిరింపేట బ్రాహ్మణవీధి, గాయత్రీ నగర్, ఇరువారం లో జన్మభూమి సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. పదోతరగతి విద్యార్థులు పరీక్షలో పదికి పది పాయింట్లు సాధించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న కాలానుగుణంగా టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు విద్యాశాఖ నిర్వహిస్తోందని చెప్పారు. ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ మాట్లాడుతూ ప్రభుత్వం లోటుబడ్జెట్‌లో ఉన్నా పేదల ఫీజులను చెల్లిస్తోందన్నారు. అనంతరం 17, 18, 20 డివిజన్ల పరిధిలోని గర్భవతులకు ప్రజాప్రతినిధులు సీమంతం నిర్వహించారు. గిరింపేట పరిధిలోని చవటపల్లెలో కార్పొరేటర్ కందా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఆర్థికశాఖ మహిళా డైరెక్టర్ వైవీ రాజేశ్వరి, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, టీడీపీ నేత కఠారి ప్రవీణ్, కార్పొరేటర్లు చందు, గడ్డంరమణ, విజయలక్ష్మి, ఆర్.రంజితం, దుర్గమ్మ ఆలయ చైర్మన్ విశ్వనాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు.


బ్రాహ్మణవీధిలోని గ్రామసభలో రుణాల పంపిణీ


దిగువమాసాపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ


దిగువమాసాపల్లెలో విద్యార్థుల కోలాటం

నేడు భరతనాట్య ప్రదర్శన

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో భరతనాట్యం తదితర ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు తిరుపతి కోడికిషోర్ బృంద భరతనాట్యం, 7 నుంచి 8 గంటల వరకు బాలశివ బృంద ఫోక్ సాంగ్స్ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

తాజా సమాచారం

బోధన సామగ్రి వితరణ


బోధన సామగ్రిని అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

చిత్తూరు కల్చరల్, జనవరి 5: నగర సంతపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా బోధన సామగ్రి పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ మాజీ అధ్యక్షుడు నారాయణమూర్తి మాట్లాడుతూ తన జన్మదినం పురస్కరించుకుని పేద విద్యార్థులకు సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ నరేష్‌రెడ్డి, నగర అధ్యక్షుడు చిట్టిబాబు, కార్యదర్శి మధుబాబు, కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, సభ్యులు మల్లిఆచారి, రమణ, దేవరాజ్, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రహణమొర్రికి ఉచిత చికిత్స

చిత్తూరు కల్చరల్, జనవరి 5: గ్రహణమొర్రికి వచ్చేనెల మొదటి వారంలో ఉచిత శస్త్రచికిత్సలను నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన పాస్టర్ బాలస్వామి తెలిపారు. అమెరికాకు చెందిన ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్‌నీడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. చికిత్స చేయించుకునే రోగులకు ఇతర వివరాలకు నెం.8330971272, 9705356737లను సంప్రదించాలని పేర్కొన్నారు.

మాస్టర్‌ప్లాన్ మార్కింగ్‌లున్నా..
విద్యుత్ స్తంభాల ఏర్పాటు


ఇరువారంలో మార్కింగ్ చేసిన స్థలంలో ఏర్పాటైన స్తంభాలు

చిత్తూరు, జనవరి 5: నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ యంత్రాంగం రోడ్డు విస్తరణ పనులు చేపట్టింది. ఇందులో భాగంగా ముప్ఫై ఏళ్లలో పెరిగే జనాభాకు అనుగుణంగా మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేసింది. వీటిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పార్కుల ఏర్పాటు, మురుగుకాల్వల నిర్మాణం, వీధులు, రోడ్ల విస్తరణ అంశాలను సూచించారు. ఈ మేరకు నగర పరిధిలోని ప్రధాన రహదారులు వంద అడుగుల వరకు విస్తరించాలని పేర్కొన్నారు. మురకంబట్టు నుంచి ఇరువారం, ఎంఎస్‌ఆర్ సర్కిల్ నుంచి దుర్గమ్మ ఆలయం వరకు విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ విషయం ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదు. ఎంఎస్‌ఆర్ సర్కిల్ నుంచి పలమనేరు రోడ్డులో ఎడాపెడా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేసిన స్థలంలోనే ఇవి ఉండడం విశేషం. దీంతో వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది.

వైసీపీని బలోపేతం చేయాలి


వైసీపీలో చేరిన యువకులు, నాయకులతో జంగాలపల్లె

చిత్తూరు, జనవరి 5: గ్రామస్థాయి నుంచి వైసీపీని బలోపేతం చేయడంలో ప్రతిఒక్కరూ సహకరించాలని ఆ పార్టీ చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు జంగాలపల్లె పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కల్యాణ మండపంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విభేదాలు మాని పార్టీ పటిష్ఠతకు ఐక్యంగా పనిచేయాలని కోరారు. కష్టపడి పనిచేసిన వారికే పదవులు దక్కుతాయని గుర్తుచేశారు. అనంతరం గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు చెందిన పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా కార్యదర్శి ఎం.ఎస్.బాబు, నాయకులు త్యాగరాజన్, అమరనాథరెడ్డి, ఆరుద్రరెడ్డి, దిలీప్, రాజా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన యూత్ అవార్డు గ్రహీత

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 5: తమిళనాడుకు చెందిన యువ శాస్త్రవేత్త మాషా నజీమ్ శుక్రవారం కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్నను మర్యాదపూర్వకంగా కలిశారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఆమె చేసిన పలు ఆవిష్కరణలకు గాను నేషనల్ యూత్ అవార్డుకు ఎంపికైంది. ఈనెల 12న రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగే జాతీయ యువజనోత్సవాల్లో ప్రధాని మోదీ చేతుల మీదుగా మాషా నజీమ్ అవార్డు అందుకోనున్నారు. కాగా, ప్రస్తుతం ఈమె పూతలపట్టు సమీపంలోని వేము ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.


కలెక్టర్‌తో మాషా నజీమ్

విద్యార్థుల 'జన్మభూమి' ప్రతిజ్ఞ

యాదమరి: స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం 'విద్యావికాసం' పేరిట పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్‌ఎం రుష్యేంద్ర బాబు విద్యార్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీఎం పర్యటనలో లోటుపాట్లు తలెత్తకుండా పనిచేయండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 5: ఈనెల 9న జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్న విషయం విదితమే. ఈ దృష్ట్యా ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్‌హాలులో ఆయన సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 9న శ్రీసిటీ సమీపంలోని వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరు వద్ద సీఎం అపోలో టైర్ల పరిశ్రమకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అదేరోజు మధ్యాహ్నం రామకుప్పం మండలం ననియాలలో జరిగే జన్మభూమి సభలో ఆయన పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలు పథకాల కింద రూ.500 కోట్ల విలువైన సాయాన్ని లబ్ధిదారులకు అందజేయనున్నట్లు గుర్తుచేశారు. అక్కడే ఫారెస్ట్ ఎలిఫెంట్ క్యాంప్ (టూరిజం ప్రాజెక్టు)ను ప్రారంభిస్తారన్నారు. రాత్రి సీఎం కుప్పంలో బస చేసి 10న ఉదయం అక్కడి నుంచి బయలుదేరి మరో జిల్లా పర్యటనకు వెళ్తారన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలు, సభావేదిక, హెలిప్యాడ్ తదితర వాటి ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎం జన్మభూమి సభల ఏర్పాట్లు జేసీ, జేసీ-2, మదనపల్లె సబ్‌కలెక్టర్ చేస్తారన్నారు. సుపరిపాలన, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై అధిక స్టాళ్లు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీవీలు, యశోద కార్యక్రమం, జి-కామ్, బయోమెట్రిక్ పింఛన్లు, 1100 ద్వారా వినతులు రావడంపైనా స్టాళ్లు ఉండాలన్నారు. ఆర్థికేతర సమస్యల పిటిషన్లను 8వ తేదీలోగా పరిష్కరించాలని చెప్పారు. రామకుప్పంలో జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు జరపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ పీఎస్ గిరీషా, జేసీ-2 చంద్రమౌళి, సబ్‌కలెక్టర్ నిషాంత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

నాణ్యతలో రాజీ పడకుండా అంచనాలు



సమావేశంలో మాట్లాడుతున్న బుగ్గయ్య

ఈఏపీ టెక్నికల్ కన్సల్టెంట్ బుగ్గయ్య

చిత్తూరు(వ్యవసాయం), జనవరి 5: ఈఏపీ(ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్) కింద రూ.624 కోట్లతో చేపట్టే రోడ్ల పనుల నాణ్యతలో రాజీపడకుండా అంచనాలు సిద్ధం చేయాలని ప్రాజెక్టు జిల్లా టెక్నికల్ కన్సల్టెంట్ బుగ్గయ్య సూచించారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రభుత్వం ఈఏపీ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా చేపట్టే తారురోడ్లు, సిమెంటు రోడ్ల పనుల పర్యవేక్షణకు ప్రభుత్వం బుగ్గయ్యను నియమించింది. దీంతో శుక్రవారం ఆయన ఈఈలు, డీఈఈలు, ఏఈఈలతో స్థానిక పీఆర్ ఎస్‌ఈ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ కన్సల్టెంట్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు తారురోడ్డు నిర్మించాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. దీంతో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంకు సహకారంతో 250 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో తొలివిడత తారు, సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 1200 కిలోమీటర్ల దూరం తారురోడ్లు వేసేందుకుగాను 900 పనులకు నిధులు మంజూరు చేసిందన్నారు. నాలుగేళ్లు కొనసాగే ప్రాజెక్టు ద్వారా దాదాపు 1600 గ్రామాల మట్టిరోడ్లకు మోక్షం లభించనుందన్నారు. కాగా, ఆయా గ్రామాలకు వెళ్లేందుకు తారురోడ్డు, వీధుల్లో సిమెంటురోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. రోడ్లకు అనుబంధంగా మురుగుకాలువలను నిర్మించాలన్నారు. ఒకేమార్గంలో 250 జనాభా దాటిన గ్రామాలు రెండుకంటే ఎక్కువుంటే అన్నింటికీ అంచనాలు తయారు చేయాలని కోరారు. అమరావతిలో టెండర్లు ఖరారు కాగానే, పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎస్‌ఈ అమరనాథరెడ్డి, డీఈఈలు రవి, ప్రభాకరరెడ్డి, సుధాదేవి, జ్యోతిరాములు, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి కాంప్లెక్స్‌లో నలిగిపోతున్నాం

డయల్ యువర్ టీటీడీ ఈవోలో భక్తుల ఫిర్యాదు



తిరుమల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): స్వామి దర్శనానికి వెళ్లే సమయంలో మొదటి వైకుంఠం క్యూకాంప్లెక్స్ చివర్లో స్థలం ఇరుగ్గా ఉండడంతో అక్కడ నలిగిపోతున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య భవనంలో డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు ఫోన్ ద్వారా ఈవోకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొదటి కాంప్లెక్స్‌లో స్థలం ఇరుకుగా ఉందంటూ లక్ష్మీవేంకటేశ్వర్లు(తిరుపతి), సుబ్బయ్య(గుంటూరు), చందు(విజయవాడ), సంతీష్(పాలకొల్లు) ఫిర్యాదు చేశారు. నెలరోజుల్లో ఆ సమస్యను పరిష్కరిస్తామని ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధానమిచ్చారు. నడకమార్గంలోని గాలిగోపురం వద్దే కల్యాణకట్ట ఏర్పాటు చేయాలని లక్ష్మీకాంతం(చొప్పదండి) సూచించారు. పాతవిధానంలోనే విరాళాల పాసు పుస్తకాలు అందజేయాలని లక్ష్మి(హైదరాబాదు)కోరారు. పరకామణిలో సేవలందిస్తున్న తమకు టీటీడీ సిబ్బంది సహకరించడంలేదని రమణరావు(వైజాగ్) తెలిపారు. శ్రీవారిమెట్టు మార్గంలో అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని రామారావు(కరీంనగర్) కోరారు. డోనర్ పుస్తకాల్లో పేర్ల మార్పులకు అవకాశం కల్పించాలని హరీష్(బెంగళూరు) కోరారు. అరుదైన శ్రీవారి ఆర్జితసేవలకు అమలవుతున్న లక్కీడిప్ విధానాన్ని రావుకృష్ణ(వైజాగ్) తప్పుబట్టారు. లక్కీడిప్‌లో అమలయ్యే కాల పరిమితిని సంవత్సరం వరకు పొడిగించాలని కిషోర్(రాజమండ్రి) సూచించారు. వీఐపీ బ్రేక టిక్కెట్లను సామాన్య భక్తులకు అందుబాటులో ఉంచాలని లవకుమార్ (తిరుపతి) సూచించారు. తిరుమలలోని అఖండ నామ సంకీర్తన మండపాన్ని ఆధునీకరించాలని బుచ్చిరెడ్డి(వరంగల్)సూచించారు. ఆలయం నుంచి వెలుపలకు వచ్చే సమయంలో భక్తుల మధ్య తోపులాటలు జరుగుతున్నాయని సంపత్(నల్గొండ) ఫిర్యాదు చేశారు. ఆర్జితసేవల లక్కీడిప్ విధానంలో వృద్ధుల కోసం ప్రత్యేక కోటా కేటాయించాలని చంద్రశేఖర్(బెంగళూరు)కోరారు. వృద్ధులు, వికలాంగుల రోజువారి కోటా 1,400 టోకన్లే జారీచేస్తున్నారని షణ్ముగం(తిరుపతి) ఫిర్యాదు చేశారు. హృద్రోగ బాధితులకు శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యం కల్పించాలని విష్ణుమూర్తి(నిజామాబాదు) కోరారు. రద్దీ తక్కువగా ఉండే మంగళ, బుధ, గురువారాల్లో లఘు దర్శనం ఏర్పాటు చేయాలని, తిరుమలలో రూ.300టిక్కెట్లను కరెంట్ బుకింగ్‌లో జారీచేయాలని రవికాంత్(నెల్లూరు) సూచించారు.

నవరత్నాలతో సంతోషజీవనం

▶ సదుం సభలో జగన్

పుంగనూరు/సదుం, జనవరి 5: తాను ప్రకటించిన నవరత్నాల పథకాలతో ప్రజలు సంతోషంగా జీవించవచ్చని వైసీపీ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు.పాదయాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం సదుం బస్టాండ్‌లో జరిగిన బహిరంగసభలో జగన్ మాట్లాడుతూ నాలుగేళ్ల తెలుగుదేశం పాలనలో ఏమాత్రం అభివృద్ధి జరిగిందో పుంగనూరును చూస్తే అర్థమవుతుందన్నారు.సదుంలో 30 పడకల ఆసుపత్రి కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 11 ఎకరాలు ఉచితంగా స్థలం ఇచ్చినా ప్రభుత్వం టెండర్లు పిలిచి భవనాలు నిర్మించలేదన్నారు.ఆ స్థలాన్ని ప్రభుత్వం నుంచి వెనక్కు తీసుకొని తామే ఆసుపత్రి భవనాలు నిర్మిస్తామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే పుంగనూరును ఏళ్ల తరబడి పీడిస్తున్న సమస్యలన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత రెండు ప్రభుత్వాలు పుంగనూరు పట్ల వివక్ష చూపాయని, ఏడాది తర్వాత అన్ని మంచి రోజులే ఉంటాయన్నారు.ఎమ్మెల్యేలు చింతలరామచంద్రారెడ్డి, నారాయణస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాగా శుక్రవారం సదుం మండలంలోని కంభంవారిపల్లె పంచాయతీ కురవపల్లె నుంచి ప్రారంభమైన జగన్ పాదయాత్ర గొండ్లపల్లె, కంభంవారిపల్లె, కూరపర్తివారిపల్లె క్రాస్, రెడ్డివారిపల్లె క్రాస్ మీదుగా మధ్యాహ్నం ఒంటిగంటకు గెంగిరెడ్డిమఠం వద్దకు చేరుకుంది.భోజన విరామం తరువాత సదుం చేరుకున్న జగన్ ఎంపీ మిథున్‌రెడ్డి గ్రాంట్స్ రూ.30 లక్షలతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను, మరుగుదొడ్ల భవనాలను జగన్ ప్రారంభించారు.సభ ముగిశాక దొడ్డవారిపల్లె చేరుకుని అక్కడ రాత్రి బస చేశారు.



సదుం సభలో ప్రసంగిస్తున్న జగన్

నేటి జగన్ పాదయాత్ర ఇలా

కల్లూరు, జనవరి 5: జగన్ ప్రజాసంకల్ప యాత్ర శనివారం పులిచెర్ల మండలంలో సాగనుంది. ఉదయం 8గంటలకు శివశక్తి డెయిరీ వద్ద ప్రారంభమయ్యే పాదయాత్ర శ్రీనివాసపురం, చల్లావారిపల్లె మీదుగా కల్లూరుకు చేరుకుంటుంది. ఉదయం 10గంటలకు కల్లూరులో జరిగే మైనారిటీ సదస్సులో పాల్గొన్నాక పాదయాత్రను జగన్ కొనసాగిస్తారు.

నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు

▶ 50 వేల టన్నుల సేకరణ లక్ష్యం: జేసీ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 5: చిన్న, సన్నకారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు జేసీ పీఎస్ గిరీషా అన్నారు. ఇందులో భాగంగా శనివారం నుంచి జిల్లావ్యాప్తంగా 24 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత ఏడాది 43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 50 వేల టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు గుర్తుచేశారు. 2015-16లో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయాలతో జిల్లా రికార్డు సాధించినట్లు చెప్పారు. ప్రస్తుతం సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.1550, గ్రేడ్ 'ఏ' రకానికి రూ.1590 వంతున చెల్లిస్తామన్నారు. శనివారం తొలివిడత కేవీబీపురం, శ్రీకాళహస్తి, బుచ్చినాయుడుకండ్రిగ, ఏర్పేడు, తొట్టంబేడు, సత్యవేడు, వరదయ్యపాళెం, రేణిగుంట, పిచ్చాటూరు, నాగలాపురం, విజయపురం, చంద్రగిరి, నారాయణవనం, వడమాలపేట, పుత్తూరు, నగరి, నిండ్ర, ఆర్సీపురం మండలాల్లో వెలుగు సంఘాలు, సింగిల్‌విండోల ద్వారా 12 వంతున ధాన్యం సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తేవాలనీ, మొలకెత్తిన, పురుగు పట్టిన బియ్యం నాలుగు శాతం మించి ఉండరాదన్నారు. వ్యవసాయశాఖ జేడీ యుగంధర్ మాట్లాడుతూ... ఇటీవల వర్షాలు సమృద్ధిగా కురవడంతో 75వేల టన్నుల ధాన్యం దిగుబడులు రావచ్చని పేర్కొన్నారు. స్థానిక అవసరాలకు పోను, 50 వేల టన్నులు కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించే అవకాశం వుందన్నారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జయరాం, డీఎస్వో చాముండేశ్వరి, డీఆర్డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, మార్కెటింగ్ పీడీ ఇందుమతి, డీసీవో రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ గిరీషా

టమోటాలో చీడపీడల నివారణకే పరిశోధనలు

▶ సౌత్ ఏసియా శాస్త్రవేత్త అబ్దుల్ రషీద్

రామసముద్రం, జనవరి 5: టమోటా పంటలో చీడ పీడలు నివారించడానికే పరిశోధనలు చేస్తున్నట్లు ప్రపంచ కూరగాయల సంస్థ కేంద్రం శాస్త్రవేత్త అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు. శుక్రవారం రామసముద్రం మండలంలో టమోటా పంటలను, నర్సరీలను పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2012లో సౌత్ అమెరికా నుంచి భారతదేశంలోని మహారాష్ట్రలోకి వ్యాపించిన ఊజీగ 2014లో వుధ్రుతి పెంచిందన్నారు.టమోటా విస్తారంగా సాగు చేసే ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లోకి వ్యాపించిందన్నారు.దీంతో టమోటాలు నిల్వవుండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. అందుకే జర్మనీ జీఐసీ సంస్థ భారతదేశంలో ఊజీగ తీవ్రతను అరికట్టడానికి పలు చోట్ల పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ కూరగాయల సంస్థ ఏపీసైట్ ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ , ఏటీజీసీ బయోటెక్ సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ విస్తారంగా టమోటా సాగు చేసే రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె, పలమనేరు మండలాలను ఎంపిక చేసుకుని ఊజీగను నివారించడానికి 26 చోట్ల టమోటా పంటల్లో పరిశోధనలు ప్రారంభించామన్నారు. మదనపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుర్రప్పనాయుడు, ఎంపీటీసీ చలపతినాయుడు, సర్పంచ్ వెంకటప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహులు, రైతులు గురుమూర్తి, వెంకటేశ్ , రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టమోటా మొక్కల వద్ద లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయిస్తున్న శాస్త్రవేత్త అబ్దుల్ రషీద్ తదితరులు

లింగాకర్షక బుట్టకు అంటించిన
జిగురుతో ఊజీగ నాశనం



లింగాకర్షక బుట్టలకు (స్టాట్ టూటా) అనే జిగురు పదార్థాన్ని మగ ఊజీగ ఆకర్షిస్తుంది. జిగురు అంటుకోవడం వల్ల మగ ఊజీగ వద్దకు రాకుండా ఆడ ఊజీగ మానేస్తుంది. అంతేకాకుండా జిగురు అంటుకున్న మగ ఊజీగను మగ ఊజీగలే ఆకర్షిస్తాయి. దీంతో ఆడ, మగ ఊజీగలకు ఎడబాటు పెరిగి ఉత్పత్తి తగ్గుతుంది. నర్సరీల్లో, టమోటా పొలాల్లో పుల్లకు చిటికెడు జిగురును అంటించి అక్కడక్కడా పెట్టడం వల్ల ఊజీగను పూర్తిగా నివారించవచ్చు. తద్వారా పంట దిగుబడిని పెంచుకోవచ్చు. ఊజీగ జీవిత కాలం 28 నుంచి 35 రోజులుకాగా ఒక ఈగ 300 గుడ్లు పెడుతుంది. సంవత్సరానికి 12 తరాల సంతతిని ఉత్పత్తి చేస్తుంది. 25 నుంచి 28 డిగ్రీల ఉష్ణోగ్రత ఊజీగకు అనుకూలంగా ఉంటుంది.

- కార్తీక్, ప్రపంచ కూరగాయల సంస్థ సైంటిఫిక్ ఆఫీసర్

జబ్బులను తట్టుకునే వంగడాలను తయారు చేస్తున్నాం



చీడపీడలను, జబ్బులను తట్టుకుని అధిక దిగుబడి అందించే టమోటా వంగడాల తయారీలో భాగంగా 448, 440, ప్రభవ విత్తన రకాలను సాగు చేసి పరిశీలిస్తున్నాం. ఈ వంగడాలు బ్యాక్టీరియల్ విల్ట్, ఎల్లో లీఫ్‌కాల్ వైరస్, ఫిజేరియం విల్ట్ జబ్బులను తట్టుకుంటుంది. ఈ వంగడాల వల్ల రైతు తానే విత్తనాలను తయారు చేసుకోవచ్చు. కోత కోసిన పది రోజులుపాటు నిల్వ ఉంటాయి.

- శ్రీకాంత్,ప్రపంచ కూరగాయల సంస్థ శాస్త్రవేత్త

సంక్షిప్తం

కలెక్టర్‌తో ట్రైనీ
ఐఏఎస్‌ల భేటీ



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ట్రైనీ ఐఏఎస్‌లు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 5: శీతాకాల విజ్ఞాన యాత్ర(భారత్ దర్శన్)లో భాగంగా పలు రాష్ట్రాలకు చెందిన 18 మంది ట్రైనీ ఐఏఎస్‌లు శుక్రవారం కలెక్టరేట్ వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్నను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. జిల్లా భౌగోళిక పరిస్థితి, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, తిరుమల, శ్రీకాళహస్తి తదితర పర్యాటక ప్రాంత వివరాలను కలెక్టర్ వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దున జిల్లా ఉందనీ, సంప్రదాయాలు, విభిన్న సంస్కృతుల సమ్మేళనం చిత్తూరు అన్నారు. కాగా, ఐఏఎస్‌ల బృందం ఈనెల 5 నుంచి 8వతేదీ వరకు జిల్లాలోని పలుప్రాంతాల్లో పర్యటించనుంది. కార్యక్రమంలో జేసీ పీఎస్ గిరీషా, జేసీ-2 చంద్రమౌళి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో
జిల్లా విద్యార్థుల ప్రతిభ

▶ పది పాఠశాలల ప్రదర్శనలు జాతీయస్థాయికి ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో నెల్లూరు డీఈవో శామ్యూల్

చిత్తూరు(విద్య), జనవరి 5: రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో జిల్లా విద్యార్థులు హవా చాటారు. ఈనెల 3 నుంచి 5వతేదీ వరకు నెల్లూరు సెయింట్‌జాన్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్(బాల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ) ప్రదర్శన నిర్వహించారు. జిల్లా నుంచి 18 పాఠశాలల విద్యార్థులు ప్రయోగ నమూనాలను ప్రదర్శించారు. ఇందులో పది పాఠశాలలకు చెందిన ప్రదర్శనలు జాతీయస్థాయికి ఎంపికయ్యాయి. వీటిని ప్రదర్శించిన విద్యార్థులు సోమవారం నుంచి 11 వరకు హైదరాబాద్ సెయింట్ జాన్ హైస్కూల్‌లో జరిగే జాతీయస్థాయి ప్రదర్శనలో పాల్గొనాల్సి వుంటుంది. ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి నారాయణ ప్రశంసాపత్రాలను అందజేశారు. టీచర్ల విభాగంలో మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, గుడుపల్లె మండలం చిన్నగొల్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గుణశేఖర్ ప్రదర్శనలూ జాతీయస్థాయికి ఎంపికయ్యాయి.

ఎంపికైన పాఠశాలలు ఇవే....

జాతీయస్థాయికి ఎంపికైన పాఠశాలల్లో... మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల, పుంగనూరు మోడల్‌స్కూల్, పసపాకం జడ్పీ ఉన్నత పాఠశాల, కరకంబాడి జడ్పీ ఉన్నత పాఠశాలలున్నాయి. వ్యక్తిగత విభాగంలో మదనపల్లె విజయభారతి పాఠశాల, పీలేరు జడ్పీ ఉన్నత పాఠశాల, చిన్నగొట్టిగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల, సోమల జడ్పీ ఉన్నత పాఠశాలలు ఎంపికయ్యాయి.





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?


How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), జతపరచండి: 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. జంబ్లింగ్ వర్డ్స్ : 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, పొడుపు కథ : మేఘం, జంతర్‌మంతర్ : 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు



సహజ సిద్ధమైన పుష్కరిణి - శ్రీదేవి భూదేవి సమేత నారసింహుడు (ఇన్ సెట్‌లో)

పచ్చని అడవిలో

అందమైన ఆలయం

- కోరిన కోర్కెలు తీర్చే సింగరి లక్ష్మీనారసింహుడు
- సహజసిద్ధ జలపాతంతో పవిత్ర పుష్కరిణి

ఈ మధ్యనే వెలుగులోకి వచ్చిన అతి పురాతన ఆలయం సింగరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. నారాయణవనం నుంచి నాగులేరు మీదుగా దట్టమైన అడవిలో ఈ ఆలయం ఉంది.ప్రకృతి రమణీయ ప్రదేశంలో వెలసిన ఈ ఆలయంలో ఏడు అడుగుల శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి విగ్రహం ఉంది. ధనుర్మాసం సందర్భంగా ఇక్కడ స్వామివారికి నిత్యం ధూపదీపకైంకర్యాలతో నిత్యపూజలు జరుగుతున్నాయి. వందల సంవత్సరాల క్రితమే ఈ ఆలయం నిర్మితమైందని తొండమాన్ చక్రవర్తి కాలంలో ఇక్కడ నిత్యం ఉత్సవాలు, పూజలు జరిగేవని ఇక్కడి అర్చకులు చెబుతున్నారు. ఈ ప్రాంతం మద్రాసు రాష్ట్రంతో కలసిఉన్నప్పుడు గుడి తిరుత్తణి ఆలయం నిర్వాహకుల ఆధీనంలో ఉండేది. ఆ తర్వాత ఆలయ నిర్వహణను ఎవరూ పట్టించుకోలేదు. గత ఐదు సంవత్సరాల క్రితం నాగలేరు గ్రామస్తులు శ్రీలక్ష్మీనరసింహ స్వామి ట్రస్ట్‌గా ఏర్పడి ఆలయ అభివృద్ధి బాధ్యతలు తీసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం సైతం జరుగుతోంది. అధ్యక్షుడిగా గుణవంతు రావు, కార్యనిర్వాహకులుగా గిరిబాబు, భాస్కర్‌నాయుడు తదితరులు ట్రస్ట్‌గా ఏర్పడి ఆలయ అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్నారు.

సహజ సిద్ధ జలపాతం

ఆలయానికి సమీపంలో సహజ సిద్ధ జలపాతంతో కూడిన పుష్కరిణి ఉంది. కొండకోనల్లో నుంచి ప్రవహించి వచ్చే సెలయేరు ఈ పుష్కరిణిలోకి చేరుతోంది. ఇక్కడికి వచ్చే భక్తులు ఈ నీటిని ఎంతో పవిత్రంగా భావించి ఇళ్ళకు తీసుకెళు తుంటారు.

- తిరుచానూరు

ఆలయ విశిష్టత

ప్రతి పౌర్ణమి, అమావాస్య, స్వాతి నక్షత్రంతో వచ్చే శనివారాల్లో ఇక్కడ అభిషేకాది విశేష పూజలు ఉంటాయని ఆలయ అర్చకుడు హరిస్వామి తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చేదేవుడిగా సింగరి లక్ష్మీ నరసింహస్వామికి పేరుంది. ఈ ఆలయ ప్రాంగణంలో చెంచులక్ష్మి అమ్మవారు ఉండటం విశేషం. గతంలో కొండకోనల్లో ఉన్న చెంచులు ఇక్కడి స్వామికి పూజలు చేసేవారని ప్రతీతి.

ఆలయానికి ఇదీ రూటు

తిరుపతి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఆలయం ఉంది. పుత్తూరు, నారాయణవనం, నాగలేరు గ్రామం మీదుగా ఆలయానికి వెళ్లవచ్చు. ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు ప్రయాణించడానికి వీలుగా రహదారి ఉంది.



ఆలయం



What is myopia?

N. Sunilkumar
Senior Faculty



Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. **Define focal length and radius of curvature of a concave lens.**

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. **What are the laws of reflection through curved mirrors?**

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. **Define 'power' of a convex lens. What is its unit?**

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$
SI unit of power of lens is dioptre (D).

4. **What is dispersion? Which composite colour gets relatively more dispersed?**

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. **What is myopia? How can it be corrected?**

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.


6. **What is hypermetropia? How can it be corrected?**

Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia.
Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. **Define critical angle. Explain total internal reflection using a neat diagram.**


Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.
When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.




Explanation:
When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.
The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).
As the angle of incidence increases the angle of refraction also increases and finally becomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.
Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.

8. **With a neat labelled diagram explain the formation of image in a simple microscope.**

Ans: A simple microscope is a converging lens of small focal length.
In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. **(a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.**
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$$\frac{\sin i}{\sin r} = \text{constant} \quad \text{or} \quad \frac{\sin i}{\sin r} = \mu_{21}$$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR
$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)
From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)
from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)
As total deviation δ is external angle in triangle QMR
$\delta = (i - r_1) + (e - r_2)$
$\delta = i + e - A$ ...(iv)
From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e
At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.
When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$
$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$
from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$
The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $\mu = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. **(a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.**
(b) An object is placed at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP} \text{ or } \frac{B'A'}{BA} = \frac{B'F}{FP} \quad (\because PM = AB) \quad ...(i)$$

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP} \quad ....(ii)$$

From Eq.(i) and (ii)

$$\frac{B'F}{FP} = \frac{B'P}{BP} \quad ....(iii)$$

But $B'F = B'P - FP$

$$\therefore \text{Eq. (iii) becomes, } \frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$$

Now taking the cartesian sign convention
$B'P = -v, FP = -f$ and $BP = -u$

$$\frac{-v - (-f)}{-f} = \frac{-v}{-u} \text{ or } \frac{v}{f} - 1 = \frac{v}{u}$$

$$\frac{v}{f} = 1 + \frac{v}{u} \quad \therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$$

This relation is mirror equation.
Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$
from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$$

$$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15} \quad \therefore v = -7.5cm$$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి
డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏదీకాదు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) ఋగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. ఋగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) ఋగ్వేదంలో మండలాలు 10
బి) ఋగ్వేదంలో శ్లోకాలు 1028
సి) ఋగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) ఋగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. ఋగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) ఋగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) ఋగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న ముండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) ఋగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్చారణ
4. ఛందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురొపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. ఋగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదత డి) గణ

29. ఋగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వ్రజంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. ఋగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. ఋగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అధివస, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. ఋగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురందరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు


42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృత అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథీయిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో ఋగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితుల ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) భాగదుఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థల్లోని ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

పలమనేరు



రైతు రథం ట్రాక్టర్ల పంపిణీ

పెద్దపంజాణి, జనవరి 5 : మండలంలోని రాజుపల్లె, మాదనపల్లె, కరసనపల్లెల్లో శుక్రవారం జన్మభూమి సభలు నిర్వహించారు. కత్తార్లపల్లెలో రైతు రథం ట్రాక్టర్లను జడ్పీటీసీ సులోచన పంపిణీ చేశారు. తహసీల్దార్ సురేంద్ర, ఎంపీడీవో వెంకటరత్నం, ట్రాన్స్‌కో ఏఈ ఉమాపతి, నాయకులు రోజాకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, భానుప్రతాప్ రెడ్డి, మురహరిరెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం





మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ నాగేశ్వరరావు, తీర్థంలో జన్మభూమి ప్రతిజ్ఞ

పలమనేరు/రూరల్/గంగవరం/బైరెడ్డిపల్లె, జనవరి 5 : విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 13, 14, 15 వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. ఎంఈవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ సభల్లో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్పెషలాఫీసర్ నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం దొడ్డిపల్లెలో జన్మభూమి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తోందన్నారు. మత్స్య కారులు సంఘంగా ఏర్పడితే 75 శాతం సబ్సిడీపై వలలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం దొడ్డిపల్లె పాఠశాల విద్యార్థులు ఆటపాటలు, కరాటే విన్యాసాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గీత, జడ్పీటీసీ శమంతకమణి, వైస్ సర్పంచు సూరమ్మ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బాలాజీనాయుడు, నాయకులు జగదీష్ నాయుడు, మల్లీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో హర్మన్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి శ్రీనివాసులురెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గంగవరం మండలంలో...

గంగవరం మండలంలోని గుండుగల్లు, పసుపత్తూరుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్ చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణారెడ్డి, రహింబాషా, హరిబాబు, సర్పంచు రమణ, తహసీల్దార్ జయచంద్ర, ఎంపీడీవో విద్యారమ, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛేర్, నాటికలు, నాటకాలు, కబడ్డీ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కురపల్లెలో విద్యార్థులు జన్మభూమి లోగో ఆకారంగా ఏర్పడ్డారు. కస్తూర్బా విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ పథకాలతో లబ్ధి

సంక్షేమ పథకాల ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతోందని జడ్పీటీసీ రాధమ్మ పేర్కొన్నారు. బైరెడ్డిపల్లె మండలంలోని తీర్థం, గడ్డూరు, ఎం.కొత్తూరులో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్‌గౌడు, ఎంపీడీవో రాజగోపాల్‌రావు, డీటీ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పసుపత్తూరులో ప్రసంగిస్తున్న ఎంపీపీ కృష్ణయ్య



గుండగల్లులో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

సంక్షిప్తం

జన్మభూమి సభల్లో మార్పు

పలమనేరు రూరల్, జనవరి 5 : మండలంలో 6వ తేది కొలమాసనపల్లెలో జరుగనున్న జన్మభూమి సభ 7వ తేదికి మార్పు చేసినట్లు ఎంపీడీవో హర్మన్ తెలిపారు. అలాగే 7వ తేది పెంగరగుంటలో నిర్వహించాల్సిన గ్రామ సభ ఒక రోజు ముందుగా 6వ తేది నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు

బంగారుపాళ్యం, జనవరి 5 : బంగారుపాళ్యం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తవణంపల్లె, ఐరాల, బంగారుపాళ్యం మండలాలకు చెందిన మహిళలకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సీడీపీవో నిర్మల తెలిపారు. 18 నుంచి 35 ఏళ్లలోపు మహిళలు అర్హులన్నారు. ఆసక్తి గల మహిళలు ఐసీడీఎస్ కార్యాలయానికి ఆధార్ కార్డులు తీసుకొచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

మహా సంకల్పం
పుస్తకాల పంపిణీ



బైరెడ్డిపల్లె, జనవరి 5 : కమ్మనపల్లె గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు బైరెడ్డిపల్లెకు చెందిన ఎన్ ఆర్ఐ నాగరాజు వితరణతో అతని సోదరి శాంతకుమారి శుక్రవారం మహాసంకల్పం పుస్తకాలను పంపిణీ చేశారు. పుస్తకాలను అందజేసిన నాగరాజు కుటుంబీకులకు ప్రిన్సిపాల్ సుదర్శనం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

బంగారుపాళ్యం, జనవరి 5 : మండలంలోని కేజీ సత్రం సమీపంలో నెల్లూరు వెళ్తున్న వోల్వో బస్సు మోటర్ సైకిల్‌ను శుక్రవారం ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటర్ సైకిల్‌పై వెళ్తున్న చిత్తూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన జీవన్ ఏసన్ (51), అతని మిత్రుడు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని స్థానికులు వేలూరు సీఎంసీకి తరలించారు. వోల్వో బస్సును చిత్తూరు బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు ఆపి బస్సును బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో రెండు గంటల పాటు ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం మరొక వోల్వో బస్సులో ప్రయాణీకులను తరలించారు. ఎస్ఐ నెటికంఠయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ ఎ/సి :ఎంసీఏ
వి.వి.మహల్ : ఒక్క క్షణం
మంజునాథ : 2 కంట్రీస్
రంగమహల్ : హలో

జన్మభూమిలో ముగ్గుల పోటీలు

పలమనేరు, జనవరి 5 : స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మున్సిపల్ అధికారులు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గులు, వంట పోటీలను నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీల్లో గీత ప్రథమ స్థానం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి బృందం ద్వితీయస్థానం, జ్యోతి తృతీయస్థానం సాధించారు. వంట పోటీల్లో ప్రసన్నకుమారి ప్రథమస్థానం, గాయత్రి ద్వితీయ స్థానం, జరీనా తృతీయస్థానం సాధించారు.



బాలికోన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

సైన్సు పట్ల అవగాహన పెంపొందించుకోండి

బంగారుపాళ్యం, జనవరి 5 : విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఎంఈవో నాగేశ్వరరావు కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్సు మేళాలో తాము స్వయంగా తయారు చేసిన నమూనాలను ఎంఈవో, హెచ్ఎం విజయకుమారితో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయ్యాలని కోరారు. అభివృద్ధిలో సైన్సు ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో, హెచ్‌ఎం

ఘనంగా చక్రపూజ



పలమనేరు, జనవరి 5 : స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం ఆర్యవైశ్య పీఠం సంస్థాన్ హాళదీపురం శాంతాశ్రమ మఠానికి చెందిన వామనాశ్రమ మహాస్వామిజీచే చక్రపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి చక్రపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం ప్రారంభం



పలమనేరు, జనవరి 5 : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు దాతలు సమకూర్చిన నీటి శుద్ధి యంత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు ప్రారంభించారు. కార్యక్రమంలో దాతలు శ్రీపురం సీతారామయ్య, అబ్బూరి తాతయ్యనాయుడు, విశ్రాంత ఎస్ఐలు నరసింహులు, దేవరాజులు, గిరిధర్, హెచ్‌ఎం రుక్మిణమ్మ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల నిరసన



కుప్పం, జనవరి 5 : ఎమ్మార్పీఎస్ నేతలు కుప్పంలో మూతికి గుడ్డకట్టుకుని శుక్రవారం వినూత్న నిరసన చేపట్టారు. మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. మందకృష్ణ మాదిగను విడుదల చేయకుంటే ఉద్యమాలు చేప డుతామన్నారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, సుమిత్ర, కామక్షి, మంజుభార్గవి, మంగమ్మ, పద్మ, నాగలక్ష్మీ, రమేష్, వెంకటేశ్ , నరసింహులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కర్లగట్టలో గర్భిణీలకు సీమంతం చేస్తున్న దృశ్యం

శాంతిపురం/కుప్పం రూరల్, జనవరి 5 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఎంఎస్ చైర్మన్ శ్యామరాజు, కుప్పం టీడీపీ ఇన్ చార్జి మునిరత్నం అన్నారు. శుక్ర వారం మొరసనపల్లె, కర్లగట్ట, కడపల్లెల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. బీఎం గొల్లపల్లెలో అంగన్ వాడీ భవనాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు. మొరసనపల్లెలో ఎమ్మెల్సీ కిరీటాన్ని ధరించి అందరిని నవ్వింపజేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశా రు. కర్లగట్టలో 38 మంది గర్భిణీలకు సీమం తం నిర్వహించి పట్టువస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వెంకటమ్మ, మణి, రుద్రప్ప, జయంతి, పురుషోత్తం, ఎంపీ టీసీలు లక్ష్మీ, గోవిందప్ప, రాణెమ్మ, వసంత మ్మ, కోళ్ళ వెంకటేశ్ , ఎంపీపీ పుష్ప, జడ్పీటీసీ శకుంతల, వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, సీఎం పీఏ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పం మండలంలో ...

కుప్పం మండలంలోని చెక్కునత్తం, మంకల దొడ్డి, వానగుట్టనల్లెల్లో జన్మభూమి కార్యక్ర మం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ సాంబశివం, జడ్పీటీసీ రాజ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు చౌడప్ప, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్రశేఖర్, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ మునినారాయణ, డాక్టర్ వెంక టేశ్ , ఏరియా ఇన్ చార్జి ప్రేమ్‌కుమార్, గోపినాథ్, శాంతరాం, వైస్ ఎంపీపీ శ్రీనివా సులు, నాను, సతీష్, చలపతి, రెస్కో డైరెక్టర్ వెంకటేశ్ , రవిచంద్రబాబు, విభూషణ్, ఆర్ శ్రీనివాసులు, తోటషణ్ముగం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

గుడుపల్లె, జనవరి 5 : గుడుపల్లె మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవే శానికి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవా లని ప్రిన్సిపాల్ శ్రీదేవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

మందకృష్ణ అరెస్టుపై నేతల ఆందోళన

రామకుప్పం, జనవరి 5 : ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగను అరెస్టు చేయ డాన్ని నిరసిస్తూ శుక్రవారం రామ కుప్పంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఆం దోళన చేశారు. పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించారు. నేతలు మాట్లా డుతూ వర్గీకరణ సాధించే వరకు ఉద్య మాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో నేతలు వెంకటేశ్ , దేవరాజు, రాహుల్, రమేష్, రవిబాబు, రాజ్‌కుమా ర్, రవీంద్ర, రత్నమ్మ, పాపమ్మ, బాబు, రాముడు, కేశవప్ప పాల్గొన్నారు.

ఘనంగా పరమహంస యోగానంద జయంతి



శాంతిపురం, జనవరి 5 : కూతేగానిపల్లె సమీపంలోని పరమహంస యోగానంద విద్యాలయంలో శుక్రవారం పరమహంస యోగానంద జయంతి నిర్వహించారు. పరమహంస చిత్రపటానికి పూజలు చేసి కీర్తనలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆజాద్ పాల్గొన్నారు.

సంక్రాంతి కానుక పంపిణీ

రామకుప్పం, జనవరి 5 : మండల పరిధి కంచిదాసనపల్లెలో లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకల్ని పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గంట్లప్ప గౌడు, సర్పంచ్ రమేష్, టీడీపీ నేతలు ఆనందరెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జన్మభూమిలో ఎంపీపీ నిలదీత



గుడుపల్లె, జనవరి 5 : గ్రామ సమస్యలను పరిష్క రించమని ప్రతి ఏటా జన్మభూమిలో అర్జీలిస్తున్నా పరిష్కరించలేదని ప్రజలు ఎంపీపీని నిలదీశారు. యామిగానిపల్లె, కుప్పి గానిపల్లె పంచాయతీల్లో జన్మభూమి సభ శుక్ర వారం జరిగింది. ప్రభుత్వ పథకాల గురించి ఎంపీపీ మునిరాజు వివరి స్తున్న సమయంలో ప్రజలు అడ్డుకుని పథకాల గురించి తమకు తెలుసని, మా సమస్యలు పరిష్కరించాలని నిలదీశారు. యామిగానిపల్లెలో ద్రావిడ విశ్వవిద్యాలయం నెలకొల్పినప్పుడు తమ భూములు ఇచ్చినా ఇంత వరకు ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదని వాపోయారు. ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు లో అవకతవకలు జరిగాయన్నారు. సింగిల్ విండో చైర్మన్ చిన్నప్ప, నాయకులు బేటప్ప, బాబురావు, హేమంబర్‌గౌడ్, బాబు, అరుణాచలం పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

శాంతిపురం, జనవరి 5 : స్థానిక ఎమార్సీ భవనంలో శుక్రవారం ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను వైస్ ఎంపీపీ ఉదయకుమార్ ఆవిష్కరించారు. ఏపీటీ ఎఫ్ నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంలో ఏపీ టీఎఫ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటరమణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, ధనుంజయ, నాగరాజు, రాధకృష్ణ, ఆనంద్, చంద్రశేఖర్‌నాయుడు, రామకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపు శాంతిపురంలో 5కే రన్

శాంతిపురం, జనవరి 5 : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం శాంతిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉదయం 6 గంటలకు 5కే రన్ కార్యక్రమం ప్రారంభమౌతుందని శెట్టిపల్లె ఉన్నత పాఠశాల పీఈటీ మురళీధర్ తెలిపారు. 5కే రన్ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరౌతారన్నారు. 5కే రన్ లో పాల్గొనే వారు 9502074146, 8555840360 నెంబర్లను సంప్రదించాలన్నారు.

జాబ్‌మేళాలో 19 మంది ఎంపిక

వి.కోట, జనవరి 5 : స్థానిక స్త్రీశక్తి భవన్‌లో డీఆర్‌డీఏ, అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. సుమారు 58 మంది హాజరుకాగా 19 మందిని ఎంపిక చేసినట్లు హెచ్‌ఆర్ ఇన్‌ఛార్జ్ ఆర్‌ఆర్‌రెడ్డి తెలిపారు. కుప్పం, రామకుప్పం, శాంతిపురం, వి.కోటల్లో నూతనంగా ఏర్పాటు చేయ నున్న అపోలో ఫార్మసీలలో వీరికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మెన్ రామచంద్రనాయుడు, డీఆర్‌డీఏ పీవో అరుణకుమారి, ఎంపీడీవో బాలాజీ పాల్గొన్నారు.

జన్మభూమితోనే సమస్యల పరిష్కారం



సంక్రాంతి సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సులోచన

వి.కోట, జనవరి5 : గ్రామీణ సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలను నిర్వ హించనున్నట్లు ఎంపీపీ సులోచన అన్నారు. వి.కోట మండల పరిధి లోని కుంభార్లపల్లి, బైరుపల్లి పంచా యతీల్లో జన్మభూమి సభలను జరి పారు. విద్యాద్వారానే పిల్లలకు వికాసం ఉంటుందని ఎంఈవో చంద్రశేఖర్ అన్నారు. రానున్న విద్యాసంవత్సరం నుంచి 36 బడుల్లో ఆంగ్లమాధ్యమం ప్రారంభి స్తున్నట్లు వివరించారు. గెస్తింప ల్లిలో నూతనంగా ఏర్పాటైన చౌకదు కాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుభానీ, ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, ఏడీ ఎంపీపీ సులో చన, జడ్పీటీసీ నాగవేణి, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ రామ చంద్రనాయుడు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు రంగనాథ్, సోము, సర్పంచులు గోవిందప్ప, తిప్పాచ్చారి, ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ సుబ్రమణ్యం, ఏఈలు రవి, రెడ్డెప్ప, వైద్యాధికారి మురళీకృష్ణా అన్ని శాఖల అధికారులు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి



సింగసముద్రంలో మాట్లాడుతున్న హర్షవర్ధన్

రామకుప్పం, జనవరి 5 : రాష్ట్రంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని వెనక బడిన తరగతుల సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ హర్షవర్ధన్ పేర్కొన్నారు. మండల పరిధి సింగ సముద్రం, మణీంద్రంలో జరిగిన జన్మభూమి సభల్లో మాట్లాడు తూ మూడున్నర ఏళ్లల్లో ప్రభు త్వం రాష్ట్రంలో బీసీలకు సుమారు 300 కోట్లు రుణ సదుపాయం కల్పించిందన్నారు. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ మునిరత్నం, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయ రెడ్డి, జడ్పీటీసీ మునస్వామి, సర్పంచ్ లు సుజాతమ్మ, పాలనాగ రాజు, రఫీ, ఎంపీటీసీలు కనకమ్మ, శ్రీరాములరెడ్డి, రెస్కో, ఏఎంసీ వైస్ చైర్మన్లు బాలాజీనాయక్, గంట్లప్పగౌడు, నేతలు శ్రీనివాసుల రెడ్డి, రవి, గంట్లరెడ్డి, కామరాజ్‌నాయక్, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి




రామకుప్పం, జనవరి 5 : మండలం లోని సింగసముద్రంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జలపతి అనే రైతు ఇంటి వద్ద గొర్రెల దొడ్డిపై కుక్కలు దాడి చేశాయి. ఆరు గొర్రెలను చంపి, తిన్నతంగా తిన్నాయి. ఈ ఘటనలో తనకు రూ. 40 వేలు నష్టం కల్గిందని బాధితుడు అధికారులకు వినతిపత్రం అందించాడు.

పలమనేరు డిపోను సందర్శించిన ఆర్టీసీ సీటీఎం

పలమనేరు జనవరి 5 : చిత్తూరు డివిజన్ సీటీ ఎం రాము శుక్రవారం పలమనేరు ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈయన పలమనేరు డిపో మేనేజర్‌గా గతంలో ఐదేళ్ల పాటు పని చేశారు. బదిలీపై వెళ్లి రంగారెడ్డి జిల్లా వెళ్లి మళ్లీ చిత్తూరు డివిజన్ సీటీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఏడు డిపోలకు అధికారిగా ఉన్న ఆయన శుక్రవారం పలమనేరు డిపోకు వచ్చారు. ఈ సంద ర్భంగా రాముకు డిపో మేనేజర్ రామకృష్ణ, ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది స్వాగతం పలికారు.

దినఫలాలు




అదృష్టసంఖ్యలు : 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.




కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

స్పోర్ట్స్ కోటాలో తపాలా పోస్టులకు
దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (యశోదనగర్), జనవరి 5: తపాలా శాఖ ఏపీ సర్కిల్‌లో పోస్టల్ అసిస్టెంట్/సార్టింగ్ అసిస్టెంట్, పోస్టల్ అసిస్టెంట్ (సీవో/ఆర్‌వో), పోస్ట్‌మాన్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) పోస్టులను స్పోర్ట్స్ కోటా కింద నియామకానికి నోటిఫికేషన్ విడుదలైందని తిరుపతి డివిజన్ తపాలా సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 'ఇండియాపోస్ట్.జీవోవీ.ఇన్, ఏపీపోస్ట్.ఇన్' వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు ఫారమ్, ఇతర వివరాలు పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను పూర్తి చేసి 'ది చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (రిక్రూట్‌మెంట్ సెక్షన్), ఆంధ్రప్రదేశ్ సర్కిల్, కృష్ణలంక, విజయవాడ- 520 013 చిరునామాకు ఈనెల 30వ తేదీలోపు స్పీడ్ పోస్ట్‌లో కాని రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపించాలని తెలిపారు.

రుయా బడ్జెట్ జాప్యంపై
డీఎంఈ సీరియస్

తిరుపతి (వైద్యం)జనవరి5 : రుయా ఆస్పత్రి ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి ఫైలు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖకు సకాలంలో చేరకపోవడంపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) సీరియస్ అయినట్టు తెలిసింది. 2018 సంవత్సర బడ్జెట్ రుయాకి అవసరంలేదా? అని అధికారులపై డీఎంఈ అక్షింతలు వేసినట్టు సమాచారం. వాస్తవానికి 2018 బడ్జెట్ ఫైలు గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్‌లోపు పంపాల్సివుంది. అయితే రుయా సూపరింటెండెంట్, అసిస్టెంట్ డైరెక్టర్ మధ్య సమన్వయం లేకపోవడం వల్లే జాప్యానికి కారణంగా తెలుస్తోంది. ఏడీ చేయాల్సిన పనితో తనకేమి సంబంధం అని సూపరింటెండెంట్ అంటున్నట్టు సమాచారం.

23న అమ్మవారి ఆలయంలో
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి (టీటీడీ), జనవరి 5: రథసప్తమి సందర్భంగా తిరుచానూరు పద్మావతీ అమ్మవారి ఆలయంలో ఈనెల 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తామని ఆలయ డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి తెలిపారు. పరిమళాల మిశ్రమంతోఆలయం సంప్రోక్షణ చేసిన అనంతరం సర్వదర్శనం ఉంటుందన్నారు. 24న రథసప్తమి సందర్భంగా ఏడు వాహనాల్లో అమ్మవారు ఊరేగుతారన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి 10గ్రాముల ధర	బంగారు	రూ.30,520
22 క్యారెట్ల ఆర్నమెంటు గ్రాము ధర	బంగారు	రూ.2,818
రిటైల్ వెండి గ్రాము ధర		రూ.42.00


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	445.00
గరిష్ఠం	480.30
సగటు	430.13

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	5.00
గరిష్ఠం	7.40
రెండో రకం	
కనిష్ఠం	2.00
గరిష్ఠం	4.80



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	: 398.00
చెన్నై	: 405.00

రేపే ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు

తిరుపతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా ముగ్గుల పోటీలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఆదివారం తిరుపతి, చిత్తూరు, మదనపల్లె పట్టణాల్లో ముగ్గుల పోటీలు జరగనున్నాయి. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గులపోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందుల సౌజన్యంతో పై మూడు కేంద్రాల్లో ముగ్గుల పోటీలు జరగనున్నాయి. తిరుపతి నగరంలోని ఇందిరా మైదానం(తుడా మైదానం), చిత్తూరులో బృందావన్ స్కూల్ (సంతపేట రోడ్డు, నాగాలమ్మగుడి దగ్గర), మదనపల్లెలో జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పోటీలు ఉంటాయి.

ఈ పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ఉదయం 9 గంటలకే ఆయా మైదానాలకు చేరుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలి. పోటీలు జరిగే ప్రతి కేంద్రంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉం టాయి. ఈ మూడు కేంద్రాల్లో ప్రథమ బహుమతి పొందిన వారి నుంచి ఒకరిని జిల్లా విజేతగా ఎంపిక చేస్తారు. జిల్లా విజేతగా ఎంపికైన వారు 10వ తేదిన విజయవాడలో జరిగే ఫైనల్ పోటీలో పాల్గొనాల్సి ఉంటుంది. తిరుపతిలో జరిగే పోటీలకు చేజర్ల ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఇంద్రకుమార్ రాజు, చిత్తూరులో జరిగే పోటీలకు బృందావన్ స్కూల్ యాజమాన్యం, మదనపల్లెలో జరిగే పోటీలకు శివ హోంనీడ్స్ యాజమాన్యం లోకల్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు.

మదనపల్లె గణిత ఉపాధ్యాయుడికి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న చంద్రశేఖర్

మదనపల్లె టౌన్, జనవరి 5: మదనపల్లెకు చెందిన గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర మంత్రి నారాయణ, నెల్లూరు డీఈవో శామ్యూల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈనెల 3 నుంచి ఐదో తేది వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో ఉపాధ్యాయ విభాగంలో చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆయన ప్రదర్శించిన అనలైటికల్ జామెట్రీ బోర్డు అనే అంశం ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో ఆయన ఈనెల 7 నుంచి 11 వరకు సికింద్రాబాద్‌లోని సెయిం ట్ పాట్రన్ హైస్కూల్లో జరిగే సౌత్ ఇండియా స్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను సహచర జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సబ్సిడీ వాహన యూనిట్ల మంజూరుకు ఇంటర్వ్యూలు



అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

చిత్తూరు, జనవరి 5: సబ్సిడీ వాహన యూనిట్ల మంజూరుకు శుక్రవారం ఎస్సీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక డీఆర్‌డీఏ మీటింగ్‌హాలులో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి మాట్లాడుతూ.. రూ.లక్ష నుంచి రూ.5లక్షల లోపున్న వాహన యూనిట్లకు 50 శాతం, రూ.5 లక్షల పైబడిన యూనిట్లకు 35 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కాగా, బాబ్ క్యాట్ వాహన యూనిట్ ఒక్కటి మంజూరు కాగా, 15 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 28 ట్రాక్టర్లు, 365 ఎలక్ట్రికల్ ఆటో యూనిట్లకు ఒకరే హాజరయ్యారు. డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఏఈవో ప్రభాకర్‌నాయుడు, ఏఎంవీఐ నరసింహులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా పళని



నూతన కార్యవరం

చిత్తూరు అర్బన్, జనవరి 5: జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ శుక్రవారం ఏర్పాటైంది. స్థానిక బాపు బాలభవన్‌లో జరిగిన ఎన్నికలను జిల్లా మాజీ సైనిక సంక్షేమాధికారి కె.ఎం.వెంకటరాజు పర్యవేక్షించారు. గౌరవాధ్యక్షుడిగా కె.ఎం.వెంకటరాజు, అధ్యక్షుడిగా కె.పళణి, ప్రధాన కార్యదర్శిగా కె.సిద్ధయ్య, ఉపాధ్యక్షులుగా జయానందన్, భాస్కరరాజు, శ్రీరాములు, కోశాధికారిగా కృష్ణమూర్తి, మహిళా విభాగం సలహాదారుగా భారతి, కార్యదర్శులుగా కరుణాకర్, గోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అశ్వర్థనారాయణ, వీరారెడ్డిను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. చిత్తూరులో ఆర్మీ క్యాంటీన్, కమ్యూనిటీ భవన నిర్మాణం, డిఫెన్స్ కాలనీల ఏర్పాటుకు కృషి చేయడానికి తీర్మానించారు.

మాతాశిశు మరణాల అడ్డుకట్టకు త్రిసభ్య కమిటీ

▸▸ హైరిస్క్ గర్భిణుల ప్రసవానికి ప్రత్యేక సెల్ ▸▸ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ప్రణాళికలు

చిత్తూరు క్రైం, జనవరి 5: మాతాశిశు మరణాల అడ్డుకట్టకు జిల్లా వైద్యశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకు అనుగుణంగా త్రిసభ్య కమిటీని నియమించనుంది. పీహెచ్‌సీలు సహా జిల్లాలో ఎక్కడా తల్లీబిడ్డల మరణాలు జరగరాదన్న ఉద్దేశంతో పటిష్ఠ ప్రణాళికలు తయారు చేస్తోంది. గత ఏడాది మాతాశిశు మరణాల సంఖ్య పెరగడంపై ప్రభు త్వం సీరియస్ అయింది. దీంతో ప్రసవ సమయంలో మరణాలను కట్టడి చేయాలంటూ కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. ఈ మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఏపీవీవీపీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి, డీసీహెచ్‌ఎస్ సరళ, రుయాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ నాయక్ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. గ్రామాలు, పీహెచ్‌సీలు, ఆస్పత్రులను ఆశ్రయించిన గర్భవతులకు ప్రసవం కష్టమైతే ఈ కమిటీకి సమాచారం అందజేయాలి. దీంతో బాధితులకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపడతారు. గర్భవతుల కండిషన్, రక్తం అవసరం, గైకాలజిస్ట్ సేవలు తదితర అంశాలపై దృష్టి సారిస్తారు. అవసరమైతే రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసి సమీప ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్పత్రిలకు తరలించి తల్లీబిడ్డలను కాపాడనున్నారు. హైరిస్క్ గర్భవతుల ప్రసవం, వైద్య సేవలకుగాను త్వరలో ప్రత్యేకసెల్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సెల్‌కు అందే కాల్స్ వివరాలను సంబంధిత సిబ్బంది త్రిసభ్య కమిటీ సభ్యులకు అందజేస్తారు. ఈ సమాచారం ఆధారంగా గర్భవతులను ఏ ఆస్పత్రులకు తరలించారో తెలుసుకుని అక్కడి వైద్యాధికారులను అప్రమత్తం చేస్తారు.



స్వర్ణముఖి రివర్ కారిడార్

చంద్రగిరి నుంచి శ్రీకాళహస్తి వరకు 45 కిలోమీటర్ల పరిధిలో స్వర్ణముఖి నదిని ఆనుకుని ఉన్న ఏడు ఆలయాలతో 'స్వర్ణముఖీ రివర్ కారిడార్' ఏర్పాటు కానుంది. సెవన్ టెంపుల్ రివర్ కారిడార్‌గా దీన్ని అభివృద్ధి చేయనున్నారు. నది వెంబడి రోడ్డు వేయడం, వంద అడుగల పరిధిలో నదిని ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని గ్రీన్‌బెల్ట్ ఏరియాగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టారు.

పెరామీటర్ రోడ్ కనెక్టీవిటీ

రంగంపేట, ఐతేపల్లె, చంద్రగిరి, సి.రామాపురం, వడమాలపేట, ముసలిపేడు, కైలాసగిరి రిజర్వాయర్, శ్రీకాళహస్తి.. వెంకటగిరి, కడప హైవే దాకా 82 కిలోమీటర్ల మేరకు పెరామీటర్ రోడ్ ఏర్పాటు కానుంది. తుడా పరిధిలో ఉన్న 150 అడుగుల రోడ్లన్నింటినీ 200 అడుగుల మేరకు విస్తరించేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది.



న్యూ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌గా రేణిగుంట



రేణిగుంటను ఎకనమిక్ కోర్ ఏరియాగా అభివృద్ధి కానుంది. సుమారు 117 కిలోమీటర్ల మేరకు ఔటర్ రింగ్‌రోడ్ రానుంది. ఇందులో 58 కిలోమీటర్ల మేరకు నూతన రోడ్ల నిర్మాణం జరగనుంది. అంతర్జాతీయ విమానాశ్రయమున్న ఈ ప్రాంతం రైల్వేలు, బిజినెస్, టూరిజం, పరిశ్రమలకు కేంద్రంగా మారనుంది. తిరుపతి తర్వాత ఆ స్థాయిలో కొత్త వ్యాపార కేంద్రంగా మార్చే వీలుంది.

లేక్స్ ఆఫ్ సిటీ



దశల వారీగా లేక్స్ సిటీగా తిరుపతి అభివృద్ధి కానుంది. తొలుత 20 లేక్స్, తర్వాత 22, ఆ తర్వాత 58.. ఇలా 100 లేక్స్‌తో నిర్మించాలని భావిస్తోంది. భవిష్యత్‌లో 600కుపైగా లేక్స్‌ను కలిపే అంశాన్ని పరిశీలిస్తోంది. ఇందులో లేక్స్ ఏరియా 50 చదరపు కిలోమీటర్లు.

రోడ్డు అనుసంధానం

తిరుపతిలోని లీలామహల్- కరకంబాడి రోడ్డును కొర్లగుంట వెనుక భాగం నుంచి.. తిరుపతి- రేణిగుంట రోడ్డు అనుసంధానం కానున్నాయి. ఇదే రోడ్డును ఎంఎస్ సుబ్బులక్ష్మి విగ్రహం వరకు 60 అడుగుల వెడల్పుతో అనుసంధానం చేస్తూ ఓ రోడ్డు నిర్మితం కానుంది. టీఎంసీ, డీబీఆర్ ఆస్పత్రులను ఆనుకుంటూ తిరుమల బైపాస్ రోడ్డును అనుసంధానం చేస్తూ.. 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయి.



ఇదీ తుడా మాస్టర్ ప్లాన్

- ముసాయిదాకు నోటిఫికేషన్ జారీ
- ఐదో తేదీ దాకా అభ్యంతరాల స్వీకరణకు గడవు

తిరుపతి నగరం, జనవరి 5: మాస్టర్ ప్లాన్ ముసాయిదా 2018- 2035కు తుడా నోటిఫికేషన్ జారీ చేసింది. తుడా వైస్ చైర్మన్ హరికిరణ్,కార్యదర్శి మాధవీలతతో కలిసి చైర్మన్ జి.నరసింహయాదవ్ శుక్రవారం సాయంత్రం తిరుపతిలోని కార్యాలయంలో నోటిఫికేషX విడుదల చేశారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్టు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు తుడా, తిరుపతి కార్పొరేషన్, పుత్తూరు మున్సిపల్ కార్యాలయాల్లో ముసాయిదాను ప్రచురిస్తామని ఉపాధ్యక్షుడు హరికిరణ్ వెల్లడించారు. ప్రత్యేక డెస్క్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా తుడా ప్రతినిధులతో పాటు, ప్లాన్ రూపొందించిన లీ అసోసియేట్స్ సౌతX ఏషియన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారన్నారు. ఫిబ్రవరి 5వ తేది వరకు (31 రోజుల పాటు) ఆఫీసు పనివేళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ అభ్యంతరాలను, సలహాలు, సూచనలను ఇవ్వొచ్చన్నారు. ఆ తర్వాత తుది మాస్టర్ ప్లాX కు ఆమోద ముద్ర పడిన క్షణం నుంచే అమల్లోకి వస్తుందన్నారు. నివాస ప్రాంతాలను తప్పిస్తూ మాస్టర్ ప్లాన్‌ను తయారు చేశామని వివరించారు. అయినాసరే, బాధిత ప్రజలుంటే వారి పేరు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్, మెయిల్ అడ్రస్ తెలియజేస్తూ తమకు ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. బాధితేతరులు చేసే ఫిర్యాదులను సూచన లగానే పరిగణిస్తామని స్పష్టంచేశారు. అభ్యంతరాలను, సూచనలు, సలహాలను అవసరమైన మేరకు పాటిస్తామని లేదా తిరస్కరించే అవకాశాలు ఉంటాయన్నారు. భూసేకరణ ప్రక్రియలో నష్టపోకుండా తుడా చరిత్రలో తొలిసారిగా ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెంట్ రైట్ (టీడీఆర్) బాండ్ విధానాన్ని అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ బాండు ఇవ్వడానికి ఇబ్బందులుంటే భూవిలువ మేరకు పరిహారం చెల్లించడం మినహా.. కోల్పోయిన భూమికి బదులుగా మరోచోట భూమిచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. తుడా డాట్‌ఇన్ వెబ్‌సైట్‌లోనూ మాస్టర్ ప్లాన్ ముసాయిదాను పెడుతున్నట్టు చెప్పారు. దీన్ని జూమ్ ఇన్, జూమ్ అవుట్ చేసుకునే వెసులుబాటు ఉంది కానీ డౌX లోడ్ చేయడం కుదరదన్నారు. మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో మోసంతో మార్పులు చేర్పులు చేయడానికి వీల్లేకుండా నియంత్రించడానికే ఈ జాగ్రత్తలను పాటించినట్టు చెప్పారు. తిరుమల సహా టీటీడీ ఆలయాలు, శ్రీకాళహస్తి ఆలయాలకు సొంత మాస్టర్ ప్లాన్‌లున్నా తుడా సహకరిస్తోందన్నారు. 2035 నాటి అవసరాలకు తగ్గట్టు రూ.25 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రతిపాదించిందన్నారు. నిధుల లభ్యత, అవసరాలను బట్టి ఒక్కొక్కటిగా పూర్తి కావచ్చన్నారు.కార్యక్రమంలో తుడా డైరెక్టర్లు బాలకృష్ణమూర్తి, ధనంజయ నాయుడు, రామస్వామి, లీ అసోసియేషన్ ప్రతినిధి అవధాని తదితరులు పాల్గొన్నారు.



డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్‌పై మీడియాకు వివరిస్తున్న తుడా వీసీ హరికిరణ్, చైర్మX నరసింహయాదవ్

పరిహారంగా టీడీఆర్ బాండ్ల జారీ

భూసేకరణ వల్ల నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వడం తొలినుంచీ అమల్లో ఉన్నదే. దీంతోపాటు ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్ బాండ్లను జారీ చేయాలని తుడా నిర్ణయించింది. విశాఖ, విజయవాడ ఇతర ప్రాంతాల్లో ఈ విధానం అమల్లో ఉంది. ఉదాహరణకు ఓ రోడ్డు విస్తరణ లేదా కొత్త రోడ్డు నిర్మాణం వల్ల ఓ వ్యక్తి 1000 చదరపు అడుగల మేరకు తన సొంత స్థలాన్ని కోల్పోయాడని అనుకుందాం. అతడు కోరుకుంటే ఆ విలువ మేరకు పరిహారాన్ని చెల్లించడం మొదటి అంశం. ఒకవేళ దానితో తృప్తి చెందక పోతే 1000 చదరపు అడుగుల విలువ మేరకు టీడీఆర్ బాండు పొందవచ్చు. అవసరమైతే సదరు వ్యక్తికి కోల్పోయిన దానికంటే రెండు రెట్లు.. అంటే 2000 చదరపు అడుగల విలువ మేరకు టీడీఆర్ బాండ్‌ను ఇచ్చేలా తుడా ప్రతిపాదిస్తుంది. టీడీఆర్ బాండ్‌ను సొంతంగా సద్వినియోగం చేసుకోవడం, లేదా ఇతర బిల్డర్లకు విక్రయించుకోవడానికీ ఆ వ్యక్తికి హక్కు లభిస్తుందన్న మాట. దీన్ని అడ్డుపెట్టుకుని సదరు బిల్డర్ తుడా అనుమతి పొందిన దానికి మించి...2000 చదరపు అడుగల మేర భవన నిర్మాణం చేసుకోవచ్చు. అందులోని ఫ్లాట్లను విక్రయించడం ద్వారా తిరిగి రాబట్టుకోవచ్చు. లేదంటే ఒక చోట భూమిని కోల్పోయిన వ్యక్తికే మరో ప్రాంతంలో స్థలం ఉంటే...అందులో సొంతంగా తుడా అనుమతి పొందిన దానికంటే భవనాలను నిర్మించుకునే వెసులుబాటు లభిస్తుంది. ఇందుకోసం తుడాకు ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. తిరుపతిలో స్థల వివాదం వంటి కారణాలతో నారాయణపురం, పార్వతీపురం వంటి ఆరేడు చోట్ల రోడ్లు, డ్రైన్లు నిర్మించలేని పరిస్థితి. టీడీఆర్ బాండ్‌ను జారీ చేయడం ద్వారా ఈ ప్రాంతాల్లో స్థల సేకరణకు ఇబ్బంది ఉండదని తుడా భావిస్తోంది.

సీఎం ఆలోచనల మేరకే ప్లాన్

సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగానే మాస్టర్ ప్లాన్ అండ్ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ ఫర్ తుడా రీజన్‌ను రూపొందించాం. ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా, పారదర్శకంగా యంత్రాంగం దీన్ని తయారు చేసింది. వరల్డ్ క్లాస్ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు రైల్వే యంత్రాంగం సానుకూలత తెలిపింది. రాయలచెరువు మార్గంలో అండర్ బ్రిడ్జిని, పద్మావతి అతిథి గృహం వద్ద ఫ్లైఓవర్‌ను నిర్మించేందుకు అంగీకరించారు. కపిలతీర్థం, మాల్వాడిగుండం జలపాతాల నీటిని సద్వినియోగం చేసుకునేలా రిజర్వాయర్‌కు మళ్లిస్తూ, కాలువ నిర్మించి, కాలువ గట్లను వాకింగ్ ట్రాక్‌గా మారుస్తాం.

- నరసింహ యాదవ్, తుడా చైర్మన్

ఇవీ తుడా ప్రాజెక్టులు

- తుడా పరిధిలో ప్రస్తుత రోడ్లు 1501.4 కిలోమీటర్లు. పాతX వేస్‌తో కలిపి తిరుమల మెట్టు దారులతో సహా 3,398.5 కిలోమీటర్లు. తాజా ప్రతిపాదిత రోడ్లు 1155.4 కిలోమీటర్లు. ఇదివరకే అందుబాటులో ఉంటూ విస్తరించాల్సినవి 548.7 కిలోమీటర్లు. కొత్తగా వేసేందుకు ప్రతిపాదించిన రోడ్లు 606.7 కిలోమీటర్లు. మొత్తంగా రోడ్ నెట్ వర్క్ కింద 224 శాతానికి పెరగనుంది.
- ప్రస్తుత జనాభా 9.8 లక్షల మంది. 3.6 లక్షల మంది ఉద్యోగులు. 2035 నాటికి అంచనా జనాభా 25.8 లక్షలు. ఉద్యోగులు 9.6 లక్షలు. ఈ లెక్కన సుమారు పది లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. జనాభా పెరుగుదల 266 శాతం, ఎంప్లాయిమెంట్ శాతం 291 పెరగనుందని అంచనా.
- తుడా పరిధిలో ఏడు ప్రాంతాలు ప్రత్యేకంగా అభివృద్ధి కానున్నాయి. ఇందులో చంద్రగిరిని ఇన్‌స్టిట్యూషన్ అండ్ కల్చరల్ హబ్‌గా, తిరుపతిని నాలెడ్జ్ అండ్ ఎగ్జిస్టింగ్ సీబీడీ నోడ్‌గా, శ్రీకాళహస్తిని పిలిగ్రిమైజ్ నోడ్‌గా, ఏర్పేడు-శ్రీకాళహస్తిని ఇండస్ట్రియల్ అండ్ క్లీన్ సిటీగా, రేణిగుంటను సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌గా, గాజులమండ్యంను ఇండస్ట్రియల్ లాజిస్టిక్ హబ్‌గా, పుత్తూరును మైక్రోస్మాల్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నారు.
- వైకుంఠమాల రోడ్డు 68.2 కిలోమీటర్లు కాగా, ఇందులో 39 కిలోమీటర్లు విస్తరించాల్సి ఉంది. మరో 29.2 కిలోమీటర్లు దాకా కొత్త రోడ్డు వేయాలి.
- తిరుపతి రైల్వేస్టేషన్ వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా అభివృద్ధి కానుంది. ఇందులో భాగంగా మెయిన్, వెస్ట్, రేణిగుంట రైల్వేస్టేషన్ల విస్తరణ పనులు జరగనున్నాయి.
- బస్ రాపిడ్ ట్రాన్‌సిట్ స్టేషన్ల రూట్‌లో 144 కిలోమీటర్ల మేరకు విస్తరించనుండగా, ఇందులో 112 కిలోమీటర్ల దాకా కొత్త రోడ్లు రానున్నాయి. మరో 32.3 కిలోమీటర్ల దాకా విస్తరణ పనులు జరగనున్నాయి. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.2,120 కోట్లు.
- చంద్రగిరి- శ్రీకాళహస్తి మధ్య ఎంఎంటీఎస్ నెట్‌వర్క్ కింద 61.6 కిలోమీటర్ల మేరకు ట్రాక్ నిర్మించనున్నారు. దీని అంచనా వ్యయం రూ.1060 కోట్లు.
- చంద్రగిరి, తిరుపతి, రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, పుత్తూరు ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ నిర్మాణ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.860 కోట్లు.
- మామండూరు, రంగంపేట, కరకంబాడి, వడమాలపేట, ఏర్పేడు, శ్రీకాళహస్తిల్లో ట్రక్ టెర్మినల్స్ ఏర్పాటు కానున్నాయి.
- తిరుమలలో ఔటర్ రింగ్‌రోడ్ నిర్మించాలన్న టీటీడీకి తుడా సహకరించనుంది. ఈ రోడ్డుకు గార్లెండ్.. మాలగా, గోవిందమాలగా నామకరణ చేసే అంశాలు పరిశీలనలో ఉన్నాయి.
- బైపాస్ రోడ్డు దాకా రాయలచెరువు రోడ్డు ప్రస్తుత వెడల్పు 40- 60 అడుగులు కాగా 150కి పెంచనున్నారు.
- నాయుడుపేట- చిత్తూరు 150 అడుగుల బైపాస్ రోడ్డు 200 అడుగుల మేరకు వెడల్పు కానుంది. పెరామీటర్ రోడ్డుకు కొత్త లుక్ రానుంది.
- తిరుపతి రామానుజం సర్కిల్ నుంచి రేణిగుంట బ్రిడ్జ్ దాకా 80 అడుగుల రోడ్డు 150 అడుగులకు విస్తరించనుంది.
- రేణిగుంట విమానాశ్రయం నుంచి కడప మార్గంలో తుడా హద్దు వరకు రోడ్డును 200 అడుగుల మేరకు విస్తరించనున్నారు. 150 అడుగల రోడ్లన్నీ 200 అడుగలకు విస్తరించేలా పనులు జరగనున్నాయి.
- పుత్తూరు చుట్టూ 150 అడుగుల వెడల్పుతో ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం జరగనుంది. ఇంకా 80, 100 అడుగుల రోడ్లు కూడా కొన్ని రానున్నాయి.
- తిరుమల బైపాస్ రోడ్డు 100 నుంచి 150 అడుగులకు విస్తరించనుంది.
- తిరుచానూరులోని ఘంటశాల విగ్రహం నుంచి జడ్పీ హైస్కూల్ పక్కనే పద్మావతి గార్డెన్ దాకా చిన్న బైపాస్ రోడ్‌ను నిర్మించేలా డిజైX చేసింది. ట్రాఫిక్ సమస్యను అధిగమించే క్రమంలో దీనిపై దృష్టి పెట్టింది. సుమారు 100 అడుగుల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరగనుంది.
- తిరుమల, తిరుపతిలో వరదనీటిని సద్వినియోగం చేసుకునేలా బాలాజీ రిజర్వాయర్ నిర్మాణం జరగనుంది. కపిలతీర్థం, మల్లడిగుండం జలపాతాలతో పాటు నగరంలో పడ్డ వరదనీరు వృథాగా సముద్రంలో కలిసిపోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నదే ప్రభుత్వ ఆలోచన.



ఐఏపీ లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి తదితరులు

వృత్తి విద్యాకోర్సులపట్ల

ఆసక్తి కనబరచాలి

'సిద్ధార్థ'లో ఇండస్ట్రీ అకాడమియా పార్టనర్‌షిప్ ప్రారంభోత్సవంలో మంత్రి అమరనాథరెడ్డి

నారాయణవనం, జనవరి 5: ప్రతి విద్యార్థి వృత్తి విద్యా కోర్సులు చదువుతున్నప్పుడే పరిశ్రమలకు ఉపయోగపడే నైపుణ్యాన్ని పెంచుకోవాలని, కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగం సంపాదించవచ్చని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యా సంస్థలు, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ పరిశ్రమల నిపుణులతో భాగస్వామ్యం(ఇండస్ట్రీ-అకాడమియా పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే ఆదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో మరో 50 పరిశ్రమలతో కళాశాలను భాగస్వామ్యం చేసి విద్యార్థులు, అధ్యాపకులకు మంచి ప్లాట్‌ఫాం వేస్తామని, సీఎం ఆశీర్వాదంతో పుత్తూరులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఆదిత్య మాట్లాడుతూ ఐఏపీ ప్రోగ్రాం దేశంలోనే ఎక్కడా లేని విధంగా పరిశ్రమలతో కళాశాలను అనుసంధానం చేయడం మన రాష్ట్రానికే కాకుండా జిల్లాకు పుత్తూరు సిద్ధార్థ కళాశాలకు దక్కడం గర్వకారణమన్నారు. మధ్యాహ్నం ముగింపు సమావేశానికి కలెక్టర్ ప్రద్యుమ్న ముఖ్య అతిథిగా హాజరై ఈ ఇండస్ట్రీ-అకాడమియా పార్టనర్‌షిప్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించడం శుభపరిణామని, దీని వలన 23 సంవత్సరాల వయసు లోపే ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రారంభించి అందరికి ఆదర్శంగా నిలిచిన కళాశాల చైర్మన్ అశోకరాజును అభినందించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఇందిరవేణి, ప్రిన్సిపాళ్లు చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వరరాజు, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఘోస్, 30 పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.





గౌరమ్మ, గంగమ్మ

సల్లంగ సూడాల !



గొబ్బెమ్మలతో పాటలు పాడుతున్న మహిళలు

సంక్రాంతి పండుగ దగ్గర పడుతోంది. గ్రామాల్లో మహిళలు గౌరమ్మ, గంగమ్మల గొబ్బెమ్మలను బుట్టలలో అలంకరించుకుని వాల్మీకిపురం వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ పాటలు పాడుతూ కానుకలు స్వీకరిస్తున్నారు. గొబ్బెమ్మలతో ఇలా పాటలు పాడుతూ ఇల్లిల్లూ తిరగడం తమ పెద్దల కాలం నుంచి వస్తున్న సాంప్రదాయమని ఇది తాము కొనసాగిస్తున్నామన్నారు. వీరు పాడే గొబ్బెమ్మల జానపదాలు ప్రాచీన పదజాలంతో వినసొంపుగా ఉన్నాయి.

- వాల్మీకిపురం



తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ), తిరుపతి

తిరుపతి పట్టణాభివృద్ధి ప్రాంత ముసాయిదా బృహత్ ప్రణాళిక మరియు తిరుపతి, శ్రీకాళహస్తి, తిరుమల ముసాయిదా జోనల్ అభివృద్ధి ప్రణాళికలు - పబ్లిక్ నోటీసు

(ఎ.పి.యమ్.ఆర్.& యు.డి.ఎ. చట్టం 2016, సెక్షన్ - 12 ప్రకారము)

క్రింది షెడ్యూల్‌లో వివరించిన ప్రాంతానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) రూపొందించిన తిరుపతి పట్టణాభివృద్ధి ప్రాంతము ముసాయిదా బృహత్ ప్రణాళిక మరియు తిరుపతి, శ్రీకాళహస్తి, తిరుమల ప్రత్యేక పంచాయితి యొక్క ముసాయిదా జోనల్ అభివృద్ధి ప్రణాళికలు మరియు ముసాయిదా జోనింగ్ & డెవలప్‌మెంట్ ప్రమోషన్ రెగ్యులేషన్స్ ఇందుమూలముగ ప్రచురించడమైనది. సదరు ప్రణాళికలు 'తుడ' వెబ్‌సైట్ (www.tudaap.in) నందు మరియు 'తుడ' కార్యాలయము తిరుపతి, శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయము మరియు పుత్తూరు పురపాలక సంఘ కార్యాలయము పనివేళలలో 30 రోజుల గడువు లోపు అనగా 05-02-2018 సాయంత్రం 5-30 గంటల లోపు పరిశీలించవచ్చును. సదరు ముసాయిదా ప్రణాళికలకు సంబంధించిన **అభ్యంతరములు లేదా సలహాలు** వ్రాతపూర్వకముగా ఉపాధ్యక్షులు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తాతయ్యగుంట, తిరుపతి - 517501 వారికి (లేదా) ఇ-మెయిల్ (vctuda@gmail.com)కు పైన తెలిపిన గడువు తేది / సమయములోగ తెలియజేయవచ్చును. గడువు తేది తరువాత అభ్యంతరములు లేదా సూచనలు స్వీకరించబడవు. సదరు **సలహాలు** తెలియజేయువారు, వ్రాత పూర్వకముగ పైన తెలిపిన చిరునామాకు సదరు వ్యక్తి / సంస్థ పేరు, ఏదైన ఒక ఫోటో గుర్తింపు కార్డు, చిరునామా, మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ తప్పనిసరిగా తెలియజేయవలెను. సదరు **అభ్యంతరాలు** తెలియజేయువారు, వ్రాతపూర్వకముగ పైన తెలిపిన చిరునామాకు సదరు వ్యక్తి / సంస్థ పేరు, ఏదైన ఒక ఫోటో గుర్తింపు కార్డు, చిరునామ, మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్, రిజిష్టర్డ్ భూమి హక్కు పత్రము / పాస్‌బుక్ / 10(1) / అడంగల్ నకలు / ఏదైనా సంబందిత ఇతర పత్రములు మరియు అభ్యంతరమునకు సంబంధించిన స్వయం సంతకంతో కూడిన యఫ్.యమ్.బి. నకలు తప్పని సరిగా జతచేయవలెను.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ బృహత్ ప్రణాళిక పరిధిలోని గ్రామములు (ప్ర.ఉ.సంఖ్య1178 తేది 06-11-1981, పు.పా.శాఖ. మరియు ప్ర.ఉ.సంఖ్య. 520, తేది 29-07-2008 పు.పా.శాఖ ప్రకారము)

చంద్రగిరి మండలం
1. అగరాల
2. ఆరేపల్లి
3. భీమవరం
4. చంద్రగిరి
5. చిన్నరామాపురం
6. చింతగుంట
7. దోర్నకంబాల
8. ఐతేపల్లి
9. కొండ్రెడ్డికండ్రిగ
10. కొటాల
11. మామండూరు
12. మిట్టపాలెం
13. ముంగిలిపట్టుకొత్తపల్లి
14. నాగపట్ల
15. నరసింగాపురం
16. పుల్లయ్యగారిపల్లి
17. రామిరెడ్డిపల్లి
18. రెడ్డివారిపల్లి
19. శానంబట్ల
20. శేషాపురం
21. తొండవాడ

రేణిగుంట మండలం
22. అదుసుపాళెం
23. అమ్మవారిపట్టెడ
24. అనగుంట
25. అన్నసామిపల్లి
26. అత్తూరు
27. బాలుపల్లి
28. ధర్మాపురం కండ్రిగ
29. యలమంద్యం
30. యర్రగుంట
31. యర్రమరెడ్డిపాళెం
32. గాజులమంద్యం
33. జీపాళెం
34. కరకంబాడి
35. కొత్తపాళెం
36. కొట్రమంగళం
37. క్రిష్ణయ్యకాలువ
38. క్రిష్ణాపురం
39. కురుకాలువ
40. మామండూరు
41. మొలగమూడి
42. నల్లపాళెం
43. ఆర్.మల్లవరం
44. రేణిగుంటఅగ్రహారం
45. సంజీవరాయనిపట్టెడ
46. శ్రీనివాసటదాశిపురం
47. సూరప్పకశం
48. తండ్లం
49. తాతయ్యకాలువ
50. తూకివాకం
51. వెదుళ్ళచెరువు
52. వెంకటాపురం

తిరుపతి(రూరల్)మండలం
53. అవిలాల
54. బ్రాహ్మణపట్టు
55. సి.మల్లవరం
56. చెర్లోపల్లి
57. చిగురువాడ ఉత్తరపు కండ్రిగ
58. చిగురువాడ దక్షిణపుకండ్రిగ
59. దామినేడు
60. దుర్గసముద్రం
61. గొల్లపల్లి
62. కాలూరు
63. కొత్తూరు
64. కుంట్రపాకం
65. కూపుచంద్రపేట
66. మల్లంగుంట
67. ముండ్లపూడి
68. నల్లమానికాల్వ
69. పాడి
70. పైడిపల్లి
71. పానకం
72. పాతకాల్వ
73. పేరూరు
74. పుదిపట్ల
75. రామానుజపల్లి
76. తనపల్లి
77. తుమ్మలగుంట
78. తిరుచానూరు
79. వేదాంతపురం
80. వేమూరు
81. యోగిమల్లవరం

తిరుపతి(అర్బన్)మండలం
82. అక్కారంపల్లి
83. చెన్నయగుంట
84. కొంక చెన్నయ్యగుంట
85. మంగళం
86. శెట్టిపల్లి
87. తిమ్మినాయుడుపాళెం
88. తిరుమల
89. తిరుపతి(యస్.యం.ఎ)
90. తిరుపతి(నగరపాలిక)

పుత్తూరు మండలం
91. ఈశ్వరాపురం
92. గొల్లపల్లి
93. కాపేటిమహారాజులఅగ్రహారం
94. నందిమంగళం
95. నేసనూరు
96. పుత్తూరు(అర్బన్)
97. తడుకు
98. తొరూరు
99. వీరప్పరెడ్డిపాలెం

రామచంద్రాపురం మండలం
100. బ్రాహ్మణకాలువ
101. చుట్టుగుంటరామాపురం
102. గంగిరెడ్డిపల్లి
103. కమ్మపల్లి
104. కట్టకిందవెంకటాపురం
105. నడవలూరు
106. నెన్నూరు
107. ప్రసన్నవెంకటేశ్వరపురం
108. రావిళ్ళవారిపల్లి
109. సంజీవరాయపురం
110. శెట్టిపాలెం కాలువ
111. సొరకాయలపాలెం

శ్రీకాళహస్తిమండలం
112. అరవకొత్తూరు
113. బొక్కసంపాళెం
114. చల్లపాళెం
115. చెర్లోపల్లి
116. చెర్లోపల్లివ్యవసాయపు కండ్రిగ
117. చెరుకుపాదు
118. గుంటక్రిందపల్లి
119. కాపుగున్నేరి
120. మద్దిలేడు
121. మర్రిమాకులచేనుకండ్రిగ
122. నారాయణపురం
123. పానగల్లు
124. రాచగున్నేరి
125. శ్రీకాళహస్తి
126. ఊరందూరు

వడమాలపేట మండలం
127. అలిమేలుమంగాపురం
128. అయ్యనగారిపల్లి
129. కె.జి.కండ్రిగ
130. కదిరిమంగళం
131. కల్లూరు
132. కాయం
133. పచ్చికాలువ
134. పాదిరేడు
135. పాదిరేడుఅరణ్యం
136. పత్తిపుత్తూరు
137. పూడి
138. రామసముద్రం
139. ఎస్.వి.పురం
140. సీతమ్మఅగ్రహారం
141. శ్రీబొమ్మరాజుపురం
142. టి.సి. అగ్రహారం
143. తట్నేరి
144. తిరుమణ్యం
145. వడమాల
146. వేమాపురం

ఏర్పేడు మండలం
147. అరుగోళకండ్రిగ
148. చిన్నంజిమేడు
149. ఇసుకతాగేలి
150. కోబాక
151. మాధవమాల
152. మన్నసముద్రం
153. మేర్లపాక
154. పాతవీరాపురం
155. పెద్దఅంజిమేడు
156. పెన్నగడం
157. పెనుమల్లం
158. సీతారాంపేట
159. వెంకటాపురం
160. వికృతమాల
161. ఏర్పేడు

తిరుపతి జోనల్ అభివృద్ధి ప్రణాళిక ప్రాంతపరిధిలోని గ్రామములు

తిరుపతి (అర్బన్) మండలం
1. తిరుపతి(నగరపాలిక)
2. తిరుపతి(ఎస్.ఎం.ఎ)
3. అక్కారం పల్లి
4. తిమ్మినాయుడుపాళెం
5. కొంకచెన్నయ్యగుంట
6. మంగళం
7. శెట్టిపల్లి
8. చెన్నయ్యగుంట

తిరుపతి(రూరల్)మండలం
9. చిగురువాడ ఉత్తరపుకండ్రిగ
10. అవిలాల
11. రామానుజపల్లి
12. వేదాంతపురం
13. మల్లంగుంట
14. పేరూరు
15. తుమ్మలగుంట
16. తిరుచానూరు
17. తనపల్లి
18. దామినేడు
19. యోగిమల్లవరం

శ్రీకాళహస్తి జోనల్ అభివృద్ధి ప్రణాళిక ప్రాంతపరిధిలోని గ్రామములు

శ్రీకాళహస్తి మండలం
1. అరవకొత్తూరు
2. చెర్లోపల్లి
3. చెర్లోపల్లివ్యవసాయపు కండ్రిగ
4. చెరుకుల పాడు
5. గుంటకిందపల్లి
6. కాపుగున్నేరి
7. మద్దిలేడు
8. మర్రిమాకులచేను కండ్రిగ
9. నారాయణపురం
10. పానగల్లు
11. శ్రీకాళహస్తి
12. ఊరందూరు

తిరుమల జోనల్ అభివృద్ధి ప్రణాళిక

తిరుపతి (అర్బన్) మండలం
1. తిరుమల ప్రత్యేక పంచాయతి

సం/- సి. హరికిరణ్ IAS
ఉపాధ్యక్షులు
తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి.



రాష్ట్ర డీజీపీని కలిసిన కట్టా

కురబలకోట, జనవరి 5: ఏపీ రాష్ట్ర డీజీపీ మాలకొండయ్యను టీఎస్ఎన్వీ ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామినాయుడు కలిశారు. ఇటీవల డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను అమరావతిలో కలిశారు. ఈసందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సంక్షిప్తం

రేపటి నుంచి జన్మభూమి గ్రామసభలు

బి.కొత్తకోట, జనవరి 5: మండలంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని ఇన్‌ఛార్జి ఎంపీడీవో గంగయ్య శుక్రవారం తెలిపారు. ఈనెల 7న తుమ్మనంగుట్ట, గొల్లపల్లె, 8న బయ్యప్పగారిపల్లె, శీలంవారిపల్లె, 9న గుమ్మసముద్రం, గట్టు, 10న బడికాయలపల్లె, బీరంగి, 11న బి.కొత్తకోట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో మిట్స్ విద్యార్థుల ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన మిట్స్ విద్యార్థులు

కురబలకోట, జనవరి 5: మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కళాశాలలో బెంగళూరుకు చెందిన జోసో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ప్రతినిధులు ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్థులకు రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ తదితర రౌండ్లను నిర్వహించారు. ఈసీఈ విభాగానికి చెందిన అఫ్రీన్ తాజ్, చందనరెడ్డి, హర్షిణిలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

నేడు టి.సదుంలో ఎమ్మెల్యే పర్యటన

పెద్దతిప్పసముద్రం, జనవరి 5: మండలంలోని టి.సదుం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే శంకర్ పర్యటించనున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ శ్రీనాథరెడ్డి తెలిపారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పాల్గొన్న అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసి అధికారులతో సమీక్షిస్తారన్నారు.

గుండెపోటుతో విశ్రాంత ఉద్యోగి మృతి

వాల్మీకిపురం, జనవరి 5:పశుసంవర్ధక శాఖలో పనిచేసి పదవీవిరమణ పొందిన ఉద్యోగి జి.మహబూబ్‌బాషా(87) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన హసన్ ఖాన్ వీధిలో కాపురం ఉంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మహబూబ్‌బాషా మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబీకులను పరామర్శించారు. అలాగే వైసీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శ్రీధర్‌రాయల్, మాజీ వీఏవో ఆనందరెడ్డి, స్థానిక ముస్లిం మతపెద్దలు సంతాపం తెలిపారు.



మర్రిపాడులో అధికారులను నిలదీస్తున్న ప్రజలు



చింతపర్తిలో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రమీల



తురకపల్లె జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం

▸▸ తంబళ్ళపల్లె ఎమ్మెల్యే శంకర్

పెద్దమండ్యం/ వాల్మీకిపురం/ ములకలచెరువు/గుర్రంకొండ/పెద్దతిప్పసముద్రం/తంబళ్లపల్లె, జనవరి 5: మహిళలకు వెలుగు సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం బండమీదపల్లె గ్రామం పంచాయతీ తురకపల్లెలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసమే జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.హంద్రీ-నీవా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. 151వెలుగు సంఘాలకు రూ.1.09కోట్లు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. విద్య వికాసంలో భాగంగా రిషివ్యాలీ విద్య, రివర్ విద్య రెండో విడతగా మండలంలోని నడి ంబురుజులో ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల వెలుగు సమాఖ్యకు ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు.కార్యక్రమంలో జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు బి.ఖన్నారావు, ప్రత్యేకాధికారులు రామ్మోహన్, లక్ష్మీపతి, తహసీల్దార్ మహేశ్వరిబాయి, ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎస్ఐ శంకరమల్లయ్య, టీడీపీ అధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, నాయకులు గుడి నాగరాజ, రమణారెడ్డి, గంగాధర్, మధూకర్, కాలేషా, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

▸▸ వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించడం జరుగుతోందని తహసీల్దార్ ప్రమీల పేర్కొన్నారు. ప్రతిజ్ఞ అనంతరం అధికారులు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ నోడల్ అధికారి రాజాబాబయ్య, మండల ప్రత్యేకాధికారి గన్నేనాయక్, తహసీల్దార్ ప్రమీల, ఏవో మురళి, డాక్టర్ హరిత, ఏఈలు సదాశిరెడ్డి వెంకటపతి, శ్రీనివాసులు, ఈవో ఉదయ్‌కుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు గుర్రం మల్లికార్జునరెడ్డి, నాయకులు శేషాద్రియాదవ్, ద్వారకనాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, డిష్ బ్రదర్స్, జేకే నాయుడు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

▸▸ ములకలచెరువు మండలంలోని నాయునిచెరువుపల్లె, కదిరినాథునికోటల్లో శుక్రవారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు జరిగాయి. ఈసందర్భంగా జడ్పీటీసీ కువైట్ శంకర్, ఎంపీపీ అగ్రహారం ఆశాబీ లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో స్పెషలాఫీసర్ అబ్దుల్‌కలాం, ఎంపీడీఓ రాజగోపాల్, తహసీల్దార్ అమరేంద్రబాబు, సర్పంచులు అరుణకుమారి, బాబునాయుడు, కనుగొండరాయ ఆలయ కమిటీ ఛైర్మన్ గంగులప్ప, నాయకులు కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప, చంద్రశేఖర్, హరినాథ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

▸▸ గుర్రంకొండ మండలం మర్రిపాడు గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్థులు గ్రామంలో మకాన్‌వీధి, జెండామాన్ వీధుల్లో మురికినీరు రోడ్లపై ప్రవహిస్తోందని పలుమార్లు మురికికాలువలను శుభ్రం చేయాలని కార్యదర్శికి తెలియ జేసినా పట్టించుకోలేదని అధికారులను నిలదీశారు. ప్రాథమిక భవనం పైకప్పు కూలడానికి సిద్ధంగా ఉందని భవనాన్ని తొలగించాలని కోరారు. ఉర్దూ, తెలుగు ప్రాథమిక పాఠశాలల్లో పారిశుధ్యం లోపించడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని సర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోలేదని ఉపాధ్యాయులు వాపోయారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవిచంద్రన్, సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, ఏఈలు శ్రీధర్, సర్పంచ్ జయసూరి, తదితరులు పాల్గొన్నారు.

▸▸ పెద్దతిప్పసముద్రం మండలంలోని మద్దయ్యగారిపల్లె, మడుమూరు గ్రామాల్లో సర్పంచులు నరసింహులు, సుభద్రమ్మల ఆధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ముఖ్యమంత్రి సందేశం అనంతరం కార్యక్రమానుద్దేశించి ప్రత్యేకాహ్వానితులు సిద్ధార్థ, స్పెషలాఫీసర్ భాస్కర్‌రెడ్డిలు ప్రజలకు వివరించారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాల కోసం దరఖాస్తులు స్వీకరించారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఈశ్వర్, ఎంపీడీవో పద్మారాణి, తహసీల్దార్ హనుమంతు, హరిప్రసాద్, ఎంపీటీసీ సురేంద్ర, వీఆర్వో ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

▸▸ తంబళ్లపల్లె మండలంలోని జుంజరపెంట, ఆర్ఎన్ తాండా పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. జుంజరపెంట సభకు సర్పంచి కృష్ణమూర్తినాయుడు, ఐదుగ్రామాల ప్రజలు, వార్డు సభ్యులు హాజరుకాలేదు. పంచాయతీ భవనానికి సంబంధించి జరుగుతున్న గొడవల కారణంగా పోలీసులను ముందుగానే జన్మభూమి సభలకు సిబ్బందిని తరలించారు. పింఛన్లు, పంచాయతీ భవన నిర్మాణం, పక్కా గృహాలు, సబ్సిడీ రుణాలు, తదితర సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలను అధికారులు స్వీకరించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగక పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో రిషివ్యాలీ తరహా విద్యాబోధన



ఆనందలహరి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నోడల్ అధికారి గన్నేనాయక్

వాల్మీకిపురం, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో రిషివ్యాలీ తరహా విద్యా బోధనకు శ్రీకారం చుట్టామని జన్మభూమి మండల ప్రత్యేకాధికారి గన్నేనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట్లబావి, పత్తేపురం గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో ఆనంద లహరి కేంద్రాలను ప్రారంభించారు.కార్యక్రమంలో సీఆర్సీహెచ్ఎం సుబ్బారెడ్డి, హెచ్‌ఎంలు శశికళ, కృష్ణవేణి, మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టమోటా లారీ క్యాబిన్లో మంటలు

ములకలచెరువు, జనవరి 5: స్థానిక మార్కెట్ యార్డులో ఉన్న టమోటా లారీ క్యాబిన్‌లో శుక్రవారంలో సాయంత్రం మంటలు చెలరేగాయి. లారీ క్యాబిన్‌లో ఉన్నట్టుండి మంటలు వ్యాపించడంతో వంట సామగ్రి కాలిపోయింది. సమాచారం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అందించడంతో అగ్నిమాపక కేంద్రం అధికారి రాజయ్య, సిబ్బంది నాసప్ప, రెడ్డిశేఖర్, జాన్‌కుమార్‌లు మంటలను ఆర్పివేశారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

ములకలచెరువు, జనవరి 5: పీటీఎం మండలంలో నిలువు రాతిపల్లెలో శుక్రవారం దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు మహిళను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భార్గవరెడ్డి తెలిపారు . గంగులమ్మ(37) అనే మహిళను అదుపులోకి తీసుకుని 115 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో సీఐలు నీలకంఠేశ్వర రెడ్డి, భార్గవరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఇంటి పట్టాలు

వాల్మీకిపురం, జనవరి 5: స్థానికంగా కొత్తగా మంజూరైన ఇంటి పట్టాలను శుక్రవారం తహసీల్దార్ ప్రమీల పంపిణీ చేశారు. పది మంది లబ్ధిదారులకు లాటరీ వేసి ప్లాట్లను నిర్ణయించారు.కార్యక్రమంలో ఆర్ఐలు ఫిరోజ్, శశికళ, వీఆర్వో రమాదేవి పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ



కానుకలను అందజేస్తున్న టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్రయాదవ్

కురబలకోట, జనవరి 5: మండలంలోని తెట్టు పంచాయతీ దొమ్మన్నబావి వద్ద చౌకదుకాణం-26లో చంద్రన్న కానుకలను ఎంపీపీ భూమిరెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, మండల ప్రత్యేకాహ్వానితుడు కోమకోటి ప్రసాద్‌రావులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తోంది. ఈ సందర్భంగా ఎంపీపీ భూమిరెడ్డి, మండలాధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్‌లు మాట్లాడుతూ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు అందిస్తున్నారన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాహ్వానితులు కోమకోటి ప్రసాద్‌రావు, మాజీ సర్పంచి శివనారాయణ, తిమ్మరాయుడు, ముబారక్, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిలో వినతుల వెల్లువ

పిచ్చాటూరు, జనవరి 5: నాగలాపురం మండలంలో శుక్రవారం కొట్టకాడు, వేంబాకం గ్రామ పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులకు ప్రజల నుంచి వినతిపత్రాలు వెల్లువెత్తాయి. వాటి పరిష్కారం లభిస్తుందో లేదో కాని పెద్ద ఎత్తున వినతి పత్రాలు అందాయి. అనంతరం రేషనX కార్డులు, పింఛన్లు, రుణమాఫీ పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కలీల్‌సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచX లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సైన్సు ఒలంపియాడ్‌లో వేదవ్యాస విద్యార్థులకు పతకాల పంట

పుత్తూరు, జనవరి 5: గత ఏడాది నవంబర్‌5న దేశవ్యాప్తంగా సైన్సు ఒలింపియాడ్ పౌండేషనX నిర్వహించిన పోటీ పరీక్షల్లో పుత్తూరు పట్టణానికి చెందిన వేదవ్యాస విద్యార్థులు బంగారు, రజత పతకాలను సాధించారు. బంగారు పతకం సాధించిన వారిలో బి.లోహితX, తేజ, ప్రకాష్, చెంచు, విజయ్, జస్వంతX, జ్ఞానసాయి, దినేష్‌లు ఉన్నారు. రజత పతకాలు సాధించిన వారిలో కీర్తి, సురేష్, చంద్రబాబు, వాణి, తేజశ్రీ, జీవనX కుమార్ తదితరులు ఉన్నారు. వీరిని విద్యాసంస్థల ఛైర్మనX బాలసరస్వతి, డైరెక్టర్లు దిలీప్‌రెడ్డి, నారాయణబాబు అభినందించారు.

కాకవేడులో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న నాయకులు

నగరి, జనవరి 5: మున్సిపాలిటీ 2వ వార్డు కాకవేడులో శుక్రవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి గుణశేఖర్ పంపిణీ చేశారు. భాస్కర్‌నాయుడు, మురళీప్రసాద్, మోహనX, వెంకటేశులు, సుధాకర్‌నాయుడు, రఘుపతి పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ జయచంద్రనాయుడు

పిచ్చాటూరు, జనవరి 5: యూటీఎఫ్ క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్సీ జయచంద్రనాయుడు గోవర్ధనగిరిలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులకు నూతన ఏడాది సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణయ్య, బాబునాయుడు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో హేమమాలిని

పిచ్చాటూరు, జనవరి 5: స్థానిక ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎంఈవో హేమమాలిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సత్యనారాయణ, మునిరత్నం, జిల్లా కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

నగరిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏర్పాటు

మీ సేవ ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్‌కార్డు మంజూరు

జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ నాయుడు

విజయపురం: నగరికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనదని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. మండలంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గంగమాంబపురంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు రేషన్‌కార్డు కోసం పడుతున్న ఇబ్బందులను కమిషనర్‌తో చర్చించి మీ సేవ ద్వారా నిరంతరం రేషన్‌కార్డులో మార్పులు చేర్పులు చేసుకొనే వెలుసుబాటు తీసుకొచ్చామని, అన్ని జిల్లాలో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. గ్రామానికి బస్సు నడపాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో భాగంగా కాళికాపురంలో జన్మభూమి - మా ఊరు గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరమ్మ, జడ్పీటీసీ వసంత, సింగిల్‌విండో అధ్యక్షుడు నారపరాజు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శివలింగం, రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కార్యదర్శి చుక్కా ధనుంజయ యాదవ్, ప్రత్యేకాధికారి దామోదర నాయుడు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దార్ వెంకటరమణ, వైద్యాధికారిణి వాసంతి, వ్యవసాయాధికారి పుష్పావతి, పశువైద్యాధికారి జానకి, మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు, ఏఈలు చంద్రబాబు(ట్రాన్స్‌కో), లోకేశ్వర్‌రెడ్డి(ఇరిగేషన్), గణేషరావ్(హౌసింగ్), సర్పంచ్‌లు మునెమ్మ, మల్లీశ్వరి, మండల టీడీపీ అధ్యక్షుడు దశరథరాజు, మాజీ అధ్యక్షుడు మణిరాజు, కార్యదర్శి నాగభూషణంయాదవ్, కోఆప్షెడ్ మెంబరు ఏయుమలై, టీడీపీ నాయకులు బాలాజీనాయుడు, వాసునాయుడు, శ్రీధర్‌బాబునాయుడు, శంకర్‌నాయుడు, కుప్పయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు

అర్హులందరికీ పింఛన్లు, రేషనX కార్డులు

కార్వేటినగరం, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు గ్రామ సభలని ఎంపీపీ జనార్థన రాజు చెప్పారు. శుక్రవారం కొల్లాగుంట, కత్తిరపల్లెలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు సర్పంచ్‌లు పుష్పా, రాజగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ జనార్థనరాజు మాట్లాడుతూ.. అర్హులైన వారందరికె పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు అందిస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్ చిన్నపిల్లలకు అన్నప్రాసన చేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. హౌసింగ్ పీడీ ధనంజయుడు, పశుసంవర్థకశాఖ వెంకట్రావు, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసిల్దార్ జరీనా, ఎంఈవో విజయకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్

వానెల్లూరులో అధికారుల నిలదీత

సత్యవేడు, జనవరి 5: జన్మభూమి కార్యక్రమాల్లోనే అధికారులకు ప్రజలు గుర్తుకొస్తారని మిగిలిన రోజుల్లో గ్రామాలవైపు కన్నెత్తి చూడరంటూ అధికారులను ప్రజలు నిలదీశారు. మండలంలో వానెల్లూరు, రేపల్లెవాడ, రాజగోపాలపురం గ్రామాల్లో ప్రత్యేకాధికారి విజయభాస్కర్ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. వానెల్లూరులో గత మూడు నెలలుగా తాగునీరు మోటారు మరమ్మతుకు గురైనా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు మండిపడ్డారు. గ్రామంలోని 150 ఎకరాల ప్రభుత్వభూమిని రెవెన్యూ అధికారులు లంచాలకు పాల్పడి అనర్హులకు కట్టబెట్టారని మండిపడ్డారు. దీనిపై విచారణ చేసి ఆ భూమిని పేదలకే పంపిణీ చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం పింఛనX, రేషనX, ఇళ్ళ స్థలాలకు వినతలు ఇచ్చాయి. కార్యక్రమాల్లో జడ్పీ వైస్‌ఛైర్మనX సుందరరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, ఎస్‌ఐ మలేష్‌యాదవ్, ఏవో గౌరి, ఏపీఎం లలిత, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం, సర్పంచX లు రాధిక, కమలమ్మ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



వానెల్లూరులో అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు

జ్ఞానాన్ని వెలికి తీసేందుకే విజ్ఞాన మేళా

వెదురుకుప్పం, జనవరి 5: విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయడానికే విజ్ఞాన మేళా అని వెదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి చెప్పారు. శుక్రవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన మేళా జరిగింది. పలు విద్యార్థులు మేళాలో తమ ప్రయోగాలను ప్రదర్శించారు. సైన్స్ టీచర్ భ్రమరాంబ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





వెదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల విజ్ఞాన శాస్త్ర మేళాలో విద్యార్థులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

శ్రీరంగరాజపురం,జనవరి 5: సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం అని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ విజయకుమార్ అన్నారు. శుక్రవారం ఎస్‌ఆర్ పురం మండలం మంగుంట, మెదవాడ, తయ్యూరు పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. తయ్యూరు పంచాయతీలో గర్భిణులకు సీమంతం నిర్వహించి, విద్యార్థుల తల్లిదండ్రులకు స్కాలర్‌షిప్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రుద్రప్పనాయుడు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జయశంకర్‌నాయుడు, టీడీపీ నాయకులు రాజశేఖర్‌నాయుడు, చంద్రారెడ్డి, తహసిల్దార్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీడీవో ఉమావాణి, జడ్పీటీసీ విజయకుమార్, ఏపీఎం కల్పలత, వైద్యాధికారి శ్రీలత, డేవిడ్, సర్పంచX లు బాబు, కనకమ్మ, భూపతిరెడ్డి, ఆనందరెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఎస్‌ఆర్ పురం మండల పరిషతX కార్యాలయం నుంచి 5కేరనX కార్యక్రమం ఉంటుందన్నారు.



తయ్యూరులో విద్యార్థుల తల్లిదండ్రులకు స్కాలర్‌షిప్ పత్రాలను అందిస్తున్న మండల ప్రత్యేకాధికారి, సర్పంచX

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్సీ

నింద్ర, జనవరి 5: ప్రతిపేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని అగరం, ఓరూరుపేట గ్రామ పంచాయతీల్లో సర్పంచX లు యశోదమ్మ, శరతX బాబు అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు, గూడు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రైతు రుణమాఫీ పత్రాలు అందించారు. ఓరూరుపేటలో జరిగిన సభలో డివిజనల్ జన్మభూమి ఇనX చార్జి జగన్నాథసింగ్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు గంధమనేని రమేష్‌చంద్రప్రసాద్, ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ మాలతిరఘు, సహకార సంఘ అధ్యక్షుడు వెంకటేశులనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దశరథవాసు, ఎంపీటీసీ కవితాగిరి, తహసీల్దార్ బాబు, ఎంపీడీవో మోహనవర్మ, మండల ప్రత్యేకాధికారి రమేష్‌రాజు, జన్మభూమి కమిటీ సభ్యులు ధనంజయలు నాయుడు, వడివేలురెడ్డి, రవినాయుడు, కుప్పానాయుడు, మోహనX నాయుడు, రమేష్, సుబ్బారావు, లోకేష్, సుబ్రహ్మణ్యంశెట్టి, గురుప్రసాద్, గజేంద్ర, బాబుయాదవ్, మునస్వామి పాల్గొన్నారు.



ఓరూరుపేట గ్రామసభలో మాట్లాడుతున్న జగన్నాథసింగ్

పిల్లల్లో సాంకేతిక పరిజ్ఞానం అవసరం: ఎంఈవో

వడమాలపేట, జనవరి 5: పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈవో పద్మావతి చెప్పారు. మండలంలోని ఎస్‌బీఆర్ పురం, పూడి ప్రాథమిక పాఠశాలల్లో ఆనందలహరి కార్యక్రమాలను శుక్రవారం ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల్లో ఆటలు, పాటలతో విద్యా విధానంలో మార్పులు చేస్తూ వినూత్న పరికరాలతో బోధన చేయడం ద్వారా జ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచX లు రేణుక, జయప్రద, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి, హేమావతి, డివిజనల్ కో-ఆర్డినేటర్ గురవయ్య, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐకి సన్మానం



మదనపల్లె క్రైం, జనవరి 5: మదనపల్లె ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులకు హెల్పింగ్ మైండ్స్ సభ్యులు శుక్రవారం సన్మానం చేశారు. స్థానిక కార్యాలయంలో సీఐని దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో నిర్వాహకులు అబుబకర్ సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

▸▸ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్



చంద్రన్న కానుకలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్

మదనపల్లె/మదనపల్లె రూరల్ జనవరి 5: పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 15, 16, 17, 18వ వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికీ నెలకు రూ.10 వేలు ఆదాయం కల్పించే ఉద్దేశంతో సీఎం పనిచేస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. బాకవానితోటలో జరిగిన గ్రామసభలో టీడీపీ నేతలు గంగారపు రాందాస్‌చౌదరి మాట్లాడుతూ అభివృద్ధిలో 15వ వార్డుకు ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు సూచించారు. అనంతరం టీడీపీ నేతలు బోడిపాటి శ్రీనివాస్, బొమ్మనచెరువు శ్రీరాములు, టౌన్‌బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జె.భవానీప్రసాద్, పట్టణ డీడీపీ అధ్యక్షుడు పులిమోహన్, కౌన్సిలర్లు సుమంత్‌కళ్యాణ్, సాకే లక్ష్మిదేవి, జి.షమీంఅస్లాం, ఆర్.నీలకంఠ, ఎన్.బాబునాయుడు, తలారి రాధా, పి.తులసీ, వై.జయమ్మ, గంగారపు గౌతంరెడ్డి, జన్మభూమికమిటీసభ్యులు సాకే కృష్ణమూర్తి, రామాంజనేయులు, ముత్తరాశి హరికృష్ణ, రాటకొండ చక్రపాణి, రాటకొండ మధుబాబు, ఎస్.బావాజీ, ఎస్.ఎ.రియాజ్, జె.శివరాం, మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, డీఈ మహేష్, టీడీ మంజుల, వీఆర్వో గిరిధర్, బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండలపరిధిలో పోతబోలు, కొండామర్రిపల్లె పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, గంగారపు రామ్‌దాస్‌చౌదరి, బొమ్మనచెరువు శ్రీరాములు, బోడిపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని వడ్డీలేని రుణాలు, ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా ఉపకార వేతనాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

మధ్యాహ్నం కొండామర్రిపల్లె పంచాయతీలో జరిగిన సభలో అర్హులెవరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు రాలేదని ప్రజలు ఆరోపిస్తూ అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు, గంగారపు గౌతమ్, మండల పార్టీ అధ్యక్షుడు వై.దొరస్వామినాయుడు, సర్పంచులు పఠాన్ ఖాదర్‌ఖాన్, తట్టి నాగరత్నమ్మ, మాజీ ఎంపీపీ వెంకట్రమణ, ఎంపీటీసీ అక్కులమ్మ, ఉపసర్పంచి గుర్రప్ప, నాయకులు తట్టి నాగరాజరెడ్డి, జంగాల శివరామ్, పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి దేవళంవీధి బావాజీ, వేణుగోపాల్‌నాయుడు, తహసీల్దార్ రంగస్వామి, ఎంపీడీవో లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



పోతబోలులో చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు దొమ్మలపాటి రమేష్, నరేష్‌కుమార్ రెడ్డి

నిమ్మనపల్లె మండల పరిధిలోని రాచవేటివారిపల్లె, ముస్టూరు గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు నాగరాజ, రమణలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. రాచవేటివారిపల్లెలో ఎన్టీఆర్ స్వగృహ, పింఛన్లు, సబ్సిడీ రుణాలు టీడీపీ నాయకులకే ఇస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. గొల్లపల్లెలో నెలరోజులుగా తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుజాత, నాయకులు లయన్స్‌భాస్కర్‌నాయుడు, ఆర్‌జే వెంకటేష్, రెడ్డెప్పరెడ్డి, విజయ కుమార్, అధికారులు, ఎంపీడీవో గంగయ్య, పీఆర్‌ఏఈ నిసార్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మాట నిలబెట్టుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

మదనపల్లె టౌన్, జనవరి 5: ఎస్సీ వర్గీకరణపై బీజేపీ నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి వాసు పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ నేత చల్లపల్లె నరసింహారెడ్డిని కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. జాతీయనాయకులతో చర్చించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాదబాబు, వై.రాజ, ఆనంద్, శివ, చంద్ర, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమం



ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

మదనపల్లె టౌన్, జనవరి 5: ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యఉద్యమం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా చాంద్‌బాష, బాబయ్య, ప్రధాన కార్యదర్శిగా సుబహాన్, సహాయ కార్యదర్శులుగా మనోహర్, రఫి, కోశాధికారిగా ఖాదర్‌బాష, గౌరవాధ్యక్షుడుగా పి.శ్రీనివాసులు ఎంపిక చేసుకున్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన



మాట్లాడుతున్న కురబ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు

మదనపల్లె, జనవరి 5: ఐక్యతతో ఉంటూ హక్కులు సాధించుకుందామని ఏపీ కురబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన సమావేశంలో గాయత్రిశీన మాట్లాడుతూ వర్గాలకు అతీతంగా అందరం ఏకతాటిపై నడుస్తూ తమ సంఘాన్ని బలోపేతం చేద్దామన్నారు ఇందులో భాగంగా కురబ సంఘం రాష్ట్ర, డివిజన్, మండలాలకు నూతన కమిటీలను ఎన్నుకోవాలన్నారు.

సినిమాగైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	మరణశాసనం
ఎంఎస్ఆర్	:	ప్రాజెక్టు-2
సిద్ధార్థ	:	హల్లో
మినీసిద్ధార్థ	:	అడ్వెంచర్
శ్రీకృష్ణ	:	2 కంట్రీస్
సాయిచిత్ర	:	ఒక్క క్షణం
రవి	:	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సునిల్	:	జ్యుమాంజీ వెల్‌కమ్ టు జంగిల్

ఆకట్టుకుంటున్న హ్యాండ్‌ల్యూమ్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

మదనపల్లె క్రైం, జనవరి 5: పట్టణంలోని టీటీడీ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా హ్యాండ్‌లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రజలను ఆకట్టుకుంటోంది. డ్వాక్రా హ్యాండ్‌లూమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ దేవకి దేవి ఆధ్వర్యంలో మదనపల్లెలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ ఎగ్జిబిషన్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో చేతివృత్తుల వారు తయారు చేసిన వస్తువులు ప్రదర్శనలో ఉంచారు. వీటిలో కళంకారి, పోచంపల్లె, మాధవరం, జైపూర్, చెందేరి, గద్వాల్, ఉప్పాడ, గుజరాత్, ప్రొద్దుటూరు, మంగళగిరి, బెంగాళి, ఖాదీ వస్త్రాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. అలాగే ఇమిటేషన్ జ్యూయలరీ, మహిళలకు ఉపయోగపడే అలంకరణ సామాగ్రి ప్రదర్శనలో ఉన్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకురాలు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12వ తేది వరకు ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



హ్యాండ్‌లూమ్ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాల్

సంక్షిప్తం

అభివృద్ధి పనులకు
భూమిపూజ



భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

మదనపల్లె క్రైం, జనవరి 5: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ భూమిపూజ చేశారు. 1వ వార్డులో రూ.4లక్షలు, 7వ వార్డులో రూ.8లక్షలు, 9వ వార్డులో రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులు, 8వ వార్డులో రూ.5లక్షలతో కాలువ పనులకు భూమిపూజ చేశారు. రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నిరసన తెలిపితే
టీసీలు ఇచ్చేస్తారా



ధర్నా చేస్తున్న బీటీ కళాశాల విద్యార్థులు

మదనపల్లె టౌన్, జనవరి 5: జన్మభూమి సభలకు తీసుకువెళితే చదువులకు ఇబ్బందవుతుందని నిరసన తెలియజేస్తే టీసీలు ఇచ్చి పంపించి వేస్తామని బెదిరిస్తున్నారని బీటీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ధర్నాకు దిగారు. ప్రఖ్యాత బీటీ కళాశాలలలో బయటి వ్యక్తులు వచ్చి పెత్తనం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వన్‌టౌన్ సీఐ నిరంజన్‌కుమార్ అక్కడికి చేరుకుని విద్యార్థులతో చర్చించారు. చదువుకోవాల్సిన వయస్సులో ఇలా ఆందోళనలు చేయడం, చిన్న విషయాలకు వీధిన పడటం బాగలేదన్నారు. విద్యార్థులు సంయమనం పాటిస్తే, సమస్యలన్నింటిని యజమాన్యం పరిష్కరించేలా మాట్లాడుతానని సర్దిచెప్పారు. దీంతో విద్యార్థులు ధర్నా విరమించి తరగతులకు వెళ్లిపోయారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి
దరఖాస్తుల ఆహ్వానం

నిమ్మనపల్లె, జనవరి 5: రెడ్డివారిపల్లెలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరోతరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనంతచౌడప్ప తెలిపారు. ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. రెండు సెక్షన్లకు 80మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకోనున్నట్లు తెలిపారు. జూన్ 12న తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

కల్యాణ వెంకన్న సేవలో మంత్రి, ఎమ్మెల్యే

నారాయణవనం, జనవరి 5: శ్రీ పద్మావతీదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామిని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే ఆదిత్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. వేదమంత్రాల నడుమ ఆశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందించారు.


స్వామిని దర్శించి వస్తున్న మంత్రి అమర్

చంద్రన్న బీమా పేదల పాలిట వరం

పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి

నారాయణవనం, జనవరి 5: రాష్ట్ర పథకాల్లో చంద్రన్న బీమా పేదల పాలిట వరమని, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు అకస్మాత్తుగా మృతి చెందితే రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల బీమా చెల్లిస్తుందని భారీ పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. నారాయణవనం మండల కేంద్రంలో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. వరదలు, తుపానుల వలన రైతులకు పంట నష్ట పరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.168 కోట్లు ఇచ్చిందన్నారు. అనంతరం రైతు రుణమాఫీ బాండ్లు, స్కాలర్‌షిప్ తదితరాలను లబ్ధిదారులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందించిన రైతు రథాన్ని నడిపారు. కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య, టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, మండల కన్వీనర్ గిరిబాబు, ఎంపీపీ భక్తవత్సలం, జడ్పీటీసీ ధర్మయ్య, సర్పంచ్ రవికుమార్, జడ్పీ వైస్‌ఛైర్మన్ సుందరరామిరెడ్డి, మండల నాయకులు షణ్ముగం, గోవిందస్వామి, కందస్వామి, కుమార్, గోపి, వాసుదేవయ్య, విజయకుమార్, బాబు, పొన్నుస్వామి, గోవిందరాజులు పాల్గొన్నారు.


రైతు రథాన్ని నడుపుతున్న మంత్రి అమర్, ఎమ్మెల్యే ఆదిత్య

సరదా.. సరదాగా...

డైట్‌లో పూర్వ ఛాత్రోపాధ్యాయుల సందడి


గురువులతో పూర్వ ఛాత్రోపాధ్యాయులు

కార్వేటినగరం, జనవరి 5: ఎన్నాళ్లైంది మిత్రమా.. నిన్ను చూసి అంటూ ఒకరు. అబ్బే వీడు భలే అల్లరి చేసేవాడు కదా మిత్రమా అంటూ మరొకరు. వీడు మాట్లాడటం అంటే ఇంకొందరు మిత్రుల ఆనందం. ఇలా ఎవరికి వారు నాటి మధురానుభూతులు, నెమరు వేసుకుంటూ.. సరదాగా గడిపారు. శుక్రవారం కార్వేటినగరం జిల్లా విద్యాశిక్షణ సంస్థలో 2000-2002 బ్యాచ్ ఆత్మీయ సమవేశంలో కనిపించిన విషయాలు. 15 ఏళ్ల తరువాత కలిసిన సందర్భంగా గురువులైన కోటీశ్వరరావు, శంకరయ్య, గోపాలయ్య, సుందరయ్య, యోగానందనాయుడు, వేణుగోపాల్, విజయకుమారి, ప్రతాప్, నిర్మల, చక్రపాణి, కామేశ్వరయ్యలకు శాలువలు కప్పి, సన్మానించారు.

జన్మభూమితో సంక్షేమ కార్యక్రమాలు: ఎమ్మెల్సీ


రాచపాళెంలో పశువులకు రోగ నిరోధక మందులు పిచికారి చేస్తున్న ఎమ్మెల్సీ

పుత్తూరు, జనవరి 5: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సంక్షేమ కార్యక్రమాలను పొందవచ్చని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు తెలిపారు. శుక్రవారం పుత్తూరు మున్సిపాలిటీ 24వ వార్డు రాచపాళెం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం కోసం అధికార యంత్రాంగాన్ని రప్పించి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు, పించన్లు, ఎన్టీఆర్ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. పశువులకు రోగ నివారణకు మందులు పిచికారి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్‌ఛైర్మన్ రత్నంభాస్కర్, మాజీ వైస్‌ఛైర్మన్ ప్రతాప్‌రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గణేష్, కమిషనర్ శ్రీహరిబాబు, పశుసంవర్ధకశాఖ ఏడీ ఉమామహేశ్వరి, హౌసింగ్ ఏఈ శంకరయ్య, వివిధశాఖల అదికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రేపు రంగ వల్లుల పోటీలు

పుత్తూరు రూరల్, జనవరి 5: జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 7వ తేదీ ఉదయం 7 గంటల నుంచి పది వరకు పుత్తూరు అంబేడ్కర్ సర్కిల్‌లోని మెయిన్ స్కూలులో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు 18-35 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలు మాత్రమే అర్హులని, సాంకేతిక నైపుణ్యానికి సంబంధించిన రంగవలులే వేయాలని కోరారు. గెలుపొందిన వారిని జిల్లాపోటీలకు పంపడంతో పాటు బహుమతులు ప్రదానం చేస్తామని స్త్రీశిశు సంక్షేమశాఖ సంచాలకులు తెలిపారు. వివరాలకు 9440814501, 9440989930లను సంప్రదించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

26లోగా ఓడీఎఫ్ సాధించాలి

పుత్తూరురూరల్, జనవరి 5: ఈనెల 26 లోపు మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తిచేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఓడీఎఫ్‌పై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 24 లక్షల మరుగుదొడ్లకు గాను రెండు లక్షల మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, 50 వేల మరుగుదొడ్లు అసలు ప్రారంభం కాలేదన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

నగరి, జనవరి 5: నగరి మండలం తడుకుపేట మాజీ సర్పంచ్ సీనియర్ టీడీపీ నాయకుడు రామచంద్రనాయుడు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. రామచంద్రనాయుడు టీడీపీలో అనేక ఏళ్లుగా క్రియాశీలక నాయకుడిగా పనిచేశారు. తడుకుపేట అభివృద్ధికి కృషి చేశారు. నేడు శనివారం తడుకుపేట పంచాయతీ ఎస్వీ పురంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతికి పలువురు టీడీపీ నాయకులు, ఇతర అభిమానులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మంత్రిచే ఇషా విద్య మొక్కల ఆవిష్కరణ

పుత్తూరు, జనవరి 5: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న ఇషా విద్య మొక్కలను రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, జిల్లా విద్యాశాఖ అధికారి పాండురంగస్వామి శుక్రవారం ఆవిష్కరించారు. పుత్తూరు మున్సిపాలిటీలో జరిగిన జన్మభూమి సమావేశంలో విద్యా వికాసం అంశాన్ని పురస్కరించుకుని ఇషా విద్య మొక్కలను ఇషా విద్య మండల కో-ఆర్డినేటర్లు వెంకటరమణ, అర్చనలకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పుత్తూరు డీవైఈవో పంకజాక్షి, ఇషా విద్య రీజనల్ కో-ఆర్డినేటర్ రాజు, సంతోష్, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఓట్ల కోసం రాలేదు..
మీ బాగోగులు చూసేందుకే వచ్చాం: జడ్పీ చైర్‌పర్సన్

వెదురుకుప్పం, జనవరి 5: అందరికీ సంక్షేమ పథకాలు చేరుతాయి. మేం ఏం ఓట్ల కోసం రాలేదు. మీ బాగోగులు చూడటానికే వచ్చాం. మీ గ్రామం తరపున ఇచ్చిన సమస్యలను పరిశీలన చేసి పరిష్కారానికి కృషి చేస్తామని జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. వెదురుకుప్పం మండలం పెరుమాళ్లపల్లెలో 5 వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభ సర్పంచ్ సి.రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సభకు హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ గ్రామంలో పూరి గుడిసెలు కనిపించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళు ఇవ్వడంలేదని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో పేదలకు పక్కా ఇళ్ళ పథకాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని, పక్కా ఇళ్ళు తాను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గుడిసెల్లో నివాసముంటున్న తమను కూడా మరుగుదొడ్లు కట్టుకోవాలని అధికారులు వేధిస్తున్నారని, తమకెలా సాధ్యమని జనం ప్రశ్నించారు. పక్కా ఇళ్ళు కట్టుకున్నాకే మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆమె స్పష్టత ఇచ్చారు. ఇంతలో వేదికపై ఉన్న ఎంపీడీవో రాజశేఖరరెడ్డి కలుగుజేసుకుని కలెక్టర్, సీఎం గుడిసె లేని జిల్లాగా చేయాలనే ఉద్దేశంతో ఉన్నారన్నారు. గుడిసెలో ఉన్న వాళ్ళు లెట్రిన్ కట్టుకోకపోతే పింఛను, రేషన్ నిలిపివేస్తున్నారని కొంతమంది చెప్పగా గుడిసెలు ఉన్నవాళ్లు లెట్రిన్ లు కట్టుకోకుంటే పింఛన్, రేషన్ ఆపవద్దని ఎంపీ డీవో చెప్పారు. ఈ సారి తాను పెరుమాళ్లపల్లెకు వచ్చే సరికి పూరిగుడిసె లేకుండా పక్కా గృహాలు ఉండాలని గీర్వాణి అన్నారు. రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్నకానుకలను లబ్ధిదారులకు జడ్పీ చైర్‌పర్సన్ అందజేశారు. ఎంపీటీసీ సంఘం జిల్లా కార్యదర్శి పి.మోహన మురళి, డీసీసీబీ డైరెక్టర్ ఎస్.నాగరాజారెడ్డి, టీడీపీ జిల్లా సాంస్కృతిక విహాగం కార్యదర్శి బి.ఆనందరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎం.రామయ్య, మాజీ ఎంపీపీ వై.జ్ఞానకొండారెడ్డి, ప్రత్యేక అధికారి శంకరయ్య, ఎంపీడీవో ఎ.రాజశేఖరరెడ్డి, తహసిల్దార్ భారతి, ఎస్ఐ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం జడ్పీచైర్‌పర్సన్ చంద్రన్న బాట పథకం కింద పెరుమాళ్లపల్లెలో రూ.37.68 లక్షలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించారు.


పెరుమాళ్లపల్లె జన్మభూమి గ్రామసభలో రుణ ఉపశమన పత్రం అందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి

పీలేరు

పీలేరు - కలికిరి - కలకడ - కేవీపల్లె
పులిచెర్ల - చిన్నగొట్టిగల్లు - ఎర్రావారిపాళెం

భూమి లేని పేదలకు భూ పంపిణీ చేయాలి

పీలేరు, జనవరి 5: రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడిన భూమి లేని కుటుంబాలకు ఐదు ఎకరాల చొప్పున సాగు భూమిని పంపిణీ చేయాలని బాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ అన్నారు. ఈ నెల 26న మదనపల్లెలో జరుగు రాజ్యాంగ రక్షణ సభ పోస్టర్లను శుక్రవారం పీలేరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో బాస్ రాష్ట్ర కార్యదర్శులు గండికోట వెంకటేష్, ముల్లంగి చంద్రయ్య, జ్ఞానం గంగిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు సుండుపల్లె రవి, ముల్లంగి కృష్ణయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాంధ్రప్రదేశ్ సాధనే చంద్రబాబు లక్ష్యం





పీలేరు మండలం రేగళ్లులో రేషన్‌కార్డులు అందజేస్తున్న కిశోర్, జీవీ శ్రీనాథరెడ్డి తదితరులు - రొంపిచెర్ల మండలం బొమ్మయ్యగారిపల్లెలో మాట్లాడుతున్న చల్లా రామచంద్రారెడ్డి - కలకడ మండలం రాతిగుంటపల్లెలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

పీలేరుటౌన్/కలికిరి/కల్లూరు/రొంపిచెర్ల/కలకడ/ఎర్రావారిపాళెం, జనవరి 5: రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పీలేరు నియోకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పీలేరు మండలం రేగళ్లు, వేపులబైలు గ్రామాల్లో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు కృషి వల్లే రాష్ట్రంలో అనేక జాతీయ, అంతర్జాతీయ విద్య, వైద్య సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకే ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రేగళ్ల గ్రామంలో ఆయుష్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులు అందించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, జడ్పీటీసీ మల్లెల రెడ్డిబాష, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సర్పంచులు రమణమ్మ, ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, ఎంపీడీవో వసుంధర, తహశీల్దార్ మునిప్రకాశం, టీడీపీ నాయకులు కోటపల్లె బాబురెడ్డి, కేశవర్దన్, శ్రీకాంత్‌రెడ్డి, షౌకత్‌అలీ, పోలిశెట్టి సురేంద్ర, రామ్మూర్తి, నాగభూషణంరెడ్డి, రమాదేవి, సోనాబాయి, అవివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. ▸▸ కలికిరి మండలం మేడికుర్తిలో సర్పంచు భారతమ్మ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ మాలతి, ఎంపీటీసీ జనార్దన్, ఎంపీడీవో ఇందిరమ్మ, తహసీల్దార్ నటరాజ తదితరులు పాల్గొన్నారు. ▸▸ పులిచెర్ల మండలం దిగువ పోకలవారిపల్లె, 102ఇ.రామిరెడ్డిగారిపల్లె, ఎర్రపాపిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. వైద్యాధికారులు శిబిరాలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి రాజశేఖర్, ఎంపీడీవో సౌభాగ్యం, తహసీల్దార్ లక్ష్మీనరసయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తినాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, నాయకులు సుబ్బారెడ్డి, కుమార్‌రెడ్డి, ధనుంజయనాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ▸▸ రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్యగారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన గ్రామసభలో టీడీపీ నాయకుడు చల్లా రామచంద్రారెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. విదేశీ విద్యకు ప్రభుత్వ సహకారం అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, మెరిట్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రవీంద్రబాబు, తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఎంపీడీవో ఉమాలక్ష్మి, ఎంఈవో చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ తదితరులు పాల్గొన్నారు. ▸▸ కలకడ మండలం రాతిగుంటపల్లెలో సర్పంచు హరిబాబు చౌదరి, నవాబుపేటలో సర్పంచు రామలింగంనాయుడు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, వడ్డీ లేని రుణాలు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల వెంకటరమణనాయుడు, ప్రత్యేక ఆహ్వానితుడు కాంతారావు, ప్రత్యేకాధికారిణి సుభాషిణి, ఎంపీడీవో ధనలక్ష్మి, ఎంఈవో మునీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు. ▸▸ ఎర్రావారిపాళెం మండలం కోటకాడపల్లెలో జరిగిన గ్రామసభలో ఏనుగులు దాడుల్లో పంట నష్టపరిహారం అందరికీ సమానంగా అందలేదని బాధితులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి కృష్ణారెడ్డి, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో మురళి, ఎంఈవో వెంకటబాలసుబ్రహ్మణ్యం, ఎస్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

విద్యార్థి అదృశ్యం



విద్యార్థి గణేష్ (ఫైల్‌ఫొటో)

కలికిరి, జనవరి 5: మండలంలోని గుట్టపాళెంకు చెందిన విద్యార్థి గణేష్(15) అదృశ్యమైనట్లు ఎస్ఐ పురుషోత్తంరెడ్డి తెలిపారు. గుట్టపాళెంకు చెందిన వెంకటరమణ కుమారుడు గణేష్ కందూరు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. డిసెంబరు 26న పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసినవారు పోలీస్‌స్టేషన్ 9440796746, విద్యార్థి తండ్రి 9652739442 నంబర్లను సంప్రదించాలని కోరారు.

పాడి రైతుల అభివృద్ధికి కృషి

భాకరాపేట, జనవరి 5: పాడి రైతుల అభివృద్ధికి రాస్, కేవీకే కృషి చేస్తోందని కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్లలో పశుగ్రాస పెంపకంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికి తట్టుకుని సంవత్సరం పొడవునా పశుగ్రాసం కొరత లేకుండా చేయడానికి కో-4 రకం విత్తనాలను అభివృద్ధి చేశామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకుని పాడి పోషణను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం పశుగ్రాసం విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆనంద్‌రాజ్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం ఒకరి అరెస్టు

భాకరాపేట, జనవరి 5: ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం భాకరాపేట-ఎర్రావారిపాళెం మార్గంలో గాలింపులు చేపట్టగా కంకర మిషన్ సమీపంలో రెండు ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న తమిళనాడురాష్ట్రం తిరుణామలైకు చెందిన విజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

కల్లూరు, జనవరి 5: పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పులిచెర్ల మండల టీడీపీ అధ్యక్షుడు కృష్ణమూర్తినాయుడు అన్నారు. శుక్రవారం పులిచెర్ల మండలం బోడ్రెడ్డిగారిపల్లె పంచాయతీ పరిధిలో చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు వెంకటాద్రినాయుడు, టీడీపీ నాయకుడు రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

షుకూర్	ఎంసీఏ
ఎస్వీ మహల్	హలో
ఎస్వీ డీలక్స్	మెంటల్ మదిలో
అజంతా	ఒక్కక్షణం

టమోటాలో నూతన రకాలను సాగుచేయండి

పీలేరు, జనవరి 5: టమోటాలో తెగుళ్లను తట్టుకునే రీతిలో నూతనంగా అభివృద్ధి చేసిన రకాలను రైతులు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎస్.రాజశేఖరనాయుడు అన్నారు. శుక్రవారం ఆయన కేవీకే శాస్త్రవేత్తల బృందంతో కలిసి పీలేరు మండలం రేగళ్లు, బాలంవారిపల్లె, కురవపల్లె గ్రామాల పరిధిలోని టమోటా, మామిడి, వేరుశనగ పంట పొలాలను సందర్శించి ప్రస్తుత రబీలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా క్షేత్ర పరిశీలన నిమిత్తం రైతులకు అందించిన టమోటా రకం అయిన 'అర్క సామ్రాట్' నాటిన టమోటా క్షేత్రాలను పరిశీలించారు. అర్క సామ్రాట్ టమోటా రకం మొక్కలు, మిగతా టమోటా రకం మొక్కలతో పోల్చితే నాటిన రోజు నుంచి ఆరోగ్యంగా ఉన్నాయని, మొక్క ఎదుగుదల బాగుందని, ఆకు మాడురోగం తక్కువగా ఉందని అన్నారు.



టమోటా పంటను పరిశీలిస్తున్న రాజశేఖరనాయుడు

కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బాలహుస్సేన్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన విడనాడాలంటూ చెంబుకు శవయాత్ర



చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న గంగాపురంవాసులు

కలకడ, జనవరి 5: బహిరంగ మలవిసర్జన విడనాడాలంటూ కలకడ మండలంలోని గంగాపురంలో శుక్రవారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమ పంచాయతీ ఇన్‌చార్జి, ట్రాన్స్‌కో ఏఈ వసంతరెడ్డి, ఎఫ్ఏ జనార్దన్ ఆధ్వర్యంలో చెంబుకు పూలహారం వేసి గ్రామంలో ఊరేగించారు. గంగాపురం పంచాయతీలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించడంతో ఓడీఎఫ్‌గా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గతంలో సర్పంచు కోట రామచంద్రనాయుడు సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో మరుగుదొడ్లు వినియోగించకుండా చెంబు చేతపట్టుకుని బహిర్భూమికి వెళ్లే విధానానికి స్వస్తి పలకాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీకార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనంద లహరితో ప్రత్యేక బోధన

కలకడ, జనవరి 5: ఆనంద లహరి కార్యక్రమం(అల) ద్వారా విద్యార్థులకు ప్రత్యేక విద్య అందించడం జరుగుతుందని ఎంఈవో మునీంద్రనాయక్ తెలిపారు. మండలంలోని కోన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆయన అల అభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలో కోన, ఎర్రయ్యగారిపల్లెలో ప్రాథమిక పాఠశాలలు అలకు ఎంపికయ్యాయని తెలిపారు. ఈ పాఠశాలల్లో 1,2 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక బోధనా పరికరాలు అందించడంతో పాటు ట్యాబ్‌ల ద్వారా రిషివ్యాలీ విధానంలో బోధన ఉంటుందన్నారు. పాఠ్య పుస్తకాలు అవసరం లేకుండా పిల్లలు కృత్యాధార బోధన సాగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచు పుల్లమ్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ సరస్వతమ్మ, క్లస్టర్ హెచ్ఎం పార్వతమ్మ, ఇషా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, హెచ్ఎం శ్రీనివాసులు, కార్యదర్శి మునిరాజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్‌కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు: టీఎన్ఎస్ఎఫ్

పీలేరు, జనవరి 5: ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డికి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాగాల ఆనందగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైసీపీకి బీసీలపై కపటప్రేమ తప్ప వారి సంక్షేమం పట్టదని అన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పదవిని కూడా బీసీలకు ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. వైసీపీలో అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి ఇవ్వడం జరుగుతోందని, బీసీలకు రాజ్యసభ కూడా ఇవ్వలేదని అన్నారు. బీసీలను మభ్య పెట్టేందుకే వారిపై వరాల జల్లు కురిస్తున్నారని అన్నారు. సమావేశంలో బాటసారి, ముబారక్, జగదీష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

ఏర్పేడు - బుచ్చినాయుడుకండ్రిగ - వరదయ్యపాళెం - కేవీబీపురం - తొట్టంబేడు



గంగ నీటి కోసం వచ్చిన రైతులు

పంటలకు గంగ నీరు ఇచ్చి ఆదుకోండి

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 5: ఎండిపోతున్న పంటలకు తెలుగుగంగ నీరు ఇచ్చి ఆదుకోవాలని నెల్లూరు జిల్లా దొరవారి సత్రం మండలానికి చెందిన తనియాలి గ్రామ రైతులు బీఎన్‌కండ్రిగలోని తెలుగుగంగ అధికారులను శుక్రవారం కోరారు. వర్షాలు మెండుగా వస్తాయని చెరువులో ఉన్న నీటితో వరిపంటలు 500 ఎకరాలో వేశామని చెప్పారు. వర్షాలు రాకపోవడంతో ప్రస్తుతం చెరువులోని రెండు తూములు నిలిచిపోయినట్లు చెప్పారు.

సంక్షిప్తం

కృత్రిమ ఎరువులతో జాగ్రత్త



శెనక్కాయ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

వరదయ్యపాళెం, జనవరి 5: కృత్రిమ ఎరువులను రైతులు విరివిగా వాడకుండా, సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి ఉమ అన్నారు. బలిజపాళెంలో శుక్రవారం వ్యవసాయాధికారులు చంద్రన్నరైతు క్షేత్రం కార్యక్రమంలో భాగంగా శెనక్కాయ పంటలో రైతులు చేపట్టాల్సిన విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



పల్లం విద్యార్థులకు బహుమతులు

విద్యావికాసంపై వ్యాసరచన పోటీలు

ఏర్పేడు, జనవరి 5: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు విద్యావికాసంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యా వికాసంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు ఆటలు, నాట్య పోటీలు నిర్వహించారు. అయా పాఠశాలలో నిర్వహించిన విద్యావికాసం వ్యాసరచనం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు శుక్రవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, నాథమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల క్షేమం కోసమే జన్మభూమి



ప్రసంగిస్తున్న రామాంజులునాయుడు

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 5: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని తొట్టంబేడు మార్కెట్ కమిటీ చైర్మన్ రామంజులనాయుడు తెలిపారు. జీఎన్‌కండ్రిగ, ఆర్ అనంతపురం, పెద్దపాలేడులలో జన్మభూమి గ్రామ సభలు శుక్రవారం జరిగాయి. పెద్దపాలేడు గ్రామంలో ఎస్సీ, ఎస్టీలు 20 మందికి రూ. 280లకే విద్యుత్‌మీటర్లను అందజేశారు. జన్మభూమి కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యాధికారిణి పల్లవి సీమంతాలు చేశారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మా ఊరు



వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ నిశాంత్ కుమార్



లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, జనవరి 5: ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సరైన వేదిక అని తిరుపతి సబ్‌కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మండలంలోని కొణతనేరి, పెద్దకనపర్తి, కొత్తకండ్రిగ పంచాయతీ కేంద్రాలలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. పెద్దకనపర్తి కార్యక్రమంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి, కొత్తకండ్రిగ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం తెలుగుగంగ కాలువగట్టు తెగిపోవడంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని సుధీర్‌రెడ్డి అన్నారు. అలాగే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళుతానని హామీ ఇచ్చారు. నిశాంత్ కుమార్ వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన సేంద్రీయ ఎరువులు, కషాయాల స్టాల్‌ను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు ఒకే చోట చేరడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, ఎంపీపీ పోలమ్మ, జడ్పీటీసీ అనసూయమ్మ, శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ చైర్మన్ గురవయ్యనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు గాలి మురళీనాయుడు, సర్పంచ్‌లు ప్రసూన, చలపతి, రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలను ధనవంతునిగా చూడటమే చంద్రన్న ధ్యేయం

ఏర్పేడు, జనవరి 6: రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవారిని ధనికులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పేడు మండలంలోని ముసలిపేడు, సరస్వతీకండ్రిగ, కందాడ, మడిబాక గ్రామపంచాయతీలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మండలంలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్, సెల్కాన్ , కజారియా మొదలగు కంపెనీలను రూ.500 కోట్ల పెట్టుబడితో నిర్మించడానికి కృషి చేశారన్నారు. ఈ కర్మాగారంలో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి కృషితో 2వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. ముసలిపేడు గ్రామంలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కొందరు కోరారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే అర్హులైన వారికి మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కందాడలో రైతురథం పథకంలో భాగంగా ట్రాక్టర్‌ను రైతుకు అందించాడు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏఎంసీ చైర్మన్ చెంచయ్యనాయుడు, మాజీ సీడీసీ చైర్మన్ రాధాపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నారావు, ఎంపీపీ నాగరాణి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎస్ చంద్ర, నాయకులు నాగరాజునాయుడు, గురవారెడ్డి, బాలాజీనాయుడు, నాగేశ్వరరావు, పిచ్చయ్య, సర్పంచ్‌లు వీరరాఘవరెడ్డి, గీతా మనోహర్‌నాయుడు, మల్లికార్జుననాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలకు హాజరు కండి

తొట్టంబేడు, జనవరి 5: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద శనివారం మహిళలకు స్త్రీ అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సీడీపీవో భారతీదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని తొట్టంబేడు, కేవీబీపురం, బీఎన్ కండ్రిగ మండలాలకు చెందిన 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన మహిళలు ఈ పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పోటీలు జరుగుతాయి. ముగ్గుపిండి, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలని సీడీపీవో తెలిపారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం : సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 5: పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు, ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పురపాలకసంఘం 16వ వార్డు జన్మభూమి సభ చివర్లో ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకే అధికారులు తరలి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించే జన్మభూమి - మా ఊరు ఎంతోప్రయోజనకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అన్నివిభాగాల్లో చేస్తున్న కృషిని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి ఎంతగానో శ్రమించారని వివరించారు. కేవలం నిజాయితీ నిబద్ధతతోనే ప్రజలు సుదీర్ఘకాలం బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని తెలిపారు. ఆదర్శంతో కార్యకర్తలంతా ముందుకు రావాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో నిష్పక్షపాతమైన పాలన సాగుతోందన్నారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధికి ఎవరూ సహకరించినా స్వాగతిస్తామన్నారు. పురపాలక సంఘం కాంట్రాక్టు పనుల్లో వైసీపీ నాయకులే అత్యధికంగా దక్కించుకోవడం తమ పారదర్శక పాలనకు నిదర్శనమని చెప్పారు.

ఇందిరానగర్‌లో జన్మభూమి - మా ఊరు

వరదయ్యపాళెం, జనవరి 5: మండలంలోని ఇందిరానగర్, సీయల్ఎన్ పల్లి, మరదవాడ పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరానగర్ పంచాయతీలో జరిగిన సమావేశంలో స్థానికులు మండల పరిధిలో 108 వాహనాన్ని ఏర్పాటు చేయాల్సి వుందని కోరారు. దీనిపై ఎమ్పీడీవో సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే జన్మభూమి జరిగిన మూడు పంచాయతీ గ్రామాల నుంచి ఇంటి పట్టాలు, పక్కా ఇళ్లు, ఫించన్ల కోసం 247 వినతులు అందినట్లు ఎమ్పీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి, జిల్లా తెలుగు యువత ప్రధానకార్యదర్శి పవన్‌కుమార్, టీడీపీ నాయకులు జయచంద్రనాయుడు, శ్రీనునాయుడు, సర్పంచ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

బడికి విరాళం



మాట్లాడుతున్న విజయభాస్కర్‌రెడ్డి

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 5: బుచ్చినాయుడుకండ్రిగ మండలం వెస్ట్‌వరత్తూరులో ప్రాథమికోన్నత పాఠశాలకు కల్కి భగవాన్ అమ్మాభగవాన్ ట్రస్టు సేవకులు వెంకటశ్రీనివాస్ దాసాజీ రూ.60 వేలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు విరాళంతో పాఠశాలలో శుక్రవారం అభివృద్ధి పనులు పూర్తి చేశారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణంలో సిమెంటు ఫ్లోరింగ్ పూర్తి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బడి రుణం తీర్చుకునేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అనుమ్మ, ఎంపీటీసీ ధనంజయులు, వీఆర్వో రంగయ్య, గురున్నాథం, ఉపాధ్యాయులు సురేంద్ర, మధు, శేషయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కోసం తప్పని తిప్పలు



చౌకదుకాణం వద్ద పడిగాపులు కాస్తున్న జనం

కేవీబీపురం, జనవరి 5: మండలంలోని రాజులకండ్రిగ గ్రామ పంచాయతీకి చెందిన పోలినాయుడుకండ్రిగ, గిరిజనకాలనీ, అరుంధతివాడ వాసులు రేషన్ కోసం పలు అగచాట్లు పడుతున్నామని తెలిపారు. కనీసం రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజులకండ్రిగకు వచ్చి చౌకదుకాణానికి వచ్చి సరుకులు తీసుకెళ్లాల్సి ఉంది. రెండు వందల కుటుంబాలకు పైగా నివాసముంటున్నామని వారు అంటున్నారు. అయినా మాకు రేషన్ దుకాణం ఏర్పాటు చేయలేదన్నారు. అంతదూరం వెళ్లి సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో చౌకదుకాణం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 5: అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 13వ వార్డు పరిధిలో శుక్రవారం నామినేటడ్ నిధుల నుంచి రూ.5 లక్షలతో సిమెంటు రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని చెప్పారు. శ్రీకాళహస్తిని ఓ ప్రముఖ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలకసంఘ ఇన్‌ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి, కౌన్సిలరు పుష్ప, షాకీరాలీ, దుర్గాప్రసాద్, పులి రామచంద్ర, శ్రీనివాసులు, సుధాకర్ పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

శ్రీకాళహస్తి రూరల్: పేదరికాన్ని నిర్మూలించడమే తెలుగు దేశం పార్టీ లక్ష్యమని బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఊరందూరులో జరిగిన సభలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందులో భాగంగానే అధికారులందరినీ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు పంపి వారి సమ్యలు పరిష్కరిస్తోందన్నారు.

పుంగనూరు

కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించండి

చౌడేపల్లె, జనవరి 5: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుచేసేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి శుక్రవారం జన్మభూమి నోడల్ అధికారి శ్రీనివాసులుకు విన్నవించారు. గడ్డంవారిపల్లెలో జరిగిన జన్మభూమి గ్రామసభకు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు హాజరై విద్యార్థుల సమస్యలు విన్నవించారు. కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుచేస్తే గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అలాగే పరిగిదొన పరిసర గ్రామాల నుంచి బస్సు సౌకర్యంలేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని, అధికారులు స్పందించి పరిగిదొన మార్గంలో ఆర్టీసీ బస్సును నడపాలన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం





పుంగనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి - రామసముద్రం మండలం కురిజలలో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న మదనపల్లె ఏఎంసీ ఛైర్మన్ గుర్రప్పనాయుడు - చౌడేపల్లెలో రేషన్ కార్డులను అందజేస్తున్న టీడీపీ నేత శ్రీనాథరెడ్డి

పుంగనూరు/రామసముద్రం/సదుం/చౌడేపల్లె/సోమల, జనవరి 5: ప్రజల అవసరాలను గుర్తించి వరాలు ఇవ్వడం సీఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఎమ్మెల్సీ తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం పుంగనూరు గాంధీవీధి, తూర్పు మొగసాల, కుమ్మరవీధిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక బడ్జెట్ లోటులో ఉన్నా ప్రజల సంక్షేమ కోసం సీఎం ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నియోజకవర్గ టీడీపీఇన్ చార్జి వెంకటరమణరాజు మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి అధికారులను జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు పంపడం జరిగిందన్నారు. అనంతరం అర్హులకు రేషన్ కార్డు, పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ, కౌన్సిలర్లు శ్రీకాంత్ , ప్రకాశ్ , గీతమ్మ, టీడీపీ నాయకులు రామకృష్ణమరాజు, ఖలీల్, సుబ్బరాయప్ప, శంకరశర్మ, మధుసూదన్ రాయల్, రమేశ్ , చంద్ర, ప్రసాద్, మున్సిపల్ అధికారులు కృష్ణారావు, వెంకట్రామయ్య, మనోహర్, సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలో రాగానిపల్లె, పాళ్యంపల్లె గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు మాట్లాడుతూ సమస్యలను సమావేశంలో తెలియజేయాలని కోరారు. తహసీల్దార్ మాధవరాజు మాట్లాడుతూ భూసమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎంపీటీసీ కేశవరెడ్డి, టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరెడ్డి, అన్ని శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

⏩ రామసముద్రం మండలం కురిజల, ఎలవానెల్లూరులో జరిగిన గ్రామసభల్లో మదనపల్లె ఏఎమ్‌సీ ఛైర్మన్ గుర్రప్పనాయుడు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు ఏలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. గ్రామసభల్లో సమస్యల వినతులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. అనంతరం రైతు రుణమాఫీ పత్రాలు, మహిళా గ్రూపు సభ్యులకు రుణాల చెక్కులు, నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పట్టాదారుపాసుపుస్తకాలు అందజేశారు. సమావేశాల్లో సర్పంచులు సుగుణమ్మ, వాలెప్ప, ఎంపీటీసీ ఆనంద, ప్రత్యేకాధికారి వెంకటరమణ, ఎంపీడీవో వెంకటసిద్దయ్య, తహసీల్దారు రామచంద్రయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు కృష్ణంరాజుయాదవ్, మాజీ ఎంపీపీ సి.నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, సీఆర్.నారాయణరెడ్డి, మునివెంకటస్వామి, వెంకటరమణనాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

⏩ సదుం మండలంలోని 79ఏ చింతమాకులపల్లె, పాలమంద గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు ఉపకారవేతనాల, రుణమాఫీ పత్రాలను, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ హనుమాన్ నాయక్, ఎంఈవో శ్రీరాములు, జన్మజభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

⏩ చౌడేపల్లె మండలం పరికిదొన, గడ్డంవారిపల్లె పంచాయతీల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయడు ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో శంకరయ్య, సర్పంచులు, రమేశ్‌రెడ్డి కాంతమ్మ, టీడీపీ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

⏩ సోమల మండలం ఆవులపల్లెలో ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, ఎంపీపీ కళావతమ్మ, వైస్ ఎంపీపీ ఉమాపతి, సర్పంచ్‌లు రెడ్డెమ్మ, యధుశేఖర్‌నాయుడు, శ్రీనివాసులు, హరిప్రసాద్, వేణుగోపాల్‌నాయుడు అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే రోటరీక్లబ్ లక్ష్యం



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

పుంగనూరు రూరల్, జనవరి 5: ప్రజా సంక్షేమం కోసమే రోటరీక్లబ్ పని చేస్తుందని బెంగళూరు రోటరీక్లబ్ ఛైర్మన్ నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బసవరాజ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో రూ. 4.50లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 10 మరుగుదొడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోగా 7 చిత్తూరు జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. పట్టణ రోటరీక్లబ్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు, బి.కొత్తకోట, మదనపల్లె, పుంగనూరు, సోమల, గుర్రంకొండ, మొలకలచెరువులోని ప్రభుత్వ కళాశాల్లో రూ. 4.50లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు డాక్టర్లు శరణ్‌కుమార్, ప్రభాకర్, అనిల్‌కుమార్, డిష్‌రాజారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్వీరమణారెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యం: జగన్

సదుం, జనవరి 5: రైతుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యం ఇస్తామని వైసీపీ అధినేత జగన్ అన్నారు. జగన్ ప్రజాసంకల్ప పాదయాత్ర శుక్రవారం సదుం మండలంలో కంభంవారిపల్లె పంచాయతీ కురవపల్లె నుంచి ప్రారంభమైన గాండ్లపల్లె, కంభంవారిపల్లె, కూరపర్తివారిపల్లె క్రాస్, రెడ్డివారిపల్లె క్రాస్ మీదుగా మధ్యాహ్నం 1 గంటకు గెంగిరెడ్డిమఠం వద్దకు చేరుకుంది. గాండ్లపల్లెలో రైతులు రామనాథం, సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రుణ మాఫీ కాలేదని, సేద్యంపై పెట్టుబడులకు నానాకష్టాలు పడుతున్నట్లు ఏకరువు పెట్టారు. స్పందించిన జగన్ చంద్రబాబు సీఎం కాగానే రైతుల కష్టాలు మరింత పెరిగాయని, ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ జరగలేదని, పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టాల్లో ఉన్న రైతుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యం కల్పిస్తామని బరోసా ఇచ్చారు. మహిళా రైతు కూలీలను పలకరిస్తూ విద్యార్థులను ఆశీర్వదిస్తూ ముందుకు నడిచారు. రెడ్డివారిపల్లెకు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ భాగ్యలక్ష్మి జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎంపీ మిథున్‌రెడ్డి గ్రాంట్స్ రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్, మరుగుదొడ్ల భవనాలను జగన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఇన్‌చార్జి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి జగన్ వెంట నడిచారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతల, నారాయణస్వామి, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, ఆదిమూలం, వెంకటాచలపతి, రెడ్డెమ్మ, పెద్దిరెడ్డి, సర్పంచ్ సయ్యద్‌బాషా, జడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, నాయకులు కొండవీటి నాగభూషణం, ఆవుల అమరేంద్ర, షరీఫ్, రెడ్డెప్ప, పోకల అశోక్‌కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జగన్

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి



పాడి రైతులకు పాల క్యాన్లను అందజేస్తున్న హెరిటేజ్ ప్లాంటు మేనేజర్ శివశంకర్

పుంగనూరు రూరల్, జనవరి5: హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చొరవ చూపుతుందని మదనపల్లె హెరిటేజ్‌ప్లాంటు మేనేజర్ శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆరడిగుంట గ్రామంలో 30మంది పాడిరైతులకు పాలక్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్‌లో సభ్యత్వం పొందిన పాడి రైతులకు రూ.2 లక్షల ప్రమాదబీమా సౌకర్యం, రాయితీతో దాణా, మినరల్‌మిక్చర్‌లను ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్యాక్టరీ సూపర్‌వైజర్ దినేశ్‌కుమార్, చంద్రశేఖర్, పాడిరైతులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు

చౌడేపల్లె జనవరి 5: బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. ఉదయానే అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు

పుంగనూరు రూరల్, జనవరి 5: స్థానిక ప్రైవేటు బస్టాండ్ సమీపంలో వెలసిన మారెమ్మకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారిని అనపగింజలతో అలంకరించారు. వేపమండలతో తొరణాలు కట్టి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి రవికలు, చీరలు మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

చౌడేపల్లె, జనవరి 5: పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండలంలోని మేకలచిన్నేపల్లె ఎంపీపీ పాఠశాలలో ఆనందలహరి అభ్యాసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుషివ్యాలీ సౌజన్యంతో పిల్లలకు ఆడుతుపాడుతూ విద్యను అందించేందుకు ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ.10 వేలు, నారాయణరాజు రూ.10 వేలు, కృష్ణమరాజు రూ.10 వేలు విరాళంగా అందించినట్లు తెలిపారు. ఎంఈవో కేశవరెడ్డి మాట్లాడుతూ చౌడేపల్లె మండలంలోని మేకలచిన్నేపల్లె, జంగాలపల్లె ఎంపీపీ పాఠశాలలు ఆనందలహరి అభ్యాసనకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాబురమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనారిటీ సదస్సును విజయవంతం చేయండి

రొంపిచెర్ల, జనవరి 5: ప్రతిపక్ష నేత జగన్ సంకల్పయాత్ర సందర్భంగా శనివారం పులిచెర్ల మండలంలోని కల్లూరులో నిర్వహించే మైనారిటీ సదస్సును విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీమ్‌ఖాన్, మండల మైనారిటీ అధ్యక్షుడు అల్లాబక్ష పిలుపునిచ్చారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	2 కంట్రీస్
తాజ్‌మహల్	ఎంసీఏ
గోకుల్	హలో
ఎంఎస్‌ఆర్	ఒక్కక్షణం

(Dwaraka) https://t.me/telugudailynews

ముక్కంటి ఆలయ దర్శన వేళలు

శ్రీకాళహస్తి : ధనుర్మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రతిరోజు మొదటి కాలాభిషేకం, ద్వితీయ కాలాభిషేకం ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ధనుర్మాసం ముగిసే వరకు సుప్రభాత సేవ రద్దు చేశారు. **ఉదయం** 3-00 గంటలకు : పురవీధులలో జేగంట, 4-00 గంటలకు : మంగళవాయిద్యాలు, 4-15 గంటలకు : తిరుమంజనం, 4-30కు : గోపూజ, సర్వదర్శనం, 5-00కు : ప్రథమ కాలాభిషేకం, 6-00కు : ద్వితీయ కాలాభిషేకం, 7-00కు పరివార ఆలయాల నైవేద్యం, నిత్యోత్సవం, పురవీధులలో గొబ్బి ఉత్సవం, 10-00 గం.లకు : ఉచ్చి కాలాభిషేకం, **సాయంత్రం** 4-30 గం.లకు: ప్రదోష కాలాభిషేకం, **రాత్రి** 8-30 గం.లకు (మంగళ, బుధ, గురువారాలు), రాత్రి 9-00 గంటలకు (శుక్ర, శని, ఆది, సోమవారాలు): పళ్లియర పూజ.

నేడు ప్రాంగణ ఎంపికలు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ పూర్తి చేసుకున్న 18 నుంచి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువకులు ఎంపికలకు హాజరు కావాలన్నారు. గ్రీన్ టెక్ కంపెనీలో సీఎంసీ మిషన్ ఆపరేటర్, ఫౌండరీ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఎంపికైన వారికి నెల్లూరు జిల్లాలో ఉద్యోగ నియామకాలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9 గంటలకు ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

విశేషాలంకారంలో ఏడుగంగల అమ్మవారు



శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: పట్టణంలోని ముత్యాలగుడివీధిలో వెలసిన ఏడుగంగల అమ్మవారు శుక్రవారం విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాసం పురస్కరించుకుని శుక్రవారం రాహుకాలంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి పరమేశ్వరయ్య భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జన్మభూమి

కేవీబీపురం, జనవరి 5: సమస్యలను పరిష్కరించుకోవడానికి జన్మభూమి ఎంతో ఉపయోగపడుతుందని జన్మభూమి ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్ అన్నారు. తిమ్మసముద్రం, రాగిగుంట, మఠంలలో జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ సమస్య ఏదైనా పరిష్కరిస్తాం, దీని ద్వారా గ్రామంలోని తాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్య, రోడ్ల సమస్య, పారిశుధ్య సమస్య, పింఛన్లు, రేషన్ కార్డులు, భూసమస్య సమస్యలను ఇక్కడే ఇపుడే పరిష్కరిస్తామన్నారు.

ప్రజా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

» ఇన్‌ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: ప్రజా చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని శ్రీకాళహస్తి పురపాలకసంఘం ఇన్‌ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి అన్నారు. పురపాలకసంఘం 13వ వార్డులో శుక్రవారం జన్మభూమి - మా ఊరు ప్రారంభమైంది. 13వ వార్డు కౌన్సిలరు పుష్ప మొదట ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఇన్‌ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి మాట్లాడుతూ ఉన్నత దృక్పథంతో జన్మభూమి ప్రారంభించినట్లు చెప్పారు. అంతకు ముందు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ గురవయ్యానాయుడు మాట్లాడుతూ టీడీపీతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్నబీమా, రుణాలు అందజేశారు. సామూహిక అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం 14 వార్డు సభ పట్టణంలోని జెట్టిపాళెంలో జరిగింది. ఆ తరువాత 15వ వార్డు సభ నాగులగుంటలో జరిగింది. చివరగా 16వ వార్డు సభ ఇమామ్ వీధిలో జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనరు రమేష్‌బాబు, శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్, కౌన్సిలర్లు కంఠా ఉదయ్‌కుమార్, గురునాగరాజు, బషీర్, విజయకుమార్, సుప్రజ, లత, టీడీపీ నాయకులు పులి రామచంద్ర, సంపత్, చక్రాల ఉష, మస్తాన్, షాకీరాలీ, జయగోపాల్, రేణుకమ్మ, రుష్యేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

శరవేగంగా అందరికీ ఇళ్లు



శివనాథపురంలో అర్బన్ హౌసింగ్

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: పట్టణ శివారులోని శివనాథపురంలో నిర్మిస్తున్న ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ (అందరరికీ ఇళ్లు) పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఉగాదికి ఓ బ్లాక్ పూర్తి చేసి పేదలకు పంపిణీ చేసే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అపార్ట్‌మెంట్లకు పునాది గుంటలు పూర్తయ్యాయి. ఇక పునాదులు వేయడమే మిగిలింది. ఆదివారం పురపాలక సంఘం కార్యాలయం నుంచి అర్బన్ హౌసింగ్ ప్రాంతం వరకు 3కే రన్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. జన్మభూమిలో భాగంగా ప్రజలకు ఇంటి నిర్మాణపనులపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

జన్మభూమిలో రగడ

శ్రీకాళహస్తి, జనవరి 5: శ్రీకాళహస్తి 16వ వార్డు పరిధిలో శుక్రవారం జరిగిన జన్మభూమి - మా ఊరు సభ రగడ రగడగా మారింది. ఇమామ్ వీధిలో జన్మభూమి సభ ప్రారంభం కాక మునుపే స్థానికులు పెద్దఎత్తున అక్కడకు చేరుకున్నారు. జన్మభూమి వల్ల తమ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని సభను అడ్డుకున్నారు. దీంతో టీడీపీ నాయకులు, స్థానికుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. స్థానిక కౌన్సిలరు బషీర్ ఈ ప్రాంతానికి స్థానికేతరుడని... తమ ప్రాంతంలో సమస్యలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కౌన్సిలర్ కూడా ఆగ్రహంగా సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇన్‌ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి కలుగజేసుకుని స్థానికులకు నచ్చజెప్పారు. ఇమామ్‌వీధికి మంజూరైన రోడ్లు, డ్రైనేజీ నామినేటెడ్ పనులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం ఏమిటని జనం నిలదీశారు. దీనిపై ముత్యాల పార్థసారథి స్పందిస్తూ 24 గంటల్లోగా ఇమామ్ వీధిలో మంజూరైన పనులను తిరిగి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో జన్మభూమిలో పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఎలాంటి పరిష్కారం కాలేదని కొందరు సభను అడ్డుకున్నారు. ముత్యాల పార్థసారథి మాట్లాడుతూ టీడీపీ అవినీతికి తావులేకుండా అభివృద్ధే ధ్యేయంగా పట్టణంలో పనిచేస్తోందన్నారు. ఇందుకు నిదర్శనం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పెద్దఎత్తున వైసీపీ నాయకులు కాంట్రాక్టులో చేజిక్కించుకోవడం అందరూ గుర్తుంచుకోవాలన్నారు. సభను అడ్డుకోవాలన్న రాజకీయ దురుద్దేశంతోనే ఇలా కొందరు కొందరిని ప్రేరేపిస్తున్నారని సమాధానమిచ్చారు.



జన్మభూమి సభను అడ్డుకున్న 16వ వార్డు స్థానికులు

విద్యతోనే వ్యక్తిత్వ వికాసం

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: విద్యతోనే వికాసం సాధ్యమని శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీరాములు అన్నారు. కళాశాల ప్రాంగణంలో శుక్రవారం విద్య ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి శుక్రవారం జన్మభూమిలో ముఖ్య అంశమైన విద్యా వికాసంపై పట్టణ వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ సుజల స్వప్న స్మిత, అధ్యాపకులు శ్రీరంగంశెట్టి, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎస్వీఏ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు విద్యా - వికాసం అంశంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజునాయుడు, ఎన్ఎస్ఎస్ పీవో నాగయ్య, బాబూరావు, అధ్యాపకులు ఆనందరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న వైస్‌ప్రిన్సిపాల్ శ్రీరాములు

ప్రభుత్వ సొమ్ము కాలువ పాలు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: ప్రభుత్వ సొమ్ము అధికారుల అనాలోచిత నిర్ణయాలతో కాలువ పాలు అయిందని శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయ ఎదురుగా ఉన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పురపాలకసంఘం కార్యాలయం ఎదురుగా మురుగుకాలువను ఇటీవల కొత్తగా నిర్మించారు. అదే సమయంలో కాలువపై ఓ పెద్ద కల్వర్టును కూడా నిర్మించారు. అనాలోచిత నిర్ణయంతో రోడ్డుకు అనుసంధానం కానంత ఎత్తుకు కల్వర్టును నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉంది. ప్రస్తుతం ఈ కల్వర్టు ఉన్న సందు మార్గానికి సీసీరోడ్డు పనులు మొదలు పెట్టారు. రోడ్డు కల్వర్టు వద్దకు శుక్రవారం సమీపించింది. ఈ నేపథ్యంలో కొత్తగా వేసిన రోడ్డుకు ఇటీవల నిర్మించిన కల్వర్టుకు ఎత్తు కలవలేదు. దీంతో ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన కల్వర్టును అధికారులు కొట్టేశారు. తిరిగి రోడ్డు అనుసంధానంగా నిర్మించారు. ఇది చూసిన స్థానికులు అధికారుల నిర్లక్ష్యంపై విస్తుపోయారు. జనం సొమ్ము కాలువ పాలంటూ నిస్సహాయతను వ్యక్తం చేశారు.



కల్వర్టును తొలగించిన దృశ్యం

సంక్షిప్తం

పనుల పరిశీలన



బడిలో పనులను పరిశీలిస్తున్న ఎంఈవో

శ్రీకాళహస్తి, జనవరి 5: శ్రీకాళహస్తి పట్టణం భరద్వాజ గిరిజనకాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఎంఈవో భువనేశ్వరి పరిశీలించారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1.40లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు, నీటి కుళాయిల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఊర్మిళ, రాజా పాల్గొన్నారు.

సందడిగా ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 5: శ్రీకాళహస్తి పట్టణంలోని వరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా పలువురు మహిళలు రంగవల్లులు వేశారు. పోటీలలో గెలుపొందిన 9 మందికి బహుమతులు ప్రదానం చేసినట్లు సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ యాదవ్, కృష్ణారెడ్డి, దమోదర్‌గౌడ్, పురుషోత్తంగౌడ్, సుజాత, రాజమ్మ, పార్వతి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

ఏర్పేడు, జనవరి 5: మండలంలోని ముసలిపేడు, కందాడ, సరస్వతికండ్రిగ, మడిబాక, సదాశివపురం పంచాయతీల్లో శుక్రవారం 5 విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం ఆనందం కార్యక్రమాన్ని పాపానాయుడుపేట వైద్యాధికారిణి వరలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
బలరాం	ఒక్క క్షణం
శ్రీనివాస	తొలిపరిచయం
విజయలక్ష్మి	గరుడవేగ
ఆర్.ఆర్	ఎంసీఏ(మిడిల్‌క్లాస్అబ్బాయి)
రామచంద్ర	హలో